
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



విజయనగరం

16

శుక్రవారం 5 జనవరి 2018


గురువారం గరిష్ఠ ఉష్ణోగ్రత 29.0 । కనిష్ఠం 16.0



ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన తరువాత జిల్లాకు ఇచ్చిన వరాలలో కొన్ని కార్యరూపం దాల్చగా...మరికొన్ని అడుగు ముందుకు కదల్లడం లేదు. తోటపల్లి బ్యారేజీ పనులను అనుకున్నట్టే పూర్తి చేయగా.. స్వయంగా ఆయనే శంకుస్థాపన చేసిన పూర్ణపాడు-లాబేసు వంతెనకు కదలిక లేదు.

- చంద్రబాబు హామీల్లో కొన్నే అమలు
- రామతీర్థం సాగునీటి ప్రాజెక్టు పనులు ప్రారంభం
- తోటపల్లి ప్రాజెక్టు కొలిక్కి
- నదుల అనుసంధానంలో జాప్యం

మాటిచ్చారు.. మరచిపోయారా?



(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడల్లా హామీలు ఇస్తూనే ఉన్నారు. వాటిలో అనేకం ఆచరణకు నోచుకోవడం లేదు. కొన్ని అసలు కదలికే లేకుండా ఉన్నాయి. రామతీర్థం సాగునీటి ప్రాజెక్టు పనులకు ఎన్ని అడ్డంకులొచ్చినా పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి డెంకాడ మండలం సింగవరంలో హామీ ఇచ్చారు. రూ.450 కోట్లతో తలపెట్టిన ఈ పనులు కొన్నేళ్లుగా నిలిచిపోయాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే నెల్లిమర్ల నియోజకవర్గంలోని 25వేల ఎకరాలకు సాగునీరు, విజయనగరం మున్సిపాలిటీ ప్రజలకు తాగునీరు - మిగతా 14లో

సారూ.. దయచూపరూ..

మధ్య పేజీల్లో

సీఎం పర్యటన ఇలా..

- నేడు మధ్యాహ్నం 2.30కి బొబ్బిలికి రాక

(బొబ్బిలి)

ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బొబ్బిలికి వస్తున్నారు. విశాఖపట్టణ జిల్లా నర్సీపట్నంలో మధ్యాహ్నం ఒంటి గంటకు బయల్దేరి బొబ్బిలి చేరుకుంటారు. బొబ్బిలి గ్రోత్‌సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద దిగి అక్కడ నుంచి బస్సు లేదా టాప్‌లెస్ వాహనంలో రెండు కిలోమీటర్లు రోడ్డు మార్గాన పయనించి రాజా కళాశాల మైదానం - మిగతా 14లో



సభాస్థలి వద్ద వేదిక మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రులు

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన



సిద్ధం చేస్తున్న సభా వేదిక

బొబ్బిలి, జనవరి 4 : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం బొబ్బిలి వస్తున్నారు. స్థానికంగా మధ్యాహ్నం 2 గంటలకు జరిగే జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాక కోసం చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు, మరో మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు గురువారం పరిశీలించారు. అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి ఏ గేటు నుంచి వేదికకు చేరుకోవాలి.. స్టాల్స్ - మిగతా 14లో

కస్తూర్బాపై.. మూడోకన్ను

- సీసీ కెమెరాల ఏర్పాటు
- వాటి ద్వారానే నిరంతరం అధికారుల పర్యవేక్షణ
- ఇప్పటికే చేరిన పరికరాలు



కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి చేరిన సీసీ కెమేరాలు, రిసీవర్లు

(భోగాపురం)

కస్తూర్బా పాఠశాలల్లో ఉత్తీర్ణత, మౌలిక సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం నిర్వహణపైనా నిఘా పెట్టింది. పాఠశాలల్లో బోధన, విద్యార్థుల హాజరు.. ప్రత్యేక తరగతుల నిర్వహణ తదితర వాటిపై - మిగతా 14లో



గిరిజన విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్
- జిల్లాలో మూడు ఏకలవ్య పాఠశాలలు ప్రారంభం

7లో

గూడ్స్ రైల్లో మంటలు

- కంటకాపల్లి రైల్వేస్టేషన్ వద్ద ఘటన

3లో

సంక్షిప్తం..



పూలంగి సేవ రేపు

» 7న పుష్పయాగం

బొబ్బిలి, జనవరి 4: బొబ్బిలి శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ నెల ఆరో తేదీన సత్యభామ, రుక్మణి సమేతా శ్రీ వేణు గోపాలస్వామికి పూలంగి సేవ నిర్వహించి ఏడో తేదీన పుష్పయాగం నిర్వహిస్తామని మున్సిపల్ మాజీ చైర్మన్ వేణుగోపాలస్వామి ఆలయ పాలకమండలి సభ్యులు బేబినాయన తెలిపారు. 6.5 టన్నుల పూలతో పూలంగి సేవా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అలాగే ఏడో తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహించే పుష్పయాగానికి 22 రకాల పూలజాతులతో స్వామివారికి శాంతియాగం నిర్వహిస్తామని చెప్పారు. స్వామి వారి దర్శనానికి ఎలాంటి సిఫార్సులు ఉండవని తనతో పాటు తన సోదరుడు మంత్రి రంగారావు కూడా క్యూలో వెళ్లి స్వామివారిని దర్శించుకుంటారని తెలిపారు.



పండుగ కళ వచ్చేసింది..

» కిటకిటలాడిన వారపు సంత

పార్వతీపురం టౌన్, జనవరి 4 : పట్టణ శివారులోని ఏఎంసీ ఆవరణలో గురువారం నిర్వహించిన సంత కళకళలాడింది. ఉదయం ఆరు గంటల నుంచే పశువులు, గొర్రెలు, మేకల సంతకు రైతులు తరలివచ్చారు. కనుము పండుగ మంగళవారం జరగనున్న నేపథ్యంలో గొర్రెలు, మేకల ధరలు మరింత పెరిగాయి. ఇక నాటుకోళ్ల ధరలకూ రెక్కలొచ్చాయి. కిలో రూ. 400ల నుంచి రూ. 600లు వరకు ధర పలకడంతో విక్రయదారుల పంటపండింది. సంతలో అమ్మకాలు, కొనుగోలు పెరగడంతో టిఫిన్ సెంటర్లు, చిరు తిళ్ల వ్యాపారులతో పాటు వ్యవసాయ పనిముట్ల కొనుగోలుకు రైతులు ఆసక్తి కనబర్చారు.



కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

చీపురుపల్లి, జనవరి4: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర బృందం గురువారం ఆకస్మిక తనిఖీ చేసింది. పాఠశాలలో రికార్డులు తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు చురుగ్గా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల పని తీరుపై ఆరా తీశారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా తర్ఫీదునివ్వాలని సూచించారు. సర్వశిక్షా అభియాన్ రాష్ట్ర ఈక్విటీ కన్సలెంట్ పి.గీత, జనరల్ కన్సల్‌టెంట్ కె.సత్యనారాయ ణమూర్తి, స్టేట్ జీసీడీవో ఎ.మురళీధర్, జిల్లా ఏజీసీడీవో ఎం.భారతి, ప్రత్యేకకాధికారి ఇజ్జిరోతు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కృషి

రియల్ భూముల్లో.. వాణిజ్య పంటలు..



రిసార్టులో ఏర్పాటు చేసిన గార్డెన్

రియల్టర్లు నూతన విధానంలో తమ వ్యాపారాభివృద్ధికి కృషి చేస్తున్నారు. తాము కొనుగోలు చేసిన భూముల్లో దీర్ఘకాలిక తోటల పెంపకాన్ని చేపట్టి అందులో అంతర పంటలుగా పండ్లు, కూరగాయలు, పూల తోటలు సాగు చేస్తూ లాభాలార్జిస్తున్నారు. వీటిని సేంద్రియ పద్ధతిలో సాగు చేయడం కొస మెరుపు. అలాగే ఇక్కడకు వచ్చే పర్యాటకులకూ ఆహ్లాదకరమైన వాతావరణంలో రిసార్ట్‌లు ఏర్పాటు చేసి కనువిందు చేస్తున్నారు. ఇది మండలంలోని ఏఎన్నార్ షాపింగ్‌మాల్ యజమానులు, వలస రైతులు చేపడుతున్న వినూత్న విధానం.

- » దీర్ఘకాలిక తోటలతో లాభాలు
- » అంతర పంటలతో అధిక దిగుబడులు
- » ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్న రిసార్టులు

(వేపాడ)

మండలంలో కొంతమంది వలస రైతులు దీర్ఘకాలిక వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారిస్తున్నారు. రియల్ వ్యాపారంలో కొనుగోలు చేసిన భూముల్లో చందనం, శ్రీ చందనం, మల్బరీ తోటలను సాగు చేస్తున్నారు. అలాగే జామ, తదితర వాణిజ్య పంటలనూ సాగులో మిళితం చేస్తున్నారు. ఇక అంతర పంటలుగా క్యాప్సకమ్, బజ్జీ మిరప, మిరప, టమోటా, వంగ తదితర స్వల్పకాలిక పంటలను సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. భూ వ్యాపారులు కొనుగోలు చేసిన భూములను సదును చేసి ప్లాట్లుగా విభజించి తోటలు పెంపకం చేపడుతున్నారు. వీటిలో చందనం, శ్రీచందనం, మల్బరీ వంటి దీర్ఘకాలిక తోటలు సాగు చేసి కాసులు కళ్ల జూస్తున్నారు. మరి కొంత మంది రైతులు సేంద్రియ వ్యవ సాయ సాగు పద్ధతిలో కూరగాయల సాగు, పండ్ల తోటల పెంపకం చేపడుతున్నారు. మండలంలోని సింగరాయి, పెద దుంగాడ, వీలుపర్తి తదితర ప్రాంతాల్లో వాణిజ్య పంటలను సాగు చేస్తూ స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నారు. సింగరాయి గ్రామ సమీపంలో ఏఎన్నార్ షాపింగ్ మాల్ యజమానులు సుమారు 70 ఎకరాలను కొనుగోలు చేశారు. ఈ స్థలాన్ని ప్లాట్లుగా విభజించి పలు రకాల తోటల పెంపకం చేపట్టారు. ఇందులో శ్రీచందనం సాగు చేస్తూ అంతర పంటలుగా కేజీ జామ, వివిధ జామ రకాలు, కాశీరేగు, జామ, క్యాప్సకమ్, బజ్జీ మిరప తదితర పంటలను సాగు చేస్తున్నారు. వీటితో పాటు బందిపూల తోటలను కూడా సాగు చేస్తూ లాభా లార్జిస్తున్నారు. శ్రీచందనం తోట కూడా ఆశాజనకంగా ఉంది. మొత్తం పంటలన్నీ బిందుసేద్యంలో చేపడుతూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. శ్రీచందనం తోట సుమారు 15 ఏళ్లలో కోతకు వస్తాయని, ఈలోగా అంతర పంటలతో పెట్టు బడులు పొందవచ్చని రైతులు చెబుతున్నారు. మొత్తం పంట లన్నీ సేంద్రియ, వర్మికంపోస్టు ఎరువులతో సాగు చేయడంతో ఆరోగ్యకరమైన పంటలను పొందవచ్చంటున్నారు. అలాగే దేశవాళీ ఆవులను పెంచుతూ వాటి ద్వారా వచ్చే పేడ, మూత్రంతో ఘన, ద్రవ జీవామృతాలను తయారు చేసి పంటలకు వినియోగిస్తున్నామని చెబుతున్నారు.



కాశీరేగులో బంతి సాగు చేస్తున్న దృశ్యం



శ్రీచందనం మొక్కను చూపుతున్న రైతు నాగేశ్వరరావు

ఆరోగ్యకరమైన పంటల సాగే లక్ష్యంగా..



పూర్తి స్థాయిలో సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేసి వినియోగదారులకు ఆరోగ్యకరమైన పండ్లు, కూరగాయలు అందించడమే లక్ష్యంగా వ్యవసాయం చేస్తున్నాం. ప్రస్తుతం సేంద్రియ వ్యవసాయ విధానంలో శ్రీచందనం సాగు చేపడుతున్నాం. శ్రీచందనం, మల్బరీ దీర్ఘకాలిక పంటలు. ఇందులో అంతరు పంటలు సాగు చేస్తున్నాం. ఇవి కాకుండా పందిరి కూరగాయలు, పూలసాగు చేపడుతూ మార్కెట్‌కు తరలిస్తున్నాం. ఈ తోటల్లో రోజుకు సుమారు 40 నుంచి 50 మందికి ఉపాధి కల్పిస్తున్నాం. అలాగే ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తూ ఇక్కడకు విచ్చేసే పర్యాటకులకు ఆకర్షించేలా రీసార్టులోనే అందమైన తోటలు, సేద తీరేందుకు విశాలవంతమైన డూప్లెక్సు ఇళ్లు నిర్మించాం.


నాగేశ్వరరావు, వలసరైతు

చిట్టి చేతులు.. గట్టి చేతలు

- » సరికొత్త ఆలోచనలతో నమూనాలు
- » ఆకట్టుకున్న గణిత, సైన్స్ ప్రదర్శన



రక్తప్రసరణ నమూనాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు







సేంద్రియ సాగు పద్ధతులను వివరిస్తున్న విద్యార్థినిలు

సాలూరు, జనవరి 4: గణిత, సైన్స్ నమూనాల ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పట్టణంలోని దీప్తి పబ్లిక్ స్కూల్‌లో ఈ ప్రదర్శనను గురు వారం నిర్వహించారు. ఎలిమెంటరీ నుంచి ఉన్నత పాఠశాల విద్యార్థుల వరకు తయారు చేసిన నమూనాలు ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు. గుండె రక్త ప్రసరణ గూర్చి విద్యార్థినిలు సౌజన్య, కావ్య వివరించారు. అలాగే సంప్రదాయ వ్యవసాయంలో నవీన పద్ధతులను వర్షవర్ధిని, యమున తెలిపారు. మెదడు పనిచేసే విధానాన్ని పృథ్వీ ఎంతో చక్కగా వివరించాడు. ఇక మురుగునీటి ని శుద్ధ జలంగా ఎలా మార్చవచ్చునో విద్యార్థిని శ్రీలత, రసాయ నిక ఎరువులతో వ్యవసాయ సాగు, నష్టం వస్తే రైతుల ఆత్మహత్యలకు పాల్పడటం తదితర అంశాలను విద్యార్థులు చరిత, గీతాంజలి వివరించారు. స్మార్ట్ సిటీ ఏర్పాటు పై అభిషేక్, గృహ నిర్మాణాలపై రెండో తరగతి విద్యార్థులు కౌశిక్, గౌతమ్ తయారు చేసి నమూ నాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక గణితంలో వృత్తాలు వాటి రకాలు, గోళం సంపూర్ణ వైశాల్యం కనుగొనుట, సమితులు, వెన్ చిత్రాలు, బాహ్యవృత్తాల మొత్తాన్ని కనుగొనే పద్ధతి తదితర నమూనాలను విద్యార్థులు గుప్తేష్, లోకేష్, సాయిజ్యోత్స్న, తన్మయి, చందన, లలిత, జ్యోతి, నీలిమ తయారు చేసి విశదీకరించారు.

వారెవా.. అనిపించిన ఇంగ్లిష్ నమూనా

ఇంగ్లిష్ సులభ పద్ధతిలో నేర్చుకునే అంశాన్ని విద్యార్థు లు తన్వీర్, రవి, దినకర్, హర్ష తయారు చేసిన పార్ట్స్ ఆఫ్ స్పీచ్, టైప్స్ ఆఫ్ వెర్బ్స్, టైప్స్ ఆఫ్ నౌన్స్, ప్రొనౌన్స్ నమూనా ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఇంగ్లిష్ భాష పై పట్టు సాధించడం ఎంత సులభతరమో చెట్టు, కాండం, కొమ్మల రూపంలో నమూనా తయారు చేసి చక్కగా విపులీకరించారు. ఈప్రదర్శనలో సుమారు 250 వరకు నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. వీటిని కరస్పాండెంట్ కాశీనాయుడు, నాగేశ్వరరావు ప్రారంభించారు. గణిత, సైన్స్ ఉపాధ్యాయులు అజయ్, జనార్దన్, నాగరాజు, మాధురి, తౌడు, రామారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



గణిత, సైన్స్ ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థులు

సంక్షిప్తం

చీరకు నిప్పంటుకుని వృద్ధురాలి మృతి

లక్కవరపుకోట, జనవరి 4: మండలంలోని కోనమసివాని పాలెంకి చెందిన ఐ. ఎరుకలమ్మ(75) చీరకు నిప్పంటుకుని మృతి చెందినట్లు ఏఎస్ఐ యువరాజ్ తెలిపారు. ఎరుకలమ్మ బుధవారం రాత్రి చలికి తట్టుకోలేక తాను నిద్రిస్తున్న మంచం కింద కుంపటి పెట్టుకుంది. కాగా చీరకు నిప్పంటుకుని గాయపడింది. వెంటనే విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. కుమార్తె సోము లక్ష్మిపిర్యాదు మేరకుకేసునమోదు చేశారు.

పేకాట స్థావరంపై దాడి

సవరవల్లి(భోగాపురం), జనవరి4: మండలం సవరవల్లి సమీపంలో పేకాట స్థావరంపై పోలీసులు గురువారం దాడిచేశారు. తొమ్మిదిమందిని అదుపులోకి తీసుకొని రూ.1,70,440 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐలు తారకేశ్వరరావు,మహేష్‌తెలిపారు.

రేషన్ షాపుపై విజిలెన్స్ దాడి

లక్కవరపుకోట:కొట్యాడ రేషన్‌షాపు-1పై విజిలెన్స్ సీఐ ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం దాడి చేశారు. ఉండాల్సినసరుకు కంటే 158కేజీల బియ్యం తక్కువున్నట్లు గుర్తించారు. డీలర్ మద్దిల తాతబాబుపై 6ఏ కేసు నమోదు చేశారు.

నేరాలకు పాల్పడితే తప్పించుకోలేరు

» అత్యాధునిక పరిజ్ఞానంతో నేరస్థుల పట్టివేత » సీసీఎస్ డీఎస్పీ



పట్టుబడిన నిందితుడితో సీసీఎస్ డీఎస్పీ చక్రవర్తి

విజయనగరం క్రైం, జనవరి 4: నేరాలకు పాల్పడే వారు తప్పించుకోలేరని సీసీఎస్ డీఎస్పీ ఏఎస్ చక్రవర్తి అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2012లో విజయనగరం మెయిన్ రోడ్డు, మినర్వా థియేటర్ సమీపంలోని ఇంట్లో దొంగతనానికి పాల్పడిన పాత నేరస్థుడు, తమిళనాడు రాష్ట్రం మదురై జిల్లా దేవక్‌పూర్‌కు చెందిన సెల్వం సురేష్‌ను అందుబాటులోకి వచ్చిన పాపిలెన్ ఫింగర్‌ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం అనే అత్యాధునిక పరిజ్ఞానం ఉపయోగించి పట్టుకున్నట్లు చెప్పారు. నిందితుడి ఆచూకీ కోసం ఎస్పీ పాలరాజు ఆదేశాల మేరకు సీసీఎస్ డీఎస్పీ, సిబ్బంది తమిళనాడు మదురై, ఈరోడ్‌లో పలుమార్లు గాలించామన్నారు. బుధవారం రాత్రి 7 గంటల సమయంలో బాబామెట్ట టూటౌన్ పరిధిలో నిందితుడు సంచరిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సీసీఎస్ , టూటౌన్ పోలీసుస్టేషన్ సిబ్బంది గాలించి అతడ్ని అరెస్టు చేసి, రూ. 30వేల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. కేసును ఛేదించిన టూటౌన్ సీఐ బీవీజే రాజు, ఎస్ఐ అశోక్‌కుమార్, సీసీఎస్ ఎస్ఐలు వి.శ్రీనివాసరావు, ఎస్.ఎస్. నాయుడు, సీసీఎస్ హెచ్‌సి సీహెచ్ హరి, డి.శంకరరావు, ఎం.అచ్చిరాజు తదితరులను డీఎస్పీ అభినందించారు.

రేషన్ డిపోలకు చేరిన చంద్రన్న సంచులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గంట్యాడ, జనవరి4: చంద్రన్న కానుకలను కార్డుదారులకు అందజేయడానికి పూర్తి స్థాయిలో సంచులు చేరాయి. అందరికీ సంచుల్లో సరుకులు పెట్టి డీలర్లు సరఫరా చేస్తున్నారు. సంచులేవీ.. సర్దుకుపోండి శీర్షికనగురువారం 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమవడంతో స్పందించిన అధికారులు సంచులు పంపిణీ చేశారు.



సంచులతో సరుకులందిస్తున్న దృశ్యం

గూడ్స్ రైల్లో మంటలు

కొత్తవలస రూరల్, జనవరి4:విశాఖపట్నం నుంచి విజయనగరం వైపు బొగ్గులోడుతో వెళ్తున్న గూడ్స్ రైలులో గురువారం కొత్తవలస మండలం కంటకాపల్లి రైల్వేస్టేషన్ వద్ద ఆకస్మికంగా మంటలు రేగాయి. గమనించిన రైల్వే అధికారులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. కొత్తవలస అగ్నిమాపకాధికారి గండోళి తాతారావు ఆధ్వర్యంలో సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపుచేశారు. రైలు బయలుదేరిన కొంతసమయానికే అలమండ సమీపంలో మరో బోగీలోంచి మంటలు రావడంతో మరోమారు అగ్నిమాపక సిబ్బంది అదుపుచేశారు. ఈ ఘటనలో సుమారు రూ.50వేల విలువైన బొగ్గు కాలిందని అంచనావేసినట్లు తాతారావు తెలిపారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న లారీ

» ఇద్దరికి తీవ్ర గాయాలు

కొనాడజంక్షన్ (పూసపాటిరేగ), జనవరి 4: ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన కోనాడ కూడలి వద్ద గురువారం చోటుచేసుకుంది. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల పోలీస్‌స్టేషన్ క్వార్టర్స్‌కు చెందిన గాదిపల్లి అప్పలనాయుడు, సన్యాసమ్మ ద్విచక్ర వాహనంపై తాడివాడ వెళ్తుండగా కూడలి వద్ద మలుపు తిరుగుతున్న లారీ వీరిని బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో వీరిద్దరి తలలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే హైవే పెట్రోలింగ్ సిబ్బంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వీరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన అప్పలనాయుడు, సన్యాసమ్మ

గోనె సంచులు దింపుతూ కూలీ మృతి



లారీపైనుంచి కిందపడి మృతిచెందిన వేణు

మరిపివలస(సీతానగరం) జనవరి 4: మరిపివలస ధాన్యం కొనుగోలు కేంద్రంలో కూలీగా పనిచేస్తున్న కలమటి వేణు(45) లారీపై నుంచి జారిపడి మృతిచెందాడు. గురువారం రాత్రి జరిగిన ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. మరిపివలస ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేపడుతున్నారు.. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి 8గంటల సమయంలో ఖాళీ గోనెసంచులు కేంద్రానికి వచ్చాయి. వీటిని కేంద్రంలో పనిచేస్తున్న కలమట వేణుతో పాటు ఇతర కూలీలు లారీపై నుంచి గోనెసంచుల బేళ్లను దింపుతున్నారు. ప్రమాదవశాత్తు లారీపైనుంచి వేణు జారి పడడంతో గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం పార్వతీపురం ఆస్పత్రికి తరలించారు. అక్కడ మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుడికి భార్య రాములమ్మ, తండ్రి రాములయ్య ఉన్నారు. ఇంటికి పెద్దదిక్కు మృతి చెందడంతో వారంతా బోరున విలపిస్తున్నారు.

పార్వతీపురం



పైప్‌లైన్లకు పనులు చేస్తున్న దృశ్యం

హమ్మయ్యా.. తాగునీటి సమస్య తీరింది

పార్వతీపురం టౌన్, జనవరి 4 : 4వ వార్డులోని సౌందర్య నారాయణమూర్తి నగర్ వాసులకు తాగు నీటి సమస్య తీరనున్నది. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు తాగునీటి పైప్‌లైన్‌ల నిర్మా ణాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టారు. పైప్‌లైన్ నిర్మాణానికి కృషి చేసిన ప్రజాప్రతినిధులకు ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

సంక్షిప్తం



గోడపత్రికవిడుదల చేస్తున్న దృశ్యం

మహాసభలు జయప్రదం చేయండి

పార్వతీపురం టౌన్, జనవరి 4 : పార్వతీపురంలో ఈ నెల 9, 10 తేదీలలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి రెడ్డి శ్రీరామ్మూర్తి కోరారు., గురువారం పట్టణ శివారులో ఏఎంసీ ఆవరణలో మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని ముక్కలు చేయవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ఏకైక పార్టీ సీపీఎం అని అన్నారు. ప్రత్యేక హోదా, విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చిన పాలకులు ప్రజలను వంచించారన్నారు. భూ బ్యాంకు పేరుతో జిల్లాలోని రైతులు, కూలీలు, దళిత, గిరిజనుల వద్ద 50 వేల ఎకరాలు లాక్కొని పెట్టుబడిదారులకు కట్టబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జీవీ రమణ, పాకల సన్యాసిరావు, బి.సూరిబాబు పాల్గొన్నారు.



రహదారి పనులను అడ్డుకున్న గ్రామస్థులు

రహదారి పనులను అడ్డుకున్న గ్రామస్థులు

కొంకడివరం (గరుగుబిల్లి), జనవరి 4 : కొంకడివరం పంచాయతీ పరిధిలోని క్వారీ రహదారి పనులను గురువారం గ్రామస్థులు అడ్డుకున్నారు. గతంలో గ్రామానికి అతీ సమీపంలో క్వారీ పనులు నిర్వహణతో ప్రజలు ఆందోళనకు గురవ్వడంతో నిలుపుదల చేశారు. పేలుళ్ల నేపథ్యంలో గృహాలు, పాఠశాల భవనాలు బీటలువారాయి. ఆ సమయంలో కొమ్మాదివాని చెరువు ప్రాంతంలో నిర్మించిన రహదారి మార్గాన్ని బంద్ చేశారు. దీంతో క్వారీ యజమానులకు పనులు నిర్వహణకు అడ్డంకిగామారింది. తదుపరి జిల్లా అధికారులకు వినతులను అందించారు. దీనిపై గ్రామ పరిధిలో సమావేశాలు నిర్వహిం చారు తప్ప క్వారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోలేదు. అయితే క్వారీ ప్రతినిధులు చేపట్టిన పనులను సర్పంచ్ ఆధ్వర్యంలో పలువురు అడ్డుకున్నారు. ప్రజలకు రక్షణ కల్పించవలసిన ప్రభుత్వం చూసీ చూడనట్టు వ్యవహరించడం విచారకరమన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా పనులు నిర్వహిస్తే సహించేదిలేదన్నారు.

ఆదర్శవంతంగా పథకాల అమలు

▸▸ జన్మభూమిలో ఎమ్మెల్సీ జగదీష్, ఎమ్మెల్యే చిరంజీవులు

పార్వతీపురం టౌన్, జనవరి 4: సంక్షేమ పథకాలు అమలు చేయడంలో మన రాష్ట్రం ఆదర్శరమని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. గురువారం 4వ వార్డుల్లో జన్మభూమి కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదవారి సొంతింటి కలను సాకారం చేసేందుకు ఎన్టీఆర్ గృహకల్ప కింద రుణాన్ని మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 14వ తేదీలోగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలను సభలో చెప్పకుండా రాద్ధాంతం చేయాలని చూస్తున్నారని, వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం సభ ప్రాంగణంలో వర్తక కళాసీలు సమస్యలను పరిష్కరించాలని అందించిన వినతపత్రాలను స్వీకరించారు. చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో గర్భిణిల సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి రాష్ట్ర పరిశీలకులు సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కోలా వెంకటరావు, మజ్జి కృష్ణమెహన్, కౌన్సిలర్లు బార్నాల సీతారాం, మజ్జి సునీత, చొక్కాపు వెంకటరమణ, సామల ఈశ్వరీ, ఎం.సత్యనారాయణ, కె.వాసుదేవరావు, రెడ్డి రవికుమార్, కె.వెంకటరావు, టీడీపీ నాయకులు మజ్జి వెంకటేష్, మజ్జి రాజా, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎపీపీ ధాట్రాజ్



వినతులు స్వీకరిస్తున్నదృశ్యం

రహదారి విస్తరణ చేపట్టండి

చినబొండపల్లి (పార్వతీపురం), జనవరి 4 : చినబొండపల్లిలో గురువారం ఎంపీడీవో కె.కృష్ణారావు ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని ప్రజలు ముక్త కంఠంతో కోరారు. దీనిపై ఎంపీడీవో స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సభలో సర్పంచ్ బోను దేవీచంద్రమౌళి, ఎంపీటీసీ గండి గౌరీశంకర్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. 62 ఏళ్ల వయస్సు వారికి పింఛన్లు మంజూరు చేయాలని ప్రజలు కోరుతుంటే, ఇది సాధ్యమయ్యేది కాదని సర్పంచ్ చెబుతున్న సమయంలో ఎంపీటీసీ జోక్యం చేసుకోవడంతో వాగ్వాదానికి కారణమైంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రియ ధాట్రాజ్, గ్రామ కార్యదర్శి మరిశర్ల జగన్, మండల టీడీపీ అధ్యక్షుడు గొంగాడ రామ్మూర్తి, అధికారులు, ఏపీఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వినతిపత్రాలు అందిస్తున్న ప్రజలు

పాఠశాల భవనం నిర్మించరా..!

▸▸ నిలదీసిన తోటుఖర్జ ప్రజలు

ఇరిడి (గుమ్మలక్ష్మీపురం), జనవరి 4 : తోలుఖర్జలో పాఠశాల భవనాన్ని కూల్చిన దాని స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించలేదని ఇరిడి పంచాయతీ జన్మభూమిలో తోలుఖర్జ ప్రజలు జన్మభూమి బృందాన్ని నిలదీశారు. సర్పంచ్ పద్మ మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన కారణంగా పాఠశాల భవనాన్ని కూపల్చివేశామని అన్నారు. భవనాన్ని కూల్చి రెండేళ్లు గడుస్తున్నా పక్కా భవనం నిర్మించకపోవడంతో విద్యార్థులు చెట్లు కింద చదువుతున్నారన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కా ఇళ్ల మంజూరు కోసం వినతి పత్రాలు పెద్ద ఎత్తున వచ్చాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎ.భాస్కరరావు, టీడీపీ మండల కన్వీనర్ పాడి సుధ, ఐటీడీఏ ప్రత్యేకాధికారి, టీడబ్ల్యూ ఈఈ కుమార్, ఎంపీడీవో ఉమామహేశ్వరి, టీడబ్ల్యూ డీఈ టి.మోహనరావు పాల్గొన్నారు.



జన్మభూమి గ్రామంలో సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

విద్యార్థుల స్వచ్ఛభారత్ ర్యాలీ

పార్వతీపురం టౌన్, జనవరి 4 : బహిరంగ మల, మూత విసర్జన చేయడం సాంఘిక దూరాచారమని స్వచ్ఛభారత్ పేరకతో పట్టణంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం 6వ వార్డులోని నందమూరికాలనీ, నవిరి కాలనీల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారి గుప్తా విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత పాటించిన నాడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవిస్తారన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రజా సమస్యలు చెప్పడానికి రావడం తప్పా?

▸▸ వైసీపీ నాయకుల సూటి ప్రశ్న

పార్వతీపురం టౌన్, జనవరి 4 : రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలను తెలియజేయడానికి జన్మభూమి కార్యక్రమానికి వస్తే తప్పా అని వైసీపీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు టీడీపీ ప్రజాప్రతినిధులను ప్రశ్నించారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని సొంత పార్టీ కార్యక్రమంలా నిర్వహించుకోవడం ప్రజాస్వామ్య పద్ధతి కాదన్నారు. గత 4 జన్మభూమి సభల్లో రేషన్‌కార్డులు, పింఛన్‌లు, ఇళ్ల స్థలాలకు పేదలు ఇచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసి ఉంటే ఈ జన్మభూమి కార్యక్రమంలో రెండో రోజుకే వందలాది మంది ఎందుకు దరఖాస్తులు ఇస్తారని ప్రశ్నించారు. ఈ నెల 31లోగా జన్మభూమిలో ఇచ్చిన దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గడువుపెట్టిందని, అది సాధ్యమయ్యే పనికాదన్నారు. గత మూడున్నర సంవత్సరా లుగా రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు టీడీపీ కార్యకర్తలకేనని అన్నారు. బలహీన బ డుగు వర్గాలకు ఒక్క పథకం అందడం లేదని ఆరోపించారు. ఎన్టీఆర్ గృహకల్పకు సంబం ధించి ఆన్‌లైన్ ప్రక్రియ అంతా అస్తవ్యస్తంగా ఉందన్నారు. జన్మభూమిలో ప్రజల సమస్యలు తెలిపేందుకు వచ్చిన వైసీపీ కార్యకర్తలను పోలీసులతో అడ్డుకోవడం ఎంతవరకు సమం జసమని ప్రశ్నించారు. అనుకూలంగా అధికార యంత్రాంగాన్ని పెట్టుకొని జన్మభూమి కార్య క్రమాలు నిర్వహించుకోవడం సిగ్గుచేటన్నారు. జన్మభూమి కార్యక్రమంలో అడ్డుకున్నంత మా త్రాన ప్రజా సమస్యలపై పోరాటం ఆగద న్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు కె.బాలకృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ఉదయ భాను, నియోజకవర్గనా యకులు అలజంగి జోగారావు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న నాయకులు

ఎట్టకేలకు పిట్టలవలసకు రహదారి

చినమరికి (పార్వతీపురం), జనవరి 4: దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న సమస్యను పరిష్కరించిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. గురువారం పెదమరికి పంచాయతీ చినమరికి నుంచి పిట్టలవలస వరకు బీటీ రహదారి వీరు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన హామీ ప్రకారం రహదారి నిర్మాణానికి రూ. 2.6 కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రియ ధాట్రాజ్, జడ్పీటీసీ సభ్యురాలు గొట్టాపు గౌరీశ్వరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దొగ్గ మోహన్, మాజీ ఏఎంసీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, మాజీ వైస్ చైర్మన్ కోలా మధుసూదనరావు, టీడీపీ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, గొంగాడ రామ్మూర్తి, ఎం.సత్యంనాయుడు, రాగాల సోమశేఖర్, గుంపస్వామి, కూనపురెడ్డి ప్రసాదరావు, బలగ బలరాం, సురగాల ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ నామాల రాములమ్మ, ఇంజినీరింగ్ అధికారులు రమణమోహన్, అప్పారావు పాల్గొన్నారు.



రహదారి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే,

దళారులు అడిగిందే గుమ్మడి కాయల ధర

పార్వతీపురం టౌన్, జనవరి 4: సంక్రాంతి పండుగ వచ్చిందంటే కొన్ని సంవత్సరాల క్రితం గుమ్మడికాయకు భలే డిమాండ్ ఉండేది. రానురాను సాంప్రదాయ వంటలకు ప్రాధాన్యం తగ్గుతూ వస్తుంది. గురువారం స్థానిక మార్కెట్‌కు గిరిజన గ్రామాల నుంచి తెచ్చిన గుమ్మడి కాయలను కొనేవారు లేకపోయారు. సుదూర గ్రామాల నుంచి తెచ్చిన గుమ్మడికాయలు కొనుగోలు కాకపోవడంతో గిరిజన రైతులు దళారులు అడిగిన ధరకు అమ్మి ఇంటిదారి పట్టారు. కొన్ని సంవత్సరాల క్రితం వరకు గుమ్మడికాయ కొనేందుకు ప్రజలు ఎగబడే వారు. అలాంటిది నేడు వాటిని ఆదరించేవారు కరువవడం విచారకరం.



అమ్మకాలు కాని గుమ్మడికాయలు

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో గురువారం వరకు బుక్ చేసుకున్న జియ్యమ్మవలస మండలం పరజపాడు, గరుగుబిల్లి మండలం సుంకి, సంతోషపురం, పార్వతీపురం పట్టణ వినియోగదారులకు గురువారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయదలచినవారు 9666023456 నెంబర్‌కు ఫోన్ చేయాలి. ఫిర్యాదులు, సలహాలకు గ్యాస్ ల్యాండ్ లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్ర దించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్	ఎంసీఏ
పద్మశ్రీ	2 కంట్రీస్
సౌందర్య	హలో

పార్వతీపురం

పార్వతీపురం - బలిజిపేట - సీతానగరం

నియోజకవర్గం

పరిసరాల పరిశుభ్రత పాటించండి

బలిజిపేట, జనవరి 4: పరిసరాల పరిశుభ్రత పాటించి స్వచ్ఛ భారత్ దిశగా పయనించాలని ఎంపీడీవో కె.ఎస్తేర్‌రాణి పిలుపునిచ్చారు. గురువారం పోలీసుస్టేషన్ ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఐ చొరవతో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం హర్షించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో పెంకి పార్వతి, జడ్పీటీసీ మండల రాధ, ఎస్ఐ పాల్గొన్నారు.



మరుగుదొడ్లకు భూమిపూజ



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అను కుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9492022469 కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివ రాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

రస్తాకుంటుబాయి గ్రామస్థులకు పీవో అభినందన

రస్తాకుంటుబాయి (కురుపాం రూ రల్), జనవరి 4 : రస్తాకుంటుబాయిలో గురువారం నిర్వహించిన సభలో ఐటీడీఏ పీవో గ్రామస్థులను అభినందించారు.. ఈ గ్రామ సభకు గనులశాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు వస్తారని మొదట ప్రచారం చేసినా ఆయన రాలేదు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ మొత్తం మరుగుదొడ్లు నిర్మించుకొని వినియోగిస్తుండటంతో ప్రజలకు పీవో అభినందించారు. గ్రామానికి సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ మంజూరు చేశారు. పంచాయతీ పరిధిలోని అన్ని ఇళ్లకు చెత్త బుట్టలు ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. చెంబుకు శవ యాత్ర నిర్వహించి ఖననం చేశారు. కార్యక్రమంలో ఏపీడీ కిరణ్‌కుమార్, ఎంపీడీవో పైడితల్లి, ప్రత్యేకాధికారి రమణమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటేశ్వరరావు, రమణమూర్తి, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న పీవో డాక్టర్ లక్ష్మీశ

సంక్షిప్తం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బలిజిపేట, జనవరి 4: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పార్వతీపురం ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. గురువారం వ్యవసాయ కార్యాలయ ఆవరణలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పి.సత్యనారాయణ రాజు అధ్యక్షతన ట్రాక్టర్‌లను పంపిణీ చేశారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. రైతుల కోసం రుణమాఫీ పథకం, ఉచిత విద్యుత్, సబ్సీడీపై వ్యవసాయ పరికరాలు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ పెంకి పార్వతి, జడ్పీటీసీ మండల రాధ, మాజీ మండల అధ్యక్షుడు శంబాన సత్యంనాయుడు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి వెలిది సాయిరాం, ఎంపీడీవో ఎస్తేర్‌రాణి, తహసీల్దార్ బీవీ లక్ష్మి, ఏవో ఎ.నాగేశ్వరరావు, బర్లి ఎంపీటీసీ పాలూరి నారాయణరావు, అంకాలం ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పాపినాయుడు, మజ్జి అప్పారావు పాల్గొన్నారు.

స్వర్గధామం నిర్మాణానికి చర్యలు తీసుకోండి

పార్వతీపురం, జనవరి 4 : ఎల్ఎన్ పురంలో స్వర్గధామం నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం జన్మభూమిలో ఈ విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లగా రెండు రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్తాడ సుధారాణి, గ్రామ పెద్దలు కొత్తాడ నాగభూషణరావు, శీర గౌరునాయుడు, జి.బాల, తవిటినాయుడు, తెర్లి సింహాచలం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు గ్రామ పెద్దలుగా వ్యవహరించడంపై సర్వత్రా చర్చనీ యాంశంగా మారింది. తహసీల్దార్‌రఫీ ఆధ్వర్యంలో వెంకంపేటలో జన్మభూవి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మం డల ప్రత్యేకాధికారి గాయత్రీదేవి పాల్గొని వి విధ సమస్యలపై వినతిపత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీళ్ల సుభద్రమ్మ, గ్రామ పెద్దలు తీళ్ల శివున్నాయుడు, జాగాన రవిశంకర్, ఎంపీటీసీ అసిరయ్య పాల్గొన్నారు.

అరసాడ జన్మభూమి రసాభాస



అరసాడలో నోడల్ అధికారిణి నిలదీస్తున్న గ్రామస్తులు

అరసాడ (బలిజిపేట) జనవరి 4: అరసాడలో సర్పంచ్ గుల్ల అనసూయమ్మ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి సదస్సు రసాభాసగా మారింది. గతంలో ఇచ్చిన సమస్యలకే దిక్కులేదని, నేడు నిర్వహించే సభల వలన ప్రజలకు ఒరింగేదేమి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్మభూమి సదస్సులో సమస్యలు పరిష్కారమవుతాయని ఎన్నో ఆశలతో హాజరైన ప్రజలకు న్యాయం లేకపోగా కార్యాలయాల చుట్టూ ప్రదర్శనాలు చేయడం మిగులుతుందన్నారు. ఉపాధిహామీ బిల్లులు చెల్లించలేదని ధ్వజమెత్తారు. పింఛన్లు, ప్రభుత్వ రుణాలు, ఎన్‌టీఆర్ గృహాలు డబ్బులు చెల్లించిన వారికి మంజూరు అవుతున్నాయని ఆరోపించారు. ప్రజల ఆగ్రహంతో జన్మభూమి సదస్సు రసాభసా అయింది. చేసేది లేక అదికార యంత్రాంగం మమా అనిపించి వెనుతిరగాల్సి వచ్చింది. కార్యక్రమంలో నోడల్ అధికారి రాజు, ఎంపీడీవో కె.ఎస్తేర్‌రాణి, అధికారులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందజేయండి:

అర్హులైన నిరుపేదలకు పథకాలను అందజేయాలని పార్వతీపురం వైసీపీ నాయకుడు అలజంగి జోగారావు కోరారు. అరసాడ జన్మభూమిలో నోడల్ అధికారి దృష్టికి ప్రజా సమస్యలను తీసుకువచ్చారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలునిరు పేదలకు అందడం లేదని కొంతమంది జోక్యంతో అనర్హులకు మంజూరు అవుతున్నాయని ఆరోపించారు.

ప్రజా సంక్షేమానికే జన్మభూమి

ఇప్పలవలస (సీతానగరం): ప్రజల సంక్షేమానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్టు నియోజకవర్గం ప్రత్యేకాధికారి కె. సాంబశివరావు తెలిపారు. గురువారం ఇప్పలవలస జన్మభూమిలో ఆయన మాట్లాడారు. సామాజిక వికాసం, కుటుంబ వికాసం పెంపొందాలన్నారు. అర్హులైన వారు పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు అందజేయాలన్నారు. ఉపాధి బిల్లులు, ఎన్టీఆర్ గృహల బిల్లులు అందడంలేదని ప్రజలు పెద్ద ఎత్తున తెలిపారు.

ఫినా యిల్ పంపిణీ

చెల్లంనాయుడువలస గ్రామ సర్పంచ్ వాకాడ అప్పమ్మ మరుగుదొడ్లు నిర్మించుకున్న గృహ యాజమానులకు ఉచితంగా ఫినాయిల్, బీ్లచింగ్ జన్మభూమి సభలో అందజేశారు. మరు గుదొడ్ల నిర్మాణాలతో పాటు పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. అలాగే వెంకటాపురంలో జన్మ భూమి అధికారుల బృందం గ్రామంలో పర్య టించి మరుగుదొడ్ల నిర్మాణాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో పార్వతీశం, వ్యవసా యాధికారి ఉమామహేశ్వరనాయుడు, ఈవోపీ ఆర్డీ పార్థసారథి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మార్ నగరం (పార్వతీపురం), జనవరి 4 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని జన్మభూమి ప్రత్యేకాధికారి ఎ.సాంబశివరావు అన్నారు. గురువారం ఎమ్మార్ నగరంలో జన్మభూమి కార్యక్రమానికి ఆయన హాజరయారు. ఎంపీపీ హరిప్రియ థాట్రాజ్ మాట్లాడుతూ 60 ఏళ్లు నిండిన వృద్ధులకు పింఛను మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలని కోరారు. ఈ కా ర్యక్రమంలో తహసీల్దార్ రఫీ, జడ్పీటీసీ గొట్టాపు గౌరీశ్వరి, సర్పంచ్ రొంపల్లి తిరుపతిరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వంగపండు త్రినాథనాయుడు, పెదబొండపల్లి పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ గొంగాడ రామూప్మర్తి, ఏపీవో నాగలక్ష్మి, గ్రామ కార్యదర్శి గణపతి పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జనార్దన్ థాట్రాజ్

అధికారులపై సర్పంచ్ ఆగ్రహం

జన్మభూమిలో అధికారులు ప్రొటోకాల్ విస్మరించారని సర్పంచ్ తిరుపతిరావు ఆగ్రహం వ్యక్తం చేసి సభ నుంచి వెళ్లిపోయేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా ఒక దశలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అయితే తహసీల్దార్ రఫీ సముదాయించడంతో సర్పంచ్ తిరిగి సభలో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ మరుగుదొడ్డి ఉండాలి

కెమిశీల (కొమరాడ), జనవరి 4 : గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని మాజీ ఎమ్మెల్యే వీటీ జనార్దన్ థాట్రాజ్ అన్నారు. గురువారం కెమిశీలలో స్వచ్ఛతేసేవ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలగా గుర్తింపు రావడానికి గ్రామస్థులు మరుగుదొడ్లు నిర్మించి వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, ఎంపీటీసీ బలరాం, సర్పంచ్ విజయ పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వం

మాదలంగి (కొమరాడ), జనవరి 4 : జన్మభూమి ద్వారా సమస్యలు పరిష్కరించాలన్నదే ధ్యేయమని ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయ రామరాజు అన్నారు. గురువారం మాదలంగిలో సర్పంచ్ ఎస్.శ్యామల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. పేదలను ఆదుకోవాలన్నదే ముఖ్య ఉద్దేశమన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి.సుదర్శనరావు మాట్లాడుతూ రెవెన్యూశాఖలో కింది స్థాయి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదని, దీనిపై తహసీల్దార్ దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం గ్రామంలో అంగన్‌వాడీ, పీహెచ్‌సీ సబ్ సెంటర్ భవన ముదాయాన్ని విజయరామరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, తహసీల్దార్ రాజకుమారి, ఏవో విజయభారతి, వెలుగు ఏపీఎం వెంకటకిశోర్, ఎంఈవో జె.నారాయణస్వామి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు దేవకోటి వెంకటినాయుడు, ఎస్.రామచంద్రపాతురడు, ఉదయశేఖర పాత్రుడు, జడ్పీటీసీ శనపతి పావని, మాజీ వైస్ ఎంపీపీ ఎల్.గోపాలం పాల్గొన్నారు.

భార్యపై పెట్రోల్ పోసిన భర్త అరెస్టు



పార్వతీపురం టౌన్, జనవరి 4 : పట్టణంలోని జగన్నాథపురం దళితకాలనీకి చెందిన పరిమిక సుభద్రపై ఇటీవల భర్త పరిమిక భీమా పెట్రోల్ పోసి హత్యాయత్నం చేసిన సంఘటనలో నిందితుని అరెట్టు చేశారు. బాధితురాలితో పాటు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహించిన పట్టణ ఎస్ఐ ఎం.రాజేష్ గురువారం భీమాను అరెస్టు చేసినట్టు విలేఖరులకు తెలిపారు. స్థానిక కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి సీహెచ్ మధుబాబు భీమాకు రిమాండ్ విధించినట్టు ఎస్ఐ తెలిపారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

మరుపెంట (గరుగుబిల్లి), జనవరి 4 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మండల ఉపాధ్యక్షుడు డి.ధనుంజయరావు అన్నారు. గురువారం మరుపెంటలో జన్మభూమి సమావేశానికి మాజీ ఎంపీపీ ఉరిటి రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ నూతనంగా రేషన్ కార్డులకై దరఖాస్తులు చేసుకున్న వారు పూర్తి వివరాలను పొందుపర్చాలన్నారు. సమావేశం అనంతరం జాబ్ కార్డులు, ఉపకార వేతన పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

సబ్సిడీ వచ్చిందోచ్..

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన
- రూ.1.69కోట్లు విడుదల
- నాన్ ఆపరేటివ్ ఖాతాలకు నెలాఖరు వరకు గడువు
- బీసీ కార్పొరేషన్ ఈడీ నాగమణి వెల్లడి

మెంటాడ, జనవరి 4: జిల్లాలో బీసీ, ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఆశలు ఫలించాయి. వారిఖాతాల్లో సబ్సిడీ నిధులు జమయ్యాయి. దీంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రుణాల మంజూరుకు బ్యాంకర్లు అంగీకారం తెలిపి, ప్రక్రియ పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి సబ్సిడీ విడుదలలో జాప్యం జరిగింది. దీంతో లబ్ధిదారుల్లో అసంతృప్తి నెల కొంది. జిల్లా వ్యాప్తంగా బీసీ, ఎస్సీ కార్పొరేషన్‌ల నుంచి దాదాపు ఐదు వేలమంది సబ్సిడీ కోసం ఎదరుచూశారు. వీరంతా జన్మభూమి గ్రామ సభల్లో అధికారులను నిలదీయడానికి సన్నద్ధమయ్యారు. ఇదే విషయాన్ని తెలుపుతూ ఈనెల 3న సబ్సిడీ విడుదల చేయరూ.. అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఇలాఉండగా ఈ రెండు కార్పొరేషన్ల లబ్ధిదారుల ఖాతాల్లో గురువారం సబ్సిడీ సొమ్ము జమయ్యింది. ఈమేరకు లబ్ధిదారుల మొబైల్‌లకు వచ్చిన సందేహాలు చూసి ఆనందం వ్యక్తం చేశారు. సబ్సిడీ విడుదలకు సహకరించిన ఆంధ్రజ్యోతికి అభ్యర్థులు ధన్యవాదాలు తెలిపారు.

2,470 మందికి సబ్సిడీ విడుదల

జిల్లాలో బీసీ కార్పొరేషన్‌కు సంబంధించి 2,470 మంది లబ్ధిదారులకు రూ.1.69 కోట్ల సబ్సిడీ విడుదలైందని బీసీ కార్పొరేషన్ ఈడీ నాగమణి తెలిపారు. వీటిని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇంకా బ్యాంకుల్లో నాన్ ఆపరేటివ్ ఖాతాలు తెరవని వారికి ఈ నెలాఖరు వరకు ప్రభుత్వం గడువు పెంచిందని తెలిపారు. అలానే బ్యాంకర్లు కూడా సహకరించాలని ఆమె కోరారు.

పింఛన్‌కు వెళ్లి సొమ్మసిల్లిన వృద్ధురాలు



వృద్ధురాలికి సపర్యలు చేస్తున్న దృశ్యం

విజయనగరం రూరల్, జనవరి 4: మండలంలోని జొన్నవలస గ్రామంలో వృద్ధాప్య పింఛన్ అందుకునేందుకు వచ్చిన దాశరి రాములమ్మ సొమ్మసిల్లి పడిపోయింది. తక్షణమే సర్పంచ్ కెల్ల శ్రీనివాసరావు వృద్ధురాలిని స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించడంతో ప్రమాదం నుంచి గట్టెక్కింది. గ్రామానికి చెందిన దాశరి రాములమ్మ పింఛన్ సొమ్ము అందుకునేందుకు గురువారం తెల్లవారు జామున వెళ్లింది. మధ్యాహ్నం 12 దాటిపోయినా సర్వర్ పనిచేయక పోవడంతో ఎండలోనే నిల్చుండిపోయి సొమ్మసిల్లి పోయిందని సర్పంచ్ శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలో ఎయిర్‌టెల్ సిగ్నల్ లేకపోవడంతో సర్వర్ పనిచేయడం లేదని చెప్పారు. జియో సిమ్‌కు పూర్తి స్థాయి సిగ్నల్ ఉంటుందని దీన్ని లోడ్ చేయించి సర్వర్‌ను పంపించాలని పలుమార్లు ఎంపీడీవోను కోరినా ఆయన పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా జియో సిమ్‌తో ఉన్న సర్వర్‌ను ఏర్పాటుచేయాలని ఆయన కోరారు.

ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని కలిగిఉండాలి

- అంతర్జాతీయ సువార్త గాయకుడు రేగాన

ఎటి అగ్రహారం (నెల్లిమర్ల) జనవరి 4: సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావాన్ని కలిగి ఉండాలని అంతర్జాతీయ క్రైస్తవ సువార్త గాయకుడు, అఖిల భారత క్రిస్టియన్ కౌన్సిల్ పొలిటికల్ సెల్ జిల్లా అధ్యక్షుడు రేగాన శ్రీనివాసరావు (ఆనంద్‌పాల్) అన్నారు. మండలంలోని ఎటి అగ్రహారం గ్రామంలోని పాస్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో క్రైస్తవ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా



ప్రసంగిస్తున్న రేగాన

జరిగిన సభా కార్యక్రమంలో అంతర్జాతీయ సువార్త గాయకుడు రేగాన ఆనంద్‌పాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సేవా భావంతోనే సమైక్యత సాధించవచ్చని అన్నారు. కార్యక్రమంలో పలు క్రైస్తవ కుటుంబాల వారికి బట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

'నేల తల్లి' పాటకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు

- రచయిత మెంటాడ వాసి

తోటపల్లి (గరుగుబిల్లి), జనవరి 4 : జట్టు సంస్థ రూప కల్పన చేసిన నేల తల్లికి వందనం అన్న పాటకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. గత కొద్ది రోజులుగా రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వం 8 వేలమందితో ప్రకృతి వ్యవసాయ సదస్సు నిర్వహిస్తోంది. ఈ సదస్సులో సభ ప్రారంభానికి ముందు ప్రార్ధనా గీతంగా నేల తల్లికి వందనం పాటను ఆలపిస్తున్నారు. ఈ పాటను మెంటాడకు చెందిన ఉపాధ్యాయుడు పి.మురళీకృష్ణ రాశారు. ప్రార్ధనా గీతాన్ని జట్టు సిబ్బంది ఎం.నూకంనాయుడు, ఎం.పకీరునాయుడు, సన్యాసిరావు, కె.గాంధీ, జి.గోవిందరావు, డి.గోపి, దాలినాయుడుతో పాటు పలువురు ఆలపించడం పట్ల సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పారినాయుడు, పలువురు రచయితలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాటతో జిల్లాకు తగిన గౌరవం దక్కిందన్నారు.

గాయపడ్డ వ్యక్తి మృతి

రామభద్రపురం, జనవరి 4: డిసెంబర్ 28న రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి గురువారం రాత్రి విశాఖపట్టణం కెజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందినట్టు స్థానిక పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆరికతోట జాతీయ రహదారి పెట్రోల్ బంకు ఎదురుగా చందాపు పైడితల్లి(45) ఆవులను మేపేందుకు తీసుకువెళుతుండగా వెనుకనుంచి గ్యాస్ ట్యాంకర్ లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. అప్పటి నుంచి పైడితల్లి విశాఖపట్టణం కెజీహెచ్‌లో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ డీడీనాయుడు తెలిపారు.

జన్మభూమిలో సైకత శిల్పాల సందడి

▸▸ ప్రభుత్వ పథకాలపై వినూత్నరీతిలో సాంస్కృతిక శాఖ ప్రచారం

(విజయనగరం టౌన్)

ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ వినూత్న రీతిలో వివరిస్తోంది. జానపద, శాస్త్రీయ, కళా రూపాల ద్వారా పథకాలను ప్రదర్శిస్తోంది. రాష్ట్ర, కేంద్ర సంక్షేమ పథకాలు, అమరావతి రూపకల్పనపై సైకత శిల్పాల ద్వారా అవగాహన కల్పిస్తోంది. ఇందులో భాగంగానే విజయవాడకు చెందిన బాలాజీ వరప్రసాద్ బృందం విజయనగరం కోట ఎదురుగా ఏర్పాటుచేసిన స్వచ్ఛాంధ్ర సైకత శిల్పం చూపరులను కట్టిపడేసింది. ట్రాక్టరు ఇసుకతో గంటన్నర వ్యవధిలో అద్భుతమైన కళా ఖండాన్ని సృష్టించి పరిశుభ్రతతో.. ఎంత ఆరోగ్యమో వివరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రభుత్వ పథకాలను సైకత శిల్పాల ద్వారా అందరికీ అర్థమయ్యే రీతిలో కళ్లకు కట్టినట్టు వివరిస్తున్నారు. సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టరు కె.విజయభాస్కర్ ప్రత్యేక పర్యవేక్షణలో ఈ తరహా ప్రదర్శనలకు రూపకల్పన



కోట వద్ద స్వచ్ఛాంధ్ర సైకత శిల్పం తీర్చిదిద్దుతున్న బాలాజీ వరప్రసాద్

చేశారు. కల్చరల్ కో-ఆర్డినేటర్ బి శ్రీనివాసరావు, డీపీఆర్వో రమేష్ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, డీఈ వంశీకృష్ణ నిర్వాహకులను ప్రోత్సహించారు.

ఇసుకతో అద్భుతంగా తీర్చిదిద్దడమే సైకత కళ

ప్రశ్న: ఇసుకతో ఏవిధంగా అద్భుత శిల్పాలుగా తీర్చిదిద్దుతున్నారు?

జవాబు: ఇసుకతో అద్భుత శిల్పాలు తీర్చిదిద్దే కళ గొప్పది. ఆరేడు గంటల్లో మంచి శిల్పం రూపుదిద్దవచ్చు. పెయింటింగ్స్‌కి, సైకత శిల్పాలకు ఎంతో తేడా ఉంది. సైకత శిల్పమనేది అద్భుత కళాఖండం.

ప్రశ్న: ఈ కళ ఎప్పటి నుంచి ప్రారంభించారు? మీకేవరు స్ఫూర్తి?

జవాబు: నాది కృష్ణా జిల్లా. ఎంబీఏ పూర్తయిన తరువాత 2008లో ఈ కళ నేర్చుకున్నాను. ఒడిశా కళాకారుడు సుదర్శన్ పట్నాయక్ నాకు స్ఫూర్తి. మంచి కళాకారుడు. చాలా తక్కువ సమయంలోనే అద్భుతమైన సైకత శిల్పాలు తీర్చిదిద్దగల మహా కళాకారుడాయన.

ప్రశ్న: ఇంతవరకూ ఎన్ని సైకత శిల్పాలు రూపొందించారు? అవార్డుల వివరాలు?

జవాబు: 2008 నుంచి ఇంతవరకూ 253 సైకత శిల్పాలను రూపొందించాను. రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, సాంస్కృతిక వ్యవహారాల శాఖ సంచాలకుడు కె.విజయభాస్కర్ ప్రోత్సాహం మరువలేనిది.. ఇక అవార్డుల విషయానికి వస్తే, బెస్ట్ కల్చర్ అవార్డు, విశిష్ట వ్యక్తిత్వ పుర స్కారం, ఉగాది పురస్కారాలు లభించాయి. యంగ్ అవార్డు కోసం నామినేట్ అయ్యా..

ప్రశ్న: సైకత శిల్పాల్లో మీకు బాగా నచ్చినవి?

జవాబు: ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా సముద్రసుందరి, అమరావతి రాజధాని, ఇలా ఎన్నో ఒకదానిని మించి మరొకటి రూపొందించాను.

ప్రశ్న: సైకత శిల్ప కళను ఇంతవరకూ మీరు ఎంతమందికి నేర్పించారు? భవిష్యత్‌లో శిక్షణ ఇచ్చే అవకాశం వుందా?

జవాబు: 32 మంది ఔత్సాహికులకు ఈ కళ నేర్పాను. అంకితభావం ఉన్న ఎంతమందికైనా ఈ కళను నేర్పించేందుకు సిద్ధంగా ఉన్నాను.

ప్రశ్న: జన్మభూమికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఎలా మారారు?

జవాబు: రాష్ట్ర ప్రభుత్వం కళలు, కళాకారులను ప్రోత్సహిస్తున్నది. ఈ క్రమంలోనే జన్మభూమిలో కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖ కోరింది. నాతో పాటు, శిష్యులంతా బృందాలుగా వెళ్లి అన్ని జిల్లాల్లో రోజుకో అంశంపై సైకత శిల్పాలు వేస్తూ, ఆయా ప్రాంత ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాం. ఇందుకు సాంస్కృతిక శాఖ సకల ఏర్పాట్లు చేసి, తమ పూర్తి సహాయ, సహకారాలు అందిస్తోంది.



సైకత శిల్పి బాలాజీ వరప్రసాద్

జిల్లాలో 2.50లక్షల మంది పిల్లలకు పోలియో వ్యాక్సిన్

▸▸ డీఐవో కిషోర్‌కుమార్

సీతానగరం, జనవరి 4: జిల్లాలో సుమారు 2.50లక్షల మంది పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయనున్నట్టు జిల్లా వ్యాధి నిరోధ క టీకాల అధికారి ఎం.కిషోర్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28న మొదటి విడత, మార్చి 11న రెండో విడత కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. 1999లో జిల్లాలో ఆఖరిగా పోలియో కేసు నమోదైందన్నారు. పిల్లలకు ట్రై వ్యాక్సిన్‌కు బదులుగా బై వ్యాక్సిన్ వేస్తామని చెప్పారు. జిల్లా నుంచి ఎక్కువ మంది నైజీరియా రాకపోకలు సాగిస్తున్నట్టు తెలిపారు. ఫలితంగా నేషనల్ ఎయిర్ పోర్టులో ఎల్లప్పుడూ పోలియో వ్యాక్సిన్ వేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల నివారణలో భాగంగా ప్రపంచంలోనే ఎక్కువ వ్యాక్సిన్ మన దేశంలోనే వినియోగిస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఆయన లక్ష్మీ పురంలో జన్మభూమిలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పెదంకలాం పీహెచ్‌సీ వైద్యాధికారి ఏబీ మల్లికార్జునరావు, ఎంపీహెచ్ఈవో సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న డీఐవో కిషోర్‌కుమార్

గిరిజన విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

▸▸ ఎమ్మెల్సీ జగదీష్

▸▸ జిల్లాలో మూడు ఏకలవ్య పాఠశాలలు ప్రారంభం

పార్వతీపురం, జనవరి4: జిల్లాలో రూ.36 కోట్లతో ఏకలవ్య పాఠశాలలను ప్రారంభించడం ప్రప్రథమమని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. గురువారం ఆయన పార్వతీపురంలోని ఏపీటీడబ్ల్యూఆర్ యూఆర్‌జేసీలో కురుపాం ఏకలవ్య పాఠశాలను తాత్కాలికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఏకలవ్య పాఠశాలల కోసం గిరిజన ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో ఈ పాఠశాలలకు మోక్షం లభించిందని చెప్పారు. అన్ని మౌలిక వసతులతో ఏకలవ్య పాఠశాలల భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాట్లాడుతూ ఈ పాఠశాలలను వేగవంతంగా ప్రారంభించాలని కోరారు. ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, టీడీపీ నేతలు బార్నాల సీతారాం, కోలా వెంకటరావు, గొట్టాపు వెంకటనాయుడు, దొగ్గ మోహన్, సురగాల ఉమామహేశ్వరరావు, గిరిజన విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జగదీష్

మక్కువ/ పాచిపెంట, జనవరి 4: గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ సంధ్యారాణి అన్నారు. గురువారం ఆమె ఎర్రసామంతవలస, సరాయివలసలో ఏకలవ్య పాఠశాలలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎమ్మెల్యే రాజన్నదొర మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి ఆంగ్లంపై పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. టీడీపీ ఇన్‌చార్జి ఆర్‌పీ భంజ్‌దేవ్ మాట్లాడుతూ తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ డీడీ వి.నారాయణుడు, ఏటీడబ్ల్యూవో విద్యారాణి, జడ్పీటీసీ సభ్యుడు ఎస్.తిరుపతిరావు, సర్పంచ్ పార్వతమ్మ, వెంకటభైరిపురం సర్పంచ్ దాకేటి పరమహంస తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న పథకాలు .. వెలుగులు నింపాయి

▸▸ వేములాపల్లి జన్మభూమి సభలో ఉద్వేగంగా తెలిపిన అక్కా, తమ్ముడు

శృంగవరపుకోట రూరల్ : ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన పింఛన్, చంద్రన్న బీమా తమలాంటి నిరుపేదల బతుకుల్లో వెలుగు నింపాయని వేములాపల్లి జన్మభూమి- మా ఊరు సభలో ఓ అక్కా, తమ్ముడు వివరించారు. ఆ గ్రామానికి చెందిన కామవరపు భూలక్ష్మిని ఆమె భర్త పిల్లలు పుట్టిన దగ్గర్నుంచి వదిలేయడంతో వారిని కూలీ పనులు చేసి పోషించేంది. అయితే పాపకు అంగ వైకల్యం ఉండడంతో పింఛన్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. రెండు నెలల క్రితం భూలక్ష్మి ఆనారోగ్యంతో మరణించింది. దీంతో చంద్రన్న బీమా కింద ఆ కుటుంబానికి రూ.రెండు లక్షలు అందాయి. దీంతో గురువారం ఆ గ్రామంలో జరిగిన జన్మభూమిలో ఆ అక్కా, తమ్ముడు పింఛన్, చంద్రన్న బీమా తమ కుటుంబాన్ని ఆదుకున్నాయని తెలిపారు. చంద్రబాబుకు రుణపడి ఉంటామని చెప్పారు. దీంతో తెలుగు తమ్ముళ్ల దటీజ్ చంద్రన్న అంటూ వ్యాఖ్యానించారు.



సభలో మాట్లాడుతున్న అక్కా, తమ్ముడు

సంక్షిప్తం



శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

ఆత్మ రక్షణకు తైక్వాండో దోహదం

లక్కవరపుకోట, జనవరి 4: ఆడపిల్లలు తమను రక్షించుకోవడానికి తైక్వాండో దోహదపడుతుందని శిక్షకుడు ఎం.ప్రకాష్ అన్నారు. ఎల్.కోట కేజీబీవీ పాఠశాలలో తైక్వాండో శిక్షణను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ వారానికి మూడు తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారిణి ఎస్.కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

రుసుము చెల్లిస్తే రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈసీలు

కొత్తవలస, జనవరి 4: స్థిరాస్తికి సంబంధించి ఈసీలు, నకళ్లను తమ కార్యాలయం ద్వారా మంజూరు చేస్తామని కొత్తవలస సబ్ రిజస్ట్రార్ కె.నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం ఈసీలు, నకళ్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నప్పటికీ, తమ కార్యాలయం ద్వారా కావాల్సిన వారు నిర్థిష్టమైన రుసుము చెల్లించాలని చెప్పారు. స్టాంప్స్ అండ్ రిజస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్ ద్వారా ఉచితంగా పొందే వీలుందన్నారు. ఒక్కొక్క సారి ఈసీలలో దస్తావేజుల ఎంట్రీలు నమోదు కావన్నారు. ఉచిత ఈసీల్లో ఇవి రావన్నారు. అలా నమోదు కాని దస్తావేజును తమ కార్యాలయానికి తీసుకొస్తే వాటిని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి పంపించి, నమోదు చేసి ఈసీ మంజూరు చేస్తామని తెలిపారు. ఇటువంటి ఈసీలకు ఫీజు తప్పనిసరిగా చెల్లించాలన్నారు.



న్యాయవాది సీహెచ్ ఈశ్వరరావు

దోమలను నిర్మూలించండి

శృంగవరపుకోట, జనవరి 4: దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్.. ప్రజా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు సూచించినట్టు ఎస్.కోటకు చెందిన న్యాయవాది సీహెచ్ ఈశ్వరరావు తెలిపారు. ఈ విషయమై తాను హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం వేశానన్నారు. ఈమేరకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ప్రజా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పట్టించుకోకపోవడంతో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లానన్నారు. దీనికి స్పందించిన కమిషనర్ పూర్తిస్థాయిలో దోమల నివారణకు కృషి చేయాలని ప్రజాఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు సూచించారని చెప్పారు.



జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి వస్తున్నారు. నాలుగేళ్ల కాలంలో ఆయన జిల్లాకు వచ్చిన ప్రతిసారీ వరాలు కురిపించారు. వాటిలో కొన్ని ఆచరణలోకి రాగా... చాలా అంశాలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని, వెనుకబడిన జిల్లా పేరును మారుస్తానని చేసిన బాసలు ఆర్థిక సమస్యలతో కొన్ని, అధికారుల అలసత్వంతో ఇంకొన్ని పట్టాలెక్కలేదు. మరోసారి 'జన్మభూమి- మాఊరు'లో పాల్గొనేందుకు వస్తున్న ముఖ్యమంత్రికి గతంలో ఇచ్చిన హామీలు పరిష్కారానికి ఎదురు చూస్తున్నాయి. వీటికి మోక్షం కల్పించాలని జిల్లా వాసులు కోరుతున్నారు. గత పర్యటనల్లో జిల్లా వాసులకు ముఖ్యమంత్రే స్వయంగా ఇచ్చిన హామీలు... వాటి పరిస్థితిపై 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న కథనం....

సారూ.. దయ చూపరూ..!



అభివృద్ధికి దూరంగా చీపురుపల్లి మేజర్ పంచాయతీ

అమలుకు నోచుకోని వరాలు

- పంచాయతీకి విదల్చని నిధులు
- కానరాని భూ గర్భ డ్రైనేజీ
- కలగానే డివిజన్ ఏర్పాటు...

(చీపురుపల్లి)

జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మేజర్ పంచాయతీ అభివృద్ధి కోటి రూపాయాలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. 2016లో ఇక్కడ జరిగిన సభలో స్వచ్ఛభారత్ నిధుల నుంచి అందించనున్నట్టు హామీ ఇచ్చారు. ఇది జరిగి రెండేళ్లు గడుస్తున్నా ఇంత వరకు ఒక్క పైసా కూడా మంజూరు చేయలేదు. సర్పంచ్ మీసాల సరోజిని అప్పుడు గ్రామీణాభివృద్ధి మంత్రిగా ఉన్న కిమిడి మృణాళిని సమక్షంలో ముఖ్యమంత్రి దృష్టి పంచాయతీ సమస్యలు తీసుకెళ్లారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నిధులు సరిపోవడంలేదని, దీంతో చాలా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని వివరించడంతో నిధులు మంజూరుకు సీఎం హామీ ఇచ్చారు. అలాగే 2017 సెప్టెంబరు 6న జరిగిన మరో సభలో పట్టణంలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇదికూడా ఇంతవరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.

● కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఇంటర్ వరకు



అప్‌గ్రేడ్ చేయాలని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని ముఖ్యమంత్రిని కోరగా పక్కనే ఉన్న విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత ఈ ఊసే ఎత్తలేదు.

● రెవెన్యూ డివిజన్ ఆశ ఎప్పటి నుంచో ఈ ప్రాంత ప్రజలకు ఉంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబునాయుడు ఇక్కడి వచ్చినప్పుడు డివిజన్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. దీనిపై కూడా నేటికీ స్పష్టత లేదు.



సాలూరులో నిత్యమూ ఇదే పరిస్థితి

బై 'పాసయ్యేనా'..?

- భూసేకరణ జరిపి.. పరిహారంతో సరి
- ప్రజలకు తప్పని ట్రాఫిక్ అవ

(సాలూరు)

ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టణ ప్రజలకిచ్చిన హామీ నేటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రధానంగా 26వ జాతీయ రహదారి పట్టణం గుండా ఉండడంతో నిత్యమూ వంద లాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో పట్టణ ప్రజలకు రోజూ ట్రాఫిక్ ఇబ్బందులు, దుమ్ము, ధూళి సమస్య తప్పడం లేదు. ఈ సమస్య పరిష్కరించాలని నాలుగున్నర దశాబ్దాలుగా ప్రజలు నేతలను కోరుతున్నారు. 2014 మేలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణానికి వచ్చిన సీఎం చంద్రబాబు బైపాస్ రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఆ తర్వాత అధికారం చేపట్టి రెండేళ్ల వరకు దీని ఊసేలేదు. 2016లో ఎన్‌హెచ్ శాఖ ఆధ్వర్యంలో భూసేకరణకు ఆదేశించింది. ఇందుకోసం కేంద్రం రూ.15కోట్లు విడుదల చేసింది. అప్పటి నుంచి భూ పరిహారం పంపిణీతోనే అధికారులు కాలం వెల్లదీస్తున్నారు. భూసేకరణకు రైతులు పూర్తిస్థాయిలో సహకరించినా పనులు ముందుకు సాగకపోవడం విచారకరం. ఒడిశా, చత్తీస్‌గడ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి పట్టణం మీదుగా రోజూ వందలాది వాహనాల రాకపోకలతో ఎప్పటికప్పుడు ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. చాలా ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు.

దుమ్ము, ధూళితో రహదారికిరువైపులా నివసిస్తున్న వారు, వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

బొబ్బిలిలో పడకేసిన అభివృద్ధి

- జిల్లాలో పడకేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు వరాలు
- చీపురుపల్లిలో కానరాని అభివృద్ధి
- నత్తనడకన సాలూరు బైపాస్ నిర్మాణం
- సీఎంకు జిల్లాలో సమస్యల స్వాగతం

(బొబ్బిలి)

బొబ్బిలి నియోజకవర్గం 13 ఏళ్లగా అభివృద్ధికి దూరంగా ఉండడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సుజయ్ కృష్ణరంగారావు నియోజకవర్గానికి అవసరమైన నిధులు తెచ్చుకోవడంలో విఫలమయ్యారు. ఈ కారణంతోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు గతేడాది ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. ఆ తర్వాత మంత్రిగా బాధ్యతలు చేపట్టినా అభివృద్ధిపై దృష్టిపెట్టింది లేదు.



వీఆర్ఎస్ ప్రధానగేటుకు షట్టర్ సరిగా లేక వృథాగా పోతున్న నీరు

వీఆర్ఎస్ ప్రాజెక్టుకు నిధుల కొరత...

ప్రధానంగా వెంగళరాయసాగర్ ప్రాజెక్టు శిథిలావస్థకు చేరుకుంది. ఆధునీకరణకు జపాన్‌నిధుల కోసం ఎదురుచూస్తున్నది. ప్రాజెక్టు నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఏడేళ్లగా మూలుగుతున్నాయి. ఇంతలో ప్రాజెక్టు పూర్తిగా శిథిలావస్తకు చేరింది. కాలువలు పాడైపోవడం, షట్టర్లు లీకైపోవడం వంటివాటి వల్ల నీరు వృథాగాపోతున్నది. పాచిపెంట పరిధి పెద్దగెడ్డ ప్రాజెక్టు నుంచి నియోజకవర్గంలోని రామభద్రపురం, బాడంగి, తెర్లాం మండలాలకు సాగునీరు అందించేందుకు గతంలో రూపొందించిన కాలువ పనులు నేటికీ పూర్తికాలేదు.

ముందుకుసాగని గ్రోత్ సెంటర్

ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బొబ్బిలిలో గ్రోత్‌సెంటర్ ఏర్పాటు చేసి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహించారు. వందలాది ఎకరాలను పారిశ్రామికవేత్తలు లీజుకు తీసుకున్నారే తప్పా పరిశ్రమలు స్థాపించలేదు. దీంతో ఎన్నో ఆశలతో భూములు అప్పగించిన రైతులు భూములు.. ఉపాధి లేక వలసబాటపట్టారు.



● బొబ్బిలి నుంచి సాలూరు మండలం పెదబోరబంద మీదుగా వెళ్లే అనేక గిరిజన గ్రామాలకు రహదారి లేకపోవడంతో గిరిజనులు ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో వీరి పరిస్థితి మరింత దుర్భంగా తయారవుతుంది.

● తెర్లాం మండలం మంగళగెడ్డ నిర్మాణ పనులు చేపడితే ఈ ప్రాంతంలోని వందలాది ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. దీనిపై కొన్నేళ్లగా ప్రతిపాదనలున్నా ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదు.

● బొబ్బిలి మండలంలోని కంచరగెడ్డ పనులు పూర్తయినా రిజర్వాయర్ నుంచి కాలువ పనులు పూర్తికాకపోవడంతో 600 ఎకరాలు బీడుభూమిగా మిగిలిపోయింది. వీఆర్ఎస్ అదనపు ఆయకట్టు పనులకు నిధులు మంజూరైనా కాంట్రాక్టు నిర్లక్ష్యంతో వందలాది ఎకరాలకు సాగునీరు అందని పరిస్థితి. సాగునీటి రంగానికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నా ఇక్కడి సాగునీటి ప్రాజెక్టలకు నిధులు విడుదల చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో నేడు బొబ్బిలిలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఇలా ఎన్నో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి.



బొబ్బిలి మీదుగా సాలురు వెళ్లే బోరబంద రోడ్డు వంతెన దుస్థితి

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు ఎప్పుడో?

(డెంకాడ)

డెంకాడ, భోగాపురం, పూసపాటిరేగ మండలాల్లో ఎప్పుడు అగ్ని ప్రమాదం సంభవించినా ఇటు విజయనగరం నుంచైనా అటు విశాఖ జిల్లా తగరపువలస నుంచైనా అగ్నిమాపక వాహనాలు వచ్చి మంటలు ఆర్పవలసిందే. ఈ లోపల జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. దీంతో కొన్ని దశాబ్దాలుగా ఈ మూడు మండలాల పరిధిలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 2016 మే 5న సింగవరం పంచాయతీలో జరిగిన 'నీరు-మీరు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఈ హామీ నేటికీ నెరవేరలేదు. తీర ప్రాంత మండలాలు కావడంతో పాటు రసాయన పరిశ్రమలు కూడా ఉండడం వల్ల తరచూ అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మూడు మండలాలకు అందుబాటులో ఉండేలా నాతవలస ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రాన్ని నిర్మించాలని డెంకాడ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, భోగాపురం ఎంపీపీ కర్రోతు బంగార్రాజు ముఖ్యమంత్రికి వినతిపత్రం అందించారు. ఇందుకు సభలో సీఎం హామీ కూడా ఇచ్చారు. అయితే నేటికీ ఇది అమలుకు నోచుకోలేదు. ఇప్పుడైనా స్పందిస్తారని ఈ ప్రాంత వాసులు ఆశగా ఎదురుచూస్తున్నారు. నేతలు కూడా ముఖ్యమంత్రికి ఇక్కడి సమస్యను వివరించాలని భావిస్తున్నారు.

'ద్వారపూడి'ని మరిచారా?

- అమలు కాని గత జన్మభూమిలో సీఎం ఇచ్చిన హామీలు



అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న చెరువు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

గతేడాది జనవరి 6న ద్వారపూడి గ్రామంలో జరిగిన 'జన్మభూమి-మా ఊరు' హామీల్లో ఒక్కటి అమలు కాలేదు. గ్రామాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పలు హామీలు ఇచ్చారు. వాటి ఆచరణ విస్మరించారు. ఇప్పుడు మళ్లీ 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ద్వారపూడి వేదికగా జరిగిన నాలుగో విడత జన్మభూమి కార్యక్రమంలో సీఎం ఇచ్చిన హామీలపై ప్రత్యేక కథనం...

చెరువు అభివృద్ధి ఏదీ

విజయనగరం పట్టణానికి సమీపంలో ఉన్న ద్వారపూడి చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న చెరువును, చెరువు గట్టును అభివృద్ధి పర్చి పర్యాటకులను ఆకర్షించేలా తీర్చి దిద్దుతామన్నారు. ఇంతవరకూ దీని ఊసేలేదు.

జేఎన్‌టీయూకు రోడ్డేది...

ద్వారపూడి నుంచి జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు నేరుగా రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇది కూడా నెరవేరలేదు. ఈ రోడ్డు నిర్మిస్తే విజయనగరం నుంచి ద్వారపూడి మీదుగా కళాశాలకు చేరుకోవచ్చు. దీనివల్ల రవాణా సౌకర్యాలు ఏర్పడి అభివృద్ధికి అవకావం ఉంటుంది. అంతే కాకుండా కళాశాలకు దగ్గరగా ఉన్న ద్వారపూడి గ్రామంలో విద్యార్థులు తక్కువ ఖర్చుతో ఇళ్లను అద్దెకు తీసుకుని ఉండేందుకు బాగుంటుందని సర్పంచ్ ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లారు. దీనికి సీఎం సమ్మతించారు. అయినా పని జరగలేదు...

పేదలకు అందని ఇళ్లు...

కొన్నేళ్లుగా గ్రామంలో కుటుంబాలు పెరుగుతున్నా గృహ నిర్మాణాలు పెరగటం లేదని ముఖ్య మంత్రి దృష్టికి సర్పంచ్ తీసుకు వెళ్లారు. ఇళ్ల స్థలాల కొరతతో ఈ పరిస్థితి ఏర్పడిందని వివరించారు. గ్రామాన్ని ఆనుకుని ప్రభుత్వం స్థలం ఉందని అందులో 200 మందికి ఇళ్ల పట్టాలు అందించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి కూడా సీఎం ఓకే అనేశారు తప్ప ఒక్క అడుగు కూడా వేయలేదు.

కానరాని ఆధ్యాత్మిక హామీ...

ద్వారపూడి పజలు మనస్ఫూర్తిగా దేవుడ్ని దర్శించుకోవాలన్న కోరిక నెరవేరడం లేదు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. ఇందుకు చంద్రబాబు నాయుడు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న ఆలయ స్థానంలో కొత్త ఆలయం నిర్మాణానికి రూ.18 లక్షలు మంజూరు చేస్తున్నట్టు సభాముఖంగా ప్రకటించారు. ఇది కూడా నేటికీ అమలు కాలేదు. ఇలా గత జన్మభూమిలో స్థానిక సమస్యల పట్ల స్పందించిన ముఖ్యమంత్రి అవేవీ నెరవేర్చకుండా మరో జన్మభూమి కార్యక్రమానికి హాజరవుతుండడం విశేషం...



గ్రామంలో శిథిలమైన ఆలయం

కదలని గిరిజన వర్సిటీ పనులు

● ప్రతిపాదనలోనే పెందుర్తి-బొడ్డవర రహదారి విస్తరణ

రెల్లిలో గిరిజన వర్సిటీ నిర్మాణానికి సేకరించిన స్థలం



(శృంగవరపుకోట)

రాష్ట్ర విభజన చట్టం ప్రకారం జిల్లాకు కేటాయించిన గిరిజన విశ్వ విద్యాలయ పనులు ఇసుమంతైన కదలికలేదు. ఏన్నో ఏళ్లగా ప్రతిపాదనలతో ఉన్న పెందుర్తి-బొడ్డవర నాలుగు వరసల రహదారి పనులు ముందుకుసాగలేదు. శృంగవరపుకోట నియోజకవర్గంలో ప్రధానంగా ఉన్న ఈ రెండు సమస్యలను పరిష్కరించేందుకు రెండేళ్ల కిందట లక్కవరపుకోట మండల కేంద్రంలో జరిగిన జనచైతన్య యాత్ర బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన వివిధ హామీల్లో ఇవి కూడా ఉన్నాయి. శుక్రవారం బొబ్బిలి నిర్వహించే 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ రెండు సమస్యలకు పరి ష్కారం చూపుతారన్న ఆశతో నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

కొత్తవలస మండలం రెల్లి గ్రామ రెవెన్యూ సర్వే నెంబరు 1/8లో గిరిజన విశ్వ విద్యాలయం నిర్మాణానికి 526.24 ఎకరాల భూమిని సేకరించారు. దీంతో నిర్మాణ పనులు కూడా చకచక జరిగిపోతాయని అంతా భావించారు. కానీ కేంద్రం ఒక్క పైసా విదల్చలేదు. దీంతో ఎల్.కోటలో జరిగిన జనచైతన్య యాత్రలో స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాకు తలమానికంగా నిలవనున్న ఈ విశ్వవిద్యాలయం నిర్మాణంతో పాటు తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తానని సభాముఖంగా చెప్పారు. దీంతో 2017-18 విద్యా సంవత్సరంలో తరగతుల నిర్వహణ ఉంటుందని అంతా భావించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ ఊసే లేదు. బడ్జెట్ నుంచి కేవలం రూ.కోటి మాత్రమే కేటాయించారు. అయితే వర్సిటీ నిర్మాణానికి కేబినేట్ మాత్రం ఆమోదం తెలపలేదు. రాష్ట్రం ప్రభుత్వం మాత్రం గిరిజన విశ్వ విద్యాలయం ప్రహారీ నిర్మా ణానికి రూ.5కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారితో కలిసి గత ఏడాది ఆగస్టు 18న మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు భూమి పూజ చేశారు. ఇలాగే సాగితే ఈ విద్యా సంవత్సరం కూడా తరగతులు ప్రారంచే పరిస్థితి కానరావడం లేదు.

ఈ నియోజకవర్గానికి రెండు వైపులా తాటిపూడి, రైవాడ రిజర్వాయర్లు ఉన్నాయి. నియోజకవర్గ గ్రామాల మీదుగానే విశాఖ ప్రజల తాగునీటి అవసరాలకు ఈ రిజర్వాయర్ల నుంచి నీరు వెళ్లిపోతున్నాయి. కళ్లముందే నీరు పారుతున్న చుక్కనీరు తాకలేని పరిస్థితి. ఈ రెండు రిజర్వాయర్ల నుంచి నియోజకవర్గానికి తాగు, సాగు నీరు ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. అన్ని ప్రభుత్వాలు ఏవో సాకులు చెప్పి తప్పించుకున్నాయి.

ఎక్కడ నాలుగు వరుసల రహదారి?

విశాఖ జిల్లా పెందుర్తి నుంచి శృంగవరపుకోట మండలం బొడ్డవర వరకు ఉన్న అరకు ఉన్న రోడ్డును నాలుగు వరసల రహదారిగా విస్తరించాలని దశాబ్దాలుగా డిమాండ్ ఉంది. ఇదే విషయాన్ని జనచైతన్య యాత్రకు వచ్చిన ముఖ్యమంత్రి దృష్టికి స్థానిక ఎమ్మెల్యే తీసుకువెళ్లారు. దీంతో సమస్య పరిష్కారానికి సీఎం హామీ ఇచ్చారు. ఇప్పటికీ ఈ రహదారి విస్తరణ ప్రతిపాదనలకే పరిమితమైంది. ఈ రహదారి శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలో దాదాపు 35 కిలోమీటర్ల పొడవు ఉంది. విశాఖ నుంచి పెందుర్తి వరకు దీన్ని నాలుగు వరసల రహదారి నిర్మించి వదిలేశారు. అక్కడ నుంచి బొడ్డవర వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి ఆరేళ్లగా ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. విశాఖ-అరకు మధ్య తిరిగే వాహనాల రాకపోకలతో ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఈ రహదారి విస్తరణపై దృష్టి సారించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

● శృంగవరపుకోట మండలం కిల్తంపాలెం గ్రామ పరిధిలో జిందాల్ పరిశ్రమ నిర్మాణానికి 2006లో 1050 ఎకరాల భూమిని గిరిజనుల నుంచి లాక్కొని అప్పటి ప్రభుత్వం పరిశ్రమ యాజమాన్యానికి అప్పగించింది. దీన్ని అప్పటి టీడీపీ నాయకులు వ్యతిరేకించారు. అయితే నేటికీ ఇక్కడ పరిశ్రమ స్థాపన లేదు. భూములు కోల్పోయిన గిరిజన రైతులు కూలీలుగా మారారు.

● జామి మండల కేంద్రంలో గతేడాది ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేశారు. కార్పస్ ఫండ్ కోసం రూ.5లక్షల వరకు ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. నేటికీ ఈ కళాశాల నిర్మాణం ఊసేలేదు.

● కొత్తవలస మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం చాలా ఏళ్ల నుంచి డిమాండ్ ఉంది. స్థానిక ఎమ్మెల్యే ఎన్నోసార్లు కళాశాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తున్నా ప్రయోజనం కానరావడం లేదు.

● ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రం పుణ్యగిరి. ఇటు ఆధ్యాత్మికంగాను, అటు పర్యాటకంగాను ప్రసిద్ధి చెందింది. ఇంతటి ప్రాముఖ్యత వున్న ఈ ఆలయ పరిసర ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ఏన్నో ఏళ్లగా డిమాండ్ ఉంది. దీన్నిపై ఎన్ని ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు అతీగతీలేదు.



నాలుగు వరసల కోసం ప్రతిపాదన దశలో వున్న పెందుర్తి-బొడ్డవర రహదారి

సంక్షిప్తం


నైవేద్యంగా పెట్టిన 8రకాల ప్రసాదం

భక్తిశ్రద్ధలతో తిరుప్పావడ సేవ

గజపతినగరం రూరల్, జనవరి 4: మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ సముదాయంలో గురువారం తిరుప్పావడ సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో అర్చకులు శ్రీనివాసాచార్యులు వేంకటేశ్వరస్వామి, సీతారాములు, అయ్యప్ప స్వాములకు ప్రత్యేకంగా అలంకరించి విశేష అర్చనలు చేశారు. ఎనిమిది రకాల ప్రసాదాన్ని తయారుచేసి వేంకటేశ్వరస్వామికి నైవేద్యంగా పెట్టారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

రైతు రుణమాఫీపై 11న ఫిర్యాదుల స్వీకరణ

కలెక్టరేట్, జనవరి4: రైతు రుణమాఫీపై ఈనెల 11న జిల్లా వ్యవసాయ కార్యాలయంలోని ఓఎస్‌డీకి సంబంధించిన రైతులు ఫిర్యాదులు అందజేయాలని కలెక్టరు వివేక్ యాద వ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గన్నవరం రైతు సాధికార సంస్థ నుంచి ఎస్.సంజీవును జిల్లాకు ఓఎస్‌డీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఆయన గురువారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటలు వరకూ వ్యవసాయ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. జిల్లాలోని రైతులు రుణమాఫీకి సంబంధించి ఫిర్యాదులను ఆధార్, రేషన్‌కార్డు, పట్టాదార్, బ్యాంకు పాస్ పుస్తకాల జెరాక్సులు ఓఎస్‌డీకి అందజేయాలన్నారు.


చెంబును ఊరేగిస్తున్న దృశ్యం

చెంబుకు పాడికట్టి...

జామి, జనవరి 4: జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం జామి మండలం ఎం.కొత్తవలసలో తహసీల్దార్ కె.ఆనందరావు ఆధ్వర్యంలో ఆరుబయట మల విసర్జన చేయరాదంటూ చెంబుకు పాడి కట్టి వీధుల్లో ఊరేగించారు. అనంతరం దహన సంస్కారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.స్వామి నాయుడు, పలుశాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో తహసీల్దార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.



» ప్రారంభానికి ముందే బీటలు వారుతున్న నందలు, శ్లాబ్‌లు » పుణికివలసలో మరుగుదొడ్ల నిర్మాణాల్లో లోపాలు
» కూలిపోయే దశలో నిర్మాణాలు » ఆందోళనలో గ్రామస్థులు

మరుగుదొడ్ల నిర్మాణాల్లో... నాణ్యతకు తూట్లు!

సాలూరు రూరల్, జనవరి 4: ఓడీఎఫ్ జిల్లాగా మార్చేందుకు కలెక్టర్ వివేక్‌యాదవ్ శ్రమిస్తున్నా కొందరు కాంట్రాక్టర్ల వల్ల ఆ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. నాణ్యతా లోపంతో మరుగుదొడ్లు నిర్మిస్తూ కాంట్రాక్టర్లు సొమ్ములు చేసుకుంటున్నారు. సాలూరు మండలంలోని కూర్మరాజుపేట పంచాయతీ పరిధిలో ఉన్న పుణికివలసలో మరుగుదొడ్ల నిర్మాణాల్లో నాణ్యతా లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఇవి కూలిపోయే స్థితికి చేరడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో 100 గంటల్లో 10వేల మరుగుదొడ్ల నిర్మాణాల్లో భాగంగా పుణికివలసలో 80కి పైగా మరుగుదొడ్లు నిర్మించారు. నిర్మాణ బాధ్యతలను ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించారు. నందను కేవలం ఒకే ఒక్క ఇనుప తీగ ఆధారంగా నిర్మించారు. నందను పట్టుకుంటే పిండిగా రాలిపోతోంది. ట్యాంక్‌పై వేసిన పైకప్పులు కూడా నాణ్యతా లోపం కనిపిస్తోంది. గ్రామంలో ఎంపీపీ పాఠశాల ఎదుట రోడ్డులో నిర్మించిన మరుగుదొడ్డి ట్యాంక్‌పై ఓ వ్యక్తి కాలు వేయడంతో అది విరిగి గాయాలపాలయ్యాడని గ్రామస్థులు బడ్నాన జోగారావు, దుమ్మిరి బాల, దబడారి అరులప్పలు, నందల మల్లేశ్వరి, ముంగర సన్యాసమ్మలు వాపోయారు. నాసిరకం ట్యాంకల వల్ల పిల్లలకు హానిలేకుండా వాటి చుట్టూ ముళ్లకంపలు పెడుతున్నారు. సంబంధిత అధికారులు ఈ నిర్మాణాలను పరిశీలించకుండానే బిల్లులు చేస్తున్నారని తెలిపారు. ఇదే విషయమై అధికారుల దృష్టికి సైతం తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. కలెక్టర్ స్పందించి బీటలు వారిన మరుగుదొడ్ల నిర్మాణాలు కూలిపోకముందే తగు చర్యలు చేపట్టాలని పుణికివలస గ్రామస్థులు కోరుతున్నారు.




పుణికివలసలో విరిగిన నందలు, బీటలువారిన మరుగుదొడ్లు, ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

ఊపందుకున్న ధాన్యం కొనుగోలు

» జిల్లాలో 11.07 లక్షల క్వింటాళ్లు సేకరణ
» 12వేల మంది రైతులకు రూ.171.72కోట్లు చెల్లింపు
» ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు

సాలూరు: జిల్లాలో ధాన్యం కొనుగోలు ఊపందుకున్నాయి. ఇప్పటివరకు 125 కొనుగోలు కేంద్రాల ద్వారా 27లక్షల 69వేల 614 ధాన్యం బస్తాలను సేకరించారు. ఒక్కో బస్తా 40కిలోలు కాగా ఇప్పటి వరకు 11.07లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం విక్రయించిన 12,078మంది రైతులకు ప్రభుత్వం ఇప్పటికే రూ.171.72 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం ఇచ్చిన మూడో రోజునే నగదు చెల్లిస్తుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులు పండించిన ధాన్యం క్వింటాకు మద్దతుధర రూ.1550లు ఇస్తున్నారు. రైతులకు దళారీ బెడద తప్పింది. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నిర్వాహకులు వాటిని మిల్లర్లకు పంపిస్తున్నారు. ధాన్యం విక్రయించిన రైతుల ఆధార్, బ్యాంకు ఖాతా నెంబరు, పట్టాదారు పాస్‌బుక్ జెరాక్స్ ప్రతులను కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు తీసుకుంటున్నారు.


సాలూరు కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం నిల్వలు

గతేడాది వరకు రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఇచ్చి నెలరోజుల వరకు డబ్బుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి ఉండేది. గతంలో రైతులు పడిన ఇక్కట్లను దూరం చేసేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ధాన్యం విక్రయించిన రైతులకు రెండు, మూడు

గతం కన్నా మారిన పరిస్థితి...

రోజులలో డబ్బులు అందించేలా చర్యలు తీసుకుంది. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తుండడం విశేషం. గతంలో దళారి వ్యాపారులకు ధాన్యం విక్రయించి సకాలంలో డబ్బులు అందక పండగ వేళ కూడా అప్పుల కోసం తిరిగిన సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వం ఈ ఏడాది అటువంటి కష్టాలను దూరం చేసి, పండించిన పంటను అమ్ముకున్న వెంటనే డబ్బులు చెల్లిస్తుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చంద్రన్న బాట బకాయిలు చెల్లించండి

» పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అప్పలనాయుడు

దాసన్నపేట, జనవరి4: చంద్రన్నబాట బకాయిలు వెంటనే చెల్లించాలని పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. గురువారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సర్పంచ్‌లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్నబాటలో సీసీ, గ్రావెల్ రోడ్లు, కాలువల నిర్మాణం పూర్తయినా బిల్లులు చెల్లించకపోవడంతో సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విజయనగరం డివిజన్‌లో రూ.824.16 లక్షలు, పార్వతీపురం డివిజన్‌లో రూ.9కోట్లు వరకు పంచాయతీ ఇంజినీరింగ్ అధికారులు చెల్లించాల్సివుందన్నారు. మూడేళ్లనుంచి బిల్లులు రాకపోవడంతో సర్పంచ్‌లు అప్పుల పాలవుతున్నారని చెప్పారు. ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై సర్పంచ్‌లతో కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. సమావేశంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, చాంబర్ కార్యదర్శి గేదెల రాజారావు, సంఘం మండల అధ్యక్షుడు కె.వెంకటరమణ, సర్పంచ్‌లు కొండపల్లి భాస్కరరావు, కె.శివరామచంద్రరావు, కె.శ్రీరాములు, ఐ.కృష్ణ, మజ్జి రామునాయుడు, ఎం.ఈశ్వరరావు, చెల్లూరు అప్పలనాయుడు, పి.ఎల్.వి.సూర్యనారాయుడులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయండి

» గత హామీలు విస్మరించిన ముఖ్యమంత్రి
» వైసీపీ జిల్లా సమన్వయకర్త చిన్న శ్రీను

దాసన్నపేట, జనవరి4: ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బొబ్బిలి జన్మభూమి కార్యక్రమంలో తెలియజేయాలని వైసీపీ జిల్లా వ్యవహారాల సమన్వయకర్త చిన్న శ్రీను డిమాండ్ చేశారు. జన్మభూమి పేరుతో మరోసారి జిల్లా ప్రజలను మోసగించేందుకే ముఖ్యమంత్రి పర్యటిస్తున్నారని విమర్శించారు. గురువారం సత్యాకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో గుర్లలో జరిగిన జన్మభూమిలో చంద్రబాబు పాల్గొని గుర్లలో 30పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని, జూనియర్ కాలేజీని డిగ్రీ కళాశాలగా మారుస్తామని ప్రకటించిన హామీ నేటికీ అమలుకాలేదన్నారు. మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు బొబ్బిలి నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. బొబ్బిలి ప్రాంత రైతులకు 12400 ఎకరాలకు సాగునీరు ఇస్తామని చెప్పి 2017 జనవరిలో ప్రభుత్వం జీవో విడుదల చేసిందని, ఏడాది కావస్తున్నా అమ లు చేయలేదని తెలిపారు. సమావేశంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ చనుమళ్ల వెంకటరమణ, డైరెక్టర్ అంబళ్ల శ్రీరాములు నాయుడు, పార్టీ జిల్లా నాయకులు పిళ్లా విజయ్‌కుమార్, బొబ్బిలి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పోలా అజయ్, యువ జన విభాగం నాయకుడు అవనాపు విక్రమ్, ఏఎంసీ మాజీ చైర్మన్ గుడివాడ రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న వైసీపీ నేత చిన్న శ్రీను, తదితరులు

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. 'PSB Manthan' is relating to which of the following?
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc.
c) Sea Churning
d) Doubts clarification
e) None of these

2. Who are advised to strengthen 'cluster based lending'?
a) insurance companies
b) Banks
c) mutual funds
d) NBFCs
e) None of these

3. Which is called as (Pure) commodity money economy?
a) where money consists of gold or silver or oxen
b) Paper Notes
c) Promissory Notes
d) Shares
e) Debentures

4. 'Credit-money economy' consists which of the following?
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b)
d) Currency Notes
e) None of these

5. Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. What is the mandatory information required to make an RTGS & NEFT payment?
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch
e) All the above

7. What is Merchant Payment Limit (MPL)?
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account.
c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. Who are the whole-time members In SEBI?
a) MadhabiPuriBuch
b) G.Mahalingam
c) Sanjeev Kaushik
d) All the above
e) None of these

9. What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?
a) BOI : Rs.2,257 Cr
b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?
a) 9%
b) 5%
c) 4%
d) 3%
e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores
c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores
e) None of these

13. Which of the following are called as paper - based instruments?
a) Cheque
b) Draft
c) Both (a) and (b)
d)Share certificates
e) None of these

14. In India, the payment and settlement systems are regulated by which act?
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934
d) ID Act
e) None of these

15. Pre-paid payment instruments can be issued in which form?
a) Smart card
b) Magnetic stripe card
c) internet accounts
d) internet wallets
e) All the above

16. In the government securities market, which are introduced?
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above
e) None of these

17. Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA
d) SEBI
e) None of these

18. Which of the following are credit information companies?
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd.
e) All the above

19. What is 'Credit Score'?
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b)
d) Loan limit
e) None of these

20. When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?
a) 2000
b) 2002
c) 1999
d) 2006
e) None of these

21. 'Acquisition' of a company is also called as what?
a) merger
b) take over of a company
c) amalgamation
d) strategic alliance
e) None of these

22. How many types of mergers (of companies) are there?
a) horizontal mergers
b) vertical mergers
c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. Tier- I capital of a bank consists which of the following?
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital
d) All the above
e) None of these

24. How may pillars are there in the 'Basel II based Framework '?
a) 4
b) 2
c) 3
d) 1
e) None of these

25. Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?
a) WB
b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF
d) ADB
e) OECD

26. What are the aims / objectives of the Basel III?
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. Tier - 2 capital includes which of the following?
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. 'Subordinated term debt' includes which of the following?
a) conventional
b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above
e) None of these

29. 'Guarantees' can be broadly classified into how manytypes?
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. A mutual fund is set up in the form of _______ .
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership
e) None of these

31. Apart from its sponsors, a mutual fund will have which of the following?
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above
e) None of these

32. What is the main function of an Asset Management Company (AMC)?
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above
e) None of these

33. NAV is required to be disclosed by the mutual fund on which basis?
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years
e) None of these

34. The aim of 'balanced funds' is to provide _______
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income
e) None of these

35. How many 'bancassurance models' are there?
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్‌సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
1) ల్యాటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టెట్ / డిఎస్సీ

ప్రత్యేకం



4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
1) పోస్టర్ 2) డయేరియా
3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధృవాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
1) యుణికా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్చిక ప్రశ్నలు

31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) -------------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి------
4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
1) సాకెట్ 2) జాక్సన్
3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ

40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

చెంబుకు శవ యాత్ర

బీజే పురం (జియ్యమ్మవలస), జనవరి 4: బహిరంగ మల మూత్ర విసర్జన చేయడంపై కలిగిన నష్టాలను నినదిస్తూ బీజే పురం విద్యార్థులు, హెచ్ఎం జగన్నాథ రథో ఆధ్వర్యంలో శవ యాత్ర నిర్వహించారు. చెంబును విడనాడి మహిళల ఆత్మ గౌరవం కాపాడండని, బహిరంగ మల మూత్ర విసర్జన విడనాడాలని నినాదాలు చేశారు. తరువాత చెంబును పాడెతో సహా దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.


శవ యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

పార్టీ బలోపేతానికి చర్యలు

ఉద్దవోలు (గరుగుబిల్లి), జనవరి 4: భారతీయ జనతా పార్టీ బలోపేతానికి చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర బీజేపీ కిసాన్ మోర్చా కార్యదర్శి లంక సాంబశివరావు అన్నారు. గురువారం ఉద్దవోలులో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను ప్రజలకు తెలియపర్చేలా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. 5 నుంచి 6 పోలింగ్ కేంద్రాలను ఒక శక్తి కేంద్రంగా గుర్తించనున్నట్టు చెప్పారు. దీనికి సంబంధించి శనివారం కురుపాంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆగూరు వైకుంఠరావు, మండల పార్టీ అధ్యక్షుడు వావిలాపల్లి రామ్‌ప్రసాద్ ఉన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న దృశ్య

ఈ ఏకరూప దుస్తులు మా కొద్దు

▸▸ ఉపాధ్యాయుల ముఖానకొడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ▸▸ ఒక్కటి కూడా సరిగాలేదు

కురుపాం రూరల్, జనవరి 4: ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి కుట్టించిన ఏకరూప దుస్తులు అత్యంత నాణ్యత లోపంగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు రెండేసి జతలు ఇచ్చారు. కురుపాం మండలంలోని అన్ని యాజమాన్యాల కింద 165 పాఠశాలల్లో 5,564 మంది బాల బాలికలు చదువుతున్నారు. వీరికి ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున వారం క్రితం మండల కేంద్రానికి చేరాయి. అయితే వీటిని తీసుకోవడానికి ఏ ఒక్క విద్యార్థీ ముందుకు రావడం లేదు. వీటిని తీసుకున్న విద్యార్థులు సైతం అవి వాడకానికి పనికిరాక మూల పడేశారు. తరగతుల బట్టి దుస్తులు సరఫరా చేసినప్పటికీ అవి ఏదోఒక లోపంతో ఉన్నాయి. ఒకటో తరగతి పిలల్లకు సైతం వారికి కేటాయించిన దుస్తులు సరిపోవడం లేదు. కుట్లు ఊడిపోయి, గుండీలు, కాజాలు సరిగ్గా కుదరక వస్త్రాలు ఇరుకుగా, ఎత్తు పల్లాలుగా ఉన్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలకు వచ్చి వీటిని ఉపాధ్యాయులు ముఖాన కొడుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయి 6 నెలలు పూర్తయిన తరువాత సరఫరా చేసిన వస్త్రాలు, దానికి తోడు నాణ్యత లోపాలతో ఓ ఒక్క విద్యార్థి సంతోషంగా లేదు. కేవలం పర్యవేక్షణ లోపం కాసుల కక్కుర్తే ఈ దుస్థితికి కారణం అని విద్యార్థులు వారి తల్లిదండ్రులు బాహాటంగా విమర్శిస్తున్నారు.


చాలీచాలని దుస్తులతో బాల బాలికలు

దారుణంగా ఉన్నాయి



మా పేదరికాన్ని ప్రభుత్వం అపహాస్యం చేసింది. అప్పు చేసైనా ఏకరూప దుస్తులు కుట్టించుకుంటాం. ప్రభుత్వం ఇచ్చిన వస్త్రాలు వేసుకోవడానికి పనికి రావు. పనికిరానికి ఉచితంగా పంచినా ప్రతిఫలం ఏముంది.

గౌడు మీరా, విద్యార్థిని తల్లి

సరిపోవడం లేదు



ఉపాధ్యాయులు పంచిన వస్త్రాలు వేసు కోవటానికి ఇబ్బందిగా ఉన్నాయి. పలుచ గా ఉండటమే కాకుండా గుండీలు ఎగు దుగిదుడుగా ఉన్నాయి. బట్ట చాలకపోవడంతో ఒళ్లంతా కనిపిస్తోంది. బట్టలు వేసుకుంటే ఏడువు వస్తుంది.

గౌడు గీత . 5వ తరగతి బాలిక

నీ దిక్కున్న చోట చెప్పుకో..?

▸▸ జన్మభూమిలో పింఛను అడిగిన వితంతువుపై సర్పంచ్ చిందులు

ఇటిక (జియ్యమ్మవలస), జనవరి 4 : పింఛను నీకు రానివ్వను.. వచ్చినా నేను ఇవ్వనివ్వను.. నీ దిక్కున్న చోట చెప్పుకో.. నాకెవ్వరూ ఏమీ చేయలేరు.. గెటౌట్ అంటూ పింఛనుకై వచ్చిన ఓ వితంతువుపై ఇటిక పంచాయతీ సర్పంచ్, షాడో సర్పంచ్ చిందులేశారు. వివరాల్లోకి వెళితే .. గ్రామానికి చెందిన చందక సరస్వతమ్మ భర్త చనిపోయిన 40 ఏళ్ల అయ్యింది. ఈమెను ఒక అంధుడు ఆదుకుంటుండేవాడు. ఆయన ఇటీవల చనిపోయాడు. పింఛనరు కోసం చాలా సార్లు దరఖాస్తు చేసుకున్నా ప్రభుత్వం కరుణించ లేదు. తీరా గతేడాది పింఛను వస్తే కావాలనే గ్రామ సర్పంచ్ వారాడ పెంటన్నాయుడు, షాడో సర్పంచ్ వారాడ ముసలినాయుడు రద్దు చేయించారని ఎంపీపీ దత్తి కామేశ్వరి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన వీరిరువురు వితంతువుపై విరుచుకుపడటం విశేషం. గ్రామంలో చాలా మంది అర్హులు ఉన్నా కేవలం తన వర్గం వారికి మాత్రంఏ అవకాశం కల్పిస్తున్నారని బహిరంగంగానే సర్పంచ్‌పై విమర్శిస్తున్నారు. వీధిలో కాలువ నిర్మాణం చేయాలని కోరిన మరో మహిళపై ఇలాగే దురుసుగా వ్యవహరించడం కొసమెరుపు. దీనికి అధికారులు, ప్రజాప్రతినిధులు నివ్వెర పోయారు. తరువాత అక్కడి నుంచి అందరూ వెళ్లిపోయారు.


వితంతువును హెచ్చరిస్తున్న సర్పంచ్ పెంటంనాయుడు

కనీస నిబంధనలు పాటించరా..?

▸▸ ఉద్యోగుల తీరుపై ఆగ్రహం

జియ్యమ్మవలస, జనవరి 4 : ఓడీఎఫ్‌పై ఉద్యోగుల తీరును నిరసిస్తూ సర్పంచ్ ముదిలి పెద్దినాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో జన్మభూమి కార్యక్రమం ఎంపీడీవో ఎస్‌డీ శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో కొందరికి ఐఎస్ఎల్ మంజూరు కాకుండా పోవడం విషయంలో పంచాయతీ కార్యదర్శి పల్ల ప్రవీణ్, క్షేత్ర సహాయకుడు ఆనంద్, గ్రామ ప్రత్యేకాధికారి పోల జయరాం మధ్య సమన్వం లేకపోవడంతో ఎంపీపీ దత్తి కా మేశ్వరి, జడ్పీటీసీ సభ్యురాలు డొంకాడ మంగమ్మ, ఎంపీడీవో శ్యామ్ సుందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు గెడ్డతి రువాడ పంచాయతీలో తహసీల్దార్ కేవీఎస్ భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమిలో అధికారులను నిలదీశారు. గ్రామంలో ఏ సమ స్యలూ పరిష్కారం కాలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో దత్తి లక్ష్మణరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, మండల ప్రత్యేకాధికారి సాల్మాన్‌రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీఎఫ్‌పై ర్యాలీలు నిర్వహించారు.


కేటీ వాడలో అధికారులను నిలదీస్తున్న సర్పంచ్ పెద్దినాయుడు

పదమాయవలస, చాకరాపల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం

బలిజిపేట, జనవరి 4: పదమాయవలస, చాకరాపల్లి గ్రామాల్లో గురువారం జాతీయ సేవాపథకం ప్రత్యేక సేవా శిబిరాన్ని బలిజిపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.మురళీధర్‌రావు ప్రారంభించారు. గురువారం నుంచి పదో తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహస్తున్నట్టు తెలిపారు. పదమాయవలసలో ఒకటో యూనిట్ ప్రోగ్రాం అధికారి గోపీకృష్ణ, చాకరాపల్లిలో రెండో యూనిట్ పీవో టి.ప్రకాశం, ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.

మూతబడ్డ పశు వైద్యం

కొమరాడ, జనవరి 4: మండలంలో జన్మ భూమి కార్యక్రమానికి పశు వైద్య సిబ్బంది వెళిపో తుండడంతో పశువైద్య శాలలు మూతపడుతు న్నాయి. గ్రామసభల స మీపంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. దీనితో పశు వైద్య కేంద్రానికి వచ్చే వారికి చేదు అనుభవం ఎదురవుతుంది. కేంద్రం తలుపులు వేసి ఉండటం, వైద్యం కోసం ఎదురు చూసి వెనుదిరగక తప్పడం లేదు.కేంద్రంలో కనీస సమాచారం చెప్పడానికి కూడా ఎవరూ ఉండడం లేదు.


మూతపడిన కేంద్రం

8న క్రీడా పోటీలు

గరుగుబిల్లి, జనవరి 4 : తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 8న క్రీడల పోటీలు నిర్వహించనున్నట్టు ఎంఈవో ఎన్.నాగభూషణరావు తెలిపారు జన్మభూమిలో భాగంగా కేరమ్, వాలీ బాల్ తదితర పోటీలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఆసక్తి గల వారు పేర్లను మండల తహసీల్దార్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు.వివరాలకు 9866218276 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

గిరిజన రైతులకు విత్తనాలు

గుమ్మలక్ష్మీపురం, జనవరి 4 : గిరిజన రైతులకు రాయితీపై వేరుశనగ విత్తనాలు అందిస్తున్నట్టు వ్యవసాయాధికారి శంకరరావు తెలిపారు. 40 కిలోల విత్తనాల బస్తా వెయ్యి రూపాయలు చొప్పున అందిస్తున్నామన్నారు. ఆసక్తి గల రైతులు పట్టాదార్ పాస్ పుస్తకాలతో సంప్రదించాలని కోరారు. నీటి సౌకర్యం ఉన్న భూముల్లో రబీ ఆరుతడి పంటలు వేయడానికి గిరిజన రైతులు ముందుకు రావాలని కోరారు.

ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీ

ఎమ్మార్ నగరం (పార్వతీపురం), జనవరి 4 : ఎమ్మార్ నగరంలో మరుగుదొడ్ల ఆవశ్యకతపై ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పీవో డి.తవిటి నాయుడు, జూనియర్ కళాశాల లెక్చరర్ టి.రవి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతినాయుడు, ఆత్మ కమిటీ చైర్మన్ వంగపండు త్రినాధనాయుడు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పాఠశాలకు రూ. 2 లక్షల విలువైన కంప్యూటర్లు విరాళం

పార్వతీపురం, జనవరి 4: చినబొండపల్లికి చెందిన గండి ఉపేంద్రరావు పాఠశాలకు రూ. 2 లక్షలు విలువైన కంప్యూటర్లను విరాళంగా అందించారు. గురువారం ఉపేంద్రరావు తండ్రి గండి చిన్నంనాయుడు జన్మభూమిలో మాట్లాడుతూ కుమారుడు అమెకారిలో స్థిరపడ్డాడని, జన్మభూమిపై ప్రేమతో కంప్యూటర్లు విరాళంగా అందించారని చెప్పారు.

సంక్షిప్తం


హెచ్ఎన్‌టీసీలో పద్మ వ్యూహం

హెచ్ఎన్‌టీసీ పనుల పరిశీలన

ఎస్కే పాడు (గుమ్మలక్ష్మీపురం), జనవరి 4 : ఎస్కే పాడులో హెచ్ఎన్‌టీసీ పనులను పార్వతీపురం గిరిజన సంక్షేమశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కేఎస్‌వీ కుమార్ గురువారం పరిశీలించారు. రూ. 25 లక్షల వ్యయంతో పనులు చేస్తున్నారు. హెచ్ఎన్‌టీసీని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డాక్టర్ లక్ష్మీశ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. ఇక్కడ యోగా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారన్నారు. వివిధ రకాల పండ్ల, పూల మొక్కలు పెంపకాన్ని చేపడుతున్నారన్నారు. ఈయన వెంట డీఈ మోహనరావు ఉన్నారు.


మాట్లాడుతున్న నోడల్ అధికారి

జన్మభూమిలో సమస్యలపై దృష్టి

ఉద్దవోలు (గరుగుబిల్లి), జనవరి 4: గ్రామాల్లోని ప్రజల సమస్యలు పరిష్కారానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్టు నోడల్ అధికారి బి.పాండురంగ అన్నారు. గురువారం ఉద్దవోలు గ్రామసభలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి.ఉషాసరస్వతి, వైస్ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయరావు, ఎంపీడీవో జి.పార్వతి, సర్పంచ్ అప్పల నరసమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు బి.భూలక్ష్మి పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

రావివలస (గరుగుబిల్లి), జనవరి 4 : పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రతి దృష్టి సారించాలని రావివలస సర్పంచ్ ఎం.బలరాంనాయుడు అన్నారు. గురువారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై వ్యర్థాలు వేయకూడదన్నారు. పరిశుభ్రతపై విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సీహెచ్ దామోదరనాయుడు ఉన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 6, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మాటిచ్చారు...మరచిపోయారా?

లభిస్తుంది.

తోటపల్లి.. రైతుల కల్పవల్లి

చంద్ర బాబు ప్రభుత్వం వచ్చిన తరువాత తోటపల్లి సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేయగలిగారు. చివరి దశ పనులు మినహాయిస్తే అన్నీ పూర్తి కావస్తున్నాయి. రెండు జిల్లాల్లోని లక్ష ఎకరాలకు వచ్చే ఖరీఫ్ నాటికి సాగునీరు అందించనున్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలోని పాత ఆయకట్టు 64వేల ఎకరాలే కాకుండా కొత్త ఆయకట్టులో లక్ష ఎకరాలు సాగులోకి తీసుకు రానున్నారు. ఇప్పటికే 70వేల ఎకరాలకు మించి గత ఖరీఫ్‌లో సాగునీటిని అందించగలిగారు. పిల్లల కాల్వల ద్వారా లక్ష ఎకరాలకు వచ్చేఏడాదికి విస్తరించనున్నారు. అయితే పాత ఆనకట్ట పరిధిలోని 110 ఏళ్లనాటి పాత కాల్వలను ఆధునీకరించాల్సి ఉంది. ఆదిశగా ముఖ్య మంత్రి కృషి చేయాల్సి ఉంది.

ఆశల పల్లకిలో భోగాపురం

భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం కొంత ఆశలు రేపుతోంది. రెండు వేల ఎకరాలకు పైబడి భూసేకరణ చేయగలిగారు. 150 ఎకరాల వద్ద ఈ పనులకు అడ్డంకులు కలుగుతున్నాయి. దీనిని అధగమించగలిగితే విమానాశ్రయ పనులకు ఢోకాలేదు. భూసేకరణ సమస్యను దాటలేకపోతున్నారు. కోర్టు కేసుల పరుతో నాన్చుతున్నారు. త్వరలో శంకు స్థాపన చేస్తారని ఆశిద్దాం.

పారిశ్రామిక అభివృద్ధిలో కుంటినడక

జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినా ఇది అనుకున్న స్థాయిలో అమలు కాలేదు. కొత్తవలస ప్రాంతంలో పతంజలి ఉత్పత్తుల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారని భూమి కేటాయించారు. అంతకు తప్పితే పరిశ్రమల అభివృద్ధి అన్నది కన్పించడం లేదు. కొమరాడ మండలం కోటిపాం వద్ద 2400 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని రూ.1200 కోట్లతో ఏర్పాటు చేస్తామని చెప్పారు. 600 ఎకరాలు అందించారు. నేటికీ ఎటువంటి కర్మాగారాన్ని నిర్మించలేదు. భూ సేకరణ జరిగి పదేళ్లు కావస్తున్నా ఏ నిర్మాణాలు లేవు.

చిన్న సాగునీటి పనులూ అంతే..

పార్వతీపురం డివిజన్‌లోని జంఝావతి, అడారుగెడ్డ, వనకాబడి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నేటికీ పరిష్కారం కాలేదు. ఒడిశాతో వివాదాన్ని పరిష్కరించేందుకు చొరవ చూపకపోవటంతో కోట్లాది రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన జంఝావతి ప్రధాన మట్టికట్ట, స్పిల్‌వే రెగ్యులేటర్ వృథాగా మిగిలాయి. స్పిల్‌వే గేట్లు నిర్వాహణ లేక తుప్పుపడుతున్నాయి. వనకాబడి గెడ్డ పూర్తి చేసేందుకు అవకాశం ఉన్నా దీనిపై ఒత్తిడి తెచ్చే నాథుడు కరువయ్యాడు. మట్టికట్ట పనులు పూర్తి కావటంతో నిర్వాసిత గ్రామం బట్టిమొగవలస గెడ్డ పొంగి ప్రవహించినపుడు ముంపునకు గురవుతున్నది. పరిష్కారానికి చర్యలు లేవు.

● 2016లో జన చైతన్య యాత్రల్లో భాగంగా ఎస్.కోట నియోజకవర్గంలో సీఎం పర్యటించారు. ఈ సందర్భంలో ఎల్.కోట మండలంలో జరిగిన కార్యక్రమంలో గిరిజన విశ్వవిద్యాలయం గురించి ప్రస్తావించారు. త్వరగా పూర్తిచేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నేటికీ నెరవేరలేదు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లు ఉన్నాయి. పుణ్యగిరిని అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పర్చి ఈ ప్రాంత వాసులకు ఆహ్లాదాన్ని కల్పిస్తామని చెప్పారు. నెరవేరలేదు.

● 2016 మే 5న నీరు-చెట్టు కార్యక్రమంలో ముఖ్యమంత్రి సింగవరంలో పాల్గొన్నారు. ఆ సమయంలో మాట్లాడుతూ చంపావతి నదిపై కోట్లాది రూపాయల వ్యయంతో ఎత్తిపోతల పతకానికి ముఖ్య మంత్రి హామీ ఇచ్చారు కాని నెరవేరలేదు.

● గతేడాది సెప్టెంబరు 6న చీపురుపల్లి వచ్చి తోటపల్లి కాల్వకు జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. 25వేల బోర్లు, సోలార్ పంపుసెట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. తోటపల్లి కాల్వల అనుసంధానం సందర్భంగా ఇచ్చిన హామీలూ నెరవేరలేదు.

● నదుల అనుసంధాన మేదీ?

జిల్లాలోని నదులను అను సంధానించడం ద్వారా రైతులకు సస్య శ్యామలంగా సాగునీటిని అందించాలని భావించారు. అనుసంధాన పనులు ఇప్పటికీ నోచుకోవటం లేదు. ప్రతి పాదనల దశ నుంచి మంజూరు స్థాయికి చేరటం లేదు. నాగావళి, సువర్ణముఖీ, వేగావతి, చంపావతి నదులను అనసంధానించాలన్నది ప్రతిపాదన. అలాగే వంశధార, నాగావళి నది అనుసంధానం మరో ప్రణాళిక కాని ఏదీప్రారంభం కాలేదు. ఇలా ముఖ్య మంత్రి జల్లాకు వచ్చిన సందర్భాల్లో ఇచ్చిన హామీల్లో అనేకం పరిష్కారానికి నోచుకోవటం లేదు. ఈ సారైనా జిల్లా ప్రజల సమస్యలను గర్తించి పరిష్కారం చూపుతారన్న ఆశతో ప్రజలున్నారు. ముఖ్యంగా బొబ్బిలి ప్రాంతానికి వస్తున్న కారణంగా స్థానికంగా ఉన్న వివిధ ప్రాజెక్టుల సమస్యలు.. వెంగళరాయసాగర్ అదనపు ఆయకట్టు.. సాగునీటి కాల్వల ఆధునీకరణ వంటి సమస్యలకు పరిష్కారం కోసం కృషి చేయాల్సి ఉంది.

సీఎం పర్యటన ఇలా..

వద్ద చేరుకుంటారు. ముందుగా వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలిస్తారు. అనంతరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కబడ్డీ, తప్పెటగుళ్ళ, కోలాటం ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను పరిశీలించి ప్రధాన వేదిక వద్దకు మధ్యాహ్నం 2.30 గంటలకు చేరుకుంటారు. ఇక్కడ విద్యార్థులతో ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారు. అదే సమయంలో కొంతమంది లబ్ధిదారులకు పింఛన్‌లు, రుణ మంజూరు పత్రాలు చంద్రన్న బీమా సాయం వంటివి పంపిణీ చేస్తారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ గ్రోత్‌సెంటర్ నుంచి ఐటీఐ కాలనీ, ఫ్లై-ఓవర్ మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ పక్కన ఉన్న బైపాస్ మీదుగా సభావేదిక రాజాకళాశాలకు చేరుకుంటుంది. గ్రోత్‌సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను అధికారులు గురువారం పరిశీలించారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ఏర్పాటు.. ఇబ్బంది లేకుండా జనం కూర్చొనేందుకు తీసుకున్న చర్యలు.. సభా ప్రాంగణం తీర్చిదిద్దుతున్న విధానం తదితర వివరాలపై చర్చించారు. మ్యాప్‌ను పరిశీలించి అధికారులకు సూచనలు, సలహాలు అందించారు. వారి వెంట కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ పాలరాజ్‌తో పాటు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వాతీరాణి, ఎమ్మెల్యేలు మీసాల గీత, బొబ్బిలి చిరంజీవులు, కొండపల్లి అప్పలనాయుడు, కోళ్ల లలితకుమారి, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ సమీక్ష

బొబ్బిలి రూరల్: ముఖ్యమంత్రి చంద్రబాబు బొబ్బిలి పర్యటనకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ అధికారులకు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన గురువారం జిల్లా ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. శాఖల వారీగా అధికారులకు దిశను నిర్దేశించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను జిల్లా ఎస్పీ పాలరాజ్ అధికారులకు వివరించారు. ఎటువంటి సమస్య తలెత్తినా తమకు ఫోన్ చేయాలని తెలిపారు. సమావేశంలో ఐటీడీఏ పీవో లక్ష్మిశా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భారీ బందోబస్తు

12మంది డీఎస్పిలు , 22 మంది సీఐలు, 63మంది ఎస్ఐలు, సిబ్బంది నియామకం

విజయనగరం(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు బొబ్బిలిలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో అధికారులు పకడ్బందీ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఎస్‌సీ పాలరాజు గురువారమంతా బొబ్బిలిలోనే ఉంటూ ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించారు. మూడు రోజుల నుంచి బొబ్బిలి, పట్టణానికి వచ్చే దారులను బొబ్బిలి డీఎస్‌సీ సౌమ్యలత, స్పెషల్ బ్రాంచి పోలీసులతో పరిశీలించి తమ ఆధీనంలోకి తీసుకు న్నారు. రాయగడ, పార్వతీపురం, ఇతర ఏజెన్సీ ప్రాంతాల నుంచి బొబ్బిలి పట్టణానికి వచ్చే మార్గాలను బాంబుస్క్వాడ్, బాంబ్ డిస్పో జల్, పోలీస్ జాగిలాలు పరిశీలించాయి.

పట్టణానికి వచ్చే అన్ని రహదారుల్లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి వాహన తనిఖీలు చేపట్టారు. 12మంది డీఎస్పిలు , 22 మంది సీఐలు, 63మంది ఎస్ఐలు, సిబ్బందిని నియమించారు. ముఖ్య మంత్రి దిగే హెలీప్యాడ్ వద్దకు కూడా ముఖ్యమైన, అనుమతి పొందిన నేతలనే పంపనున్నట్లు తెలిసింది. బొబ్బిలి కోట చుట్టూ సుమారు 100మంది పోలీసులతో నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. కోట, సభాస్థలి వద్ద భారీ బారికేడ్లు ఏర్పాటు చేశారు.

ట్రాఫిక్ ఆంక్షలు ఇలా..

శుక్రవారం బొబ్బిలిలో సీఎం పర్యటన సందర్భంగా పట్టణానికి వచ్చే రహదారుల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ముందు గానే ఆంక్షలు విధించారు. బస్‌లు, కార్లు, లారీలు ట్రాక్టర్లలో వచ్చే కార్యకర్తలు, ప్రజలు అభిమానుల వాహనాలను సభాస్థలికి కిలో మీటర్ దూరంలో పార్కింగ్ స్థలాలు కేటాయించారు. నాలుగు పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాల్లో సంచరిస్తాయి.


బందోబస్తులో సాంకేతికత

సీఎం పర్యటనలో భాగంగా ఎస్‌పీ పాలరాజు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వినియోగిస్తున్నారు. రెండు డ్రోన్ కెమెరాలు, సుమారు 50 పోలీస్ వీడియో కెమెరాలు, మెన్ కెమెరాలు, ఫోటో కెమె రాలు వినియోగిస్తున్నట్లు తెలిసింది. ఇవన్నీ కూడా కమాండ్ కంట్రోల్‌రూంకు అనుసంధానం చేస్తారు. పాత నేరస్థులపై నిఘా కోసం సీపీఎస్, పికప్ పార్టీలను ప్రత్యేకంగా మఫ్తీలో ఏర్పాటు చేశారు.

కస్తూర్బాపై మూడో కన్ను

(మొదటిపేజీ తరువాయి)

నిరంతరం రాజధాని నుంచే పర్యవేక్షించాలని భావించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తోంది. ఎప్పటికప్పుడు బోధకులకు సూచనలు, సలహాలు ఇచ్చేందుకు కూడా కెమెరాలు దోహదం చేసేలా ఏర్పాట్లు చేస్తోంది. కొన్ని పాఠశాలలకు ఇప్పటికే పరికరాలు చేరాయి. కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. విద్యాలయాల్లో ప్రధాన ద్వారం ముందు, 6, 10 తరగతి గదులు, భోజన గది, స్టాక్ రూంలో కలిపి మొత్తం ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేస్తూ ఉంటాయి. వాటి లింకును సర్వర్‌కు కలపనున్నారు. సర్వర్ ద్వారా విద్యాలయంలో ఏం జరుగుతందో రాష్ట్ర రాజధాని నుంచే అధికారులు పరిశీలిస్తారు. పాఠశాల సిబ్బందితో, విద్యార్థులతో రాష్ట్ర అధికారులు నేరుగా వీడియో కాన్ఫరెన్సు, మా ట్లాడే అవకాశం ఉంది. ముఖ్యంగా కేజీబీవీ పాఠశాల లకు ఎవరెవరు రాకపోకలు సాగిస్తున్నారు? ఏఏ సమయాల్లో ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారు? రాత్రి సమయాల్లో విద్యార్థులు ఏవిధంగా చదువుతు న్నారు? భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా? లేదా? విద్యార్థులు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటు న్నారా? ఇంకా ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా అనే క విషయాలపై నేరుగా పరిశీలించేందుకు వీలుంటుం ది. కేజీబీవీల్లో సీసీ కెమోరాలు ఏర్పాటు చేయడంతో ఈ పాఠశాలలు అన్ని విధాలా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. జిల్లాలో 33 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు ఉన్నాయి. అన్నింటికీ సీసీ కెమెరాలు అంచెలంచెలుగా సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం 10 విద్యాయలయాలకు సీసీ కెమెరాలు, కేబుల్, రిసీవర్, తదితర పరికరాలను ప్రత్యేక అధికారులకు అప్పజెప్పారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనుండడంతో ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.



చికెన్ ధరలు

	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	98	87
స్కిన్	166	143
స్కిన్‌లెస్	176	168

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వే ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వే(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయుస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వే తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్






చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.

సామెత

అందరికీ
శకునం చెప్పే
బల్లి తాను
పోయి కుడితిలో
పడ్డట్టు!

జవాబులు


జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి





హోరాహోరీ..!



బ్యాటింగ్ చేస్తున్న ఆంధ్రా క్రీడాకారుడు

విజయనగరం స్పోర్ట్సు, జనవరి 4: చింతపల్లిలోని డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్సు కాంప్లెక్స్‌లో జరుగుతున్న ఆంధ్రా - గుజరాత్ మ్యాచ్ హోరాహోరీగా సాగుతుంది. గురువారం ఉదయం ప్రారంభించిన రెండో ఇన్నింగ్స్‌లో ఆంధ్రా జట్టు 65.5 ఓవర్లలో 179 పరుగులు చేసి, ఆలౌట్ అయ్యింది. ఆంధ్రా బ్యాట్స్‌మెన్ వంశీకృష్ణ 115 బంతుల్లో 67 పరుగులు చేశాడు. గుజరాత్ మొదటి ఇన్నింగ్స్‌లో 143.3 ఓవర్లలో 318 పరుగులు చేసి, ఆలౌట్ అయింది. ఇక రెండో ఇన్నింగ్స్ ప్రారంభించాల్సి ఉంది. శుక్రవారం యధావిధిగా మ్యాచ్ కొనసాగుతుందని ఏసీఏ డాక్టర్ పీవీజీ రాజు అధికారి జె.త్రినాథరెడ్డి తెలిపారు.





అవుట్ అపీల్ చేస్తున్న ఆంధ్రా ఆటగాళ్లు

పాదయాత్ర ముగిసేలోగా వైసీపీ ఖాళీ

▸▸ మంత్రి గంటా శ్రీనివాసరావు

బొబ్బిలి, జనవరి 4: రాష్ట్రంలో వైసీపీ అధ్యక్షుడు జగన్ చేపడుతున్న పాదయాత్రకు ప్రజల నుంచి స్పందన లేదని, ఆయన చేష్టల వల్ల పాదయాత్ర ముగిసేసరికి ఆ పార్టీ ఖాళీ అవుతుందని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం బొబ్బిలి రాజా కళాశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మంత్రి సుజయ కృష్ణ రంగారావుతో కలిసి మాట్లాడారు. జగన్ చిన్నపిల్లాడిలా వ్యవహరిస్తున్నారని, రాష్ట్రం పట్ల, రాజకీయాల పట్ల అవగాహన లేదన్నారు. పాదయాత్ర ముగిసేసరికి ఒకరిద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే జగన్ వెంట ఉంటారని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెయ్యి రూపాయలు పింఛను ఇస్తుంటే, దీన్ని జగన్ రూ.2 వేలు చేస్తామని చెబుతున్నారని, చంద్రబాబు రూ.2 వేలు చేస్తే రూ.3 వేలు చేస్తానని చెబుతూ చిన్నపిల్లాడిలా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రతిపక్షం అడ్డుపడుతుందని, వీరి చేష్టలను ప్రజలు గమనిసున్నారని తెలిపారు. కడప జన్మభూమి సభలో వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమంలో కండువా వేసుకుని, నానా గలాటా సృష్టించారని అన్నారు. జగన్ తీరు నచ్చకే మంత్రి సుజయకృష్ణ రంగారావు టీడీపీలో చేరారని చెప్పారు. మరికొద్ది రోజుల్లో వైసీపీ ఎమ్మెల్యేలు టీడీపీలో చేరనున్నట్టు మంత్రి గంటా తెలిపారు.



విలేఖరులతో మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

నేటి జన్మభూమిని బహిష్కరిస్తాం

గంట్యాడ, జనవరి 4: మండలంలోని పెనసాంలో శుక్రవారం నిర్వహించనున్న జన్మభూమి గ్రామ సభను బహిష్కరిస్తున్నట్లు సర్పంచ్ లెంక మోహనరావు, ఎంపీటీసీ సభ్యురాలు కె. అనసూర్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో ఇప్పటి వరకూ ఏ సమావేశమైనా పంచాయతీ కార్యాలయం వద్ద జరిగేది. ఈసారి జన్మభూమి సభ వేరేచోట నిర్వహిస్తామని అధికారులు షెడ్యూలు ఇచ్చారు. అందుకు నిరసనగా బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. ఎందుకు స్థలం మార్పుచేసారో? అర్థం కావడం లేదని అన్నారు. ఈ విషయం ఎంపీడీవో రమణమూర్తి వద్ద ప్రస్తావించిగా గ్రామస్థుల కోరిక, సౌలభ్యం కోసం స్థలం మార్పు చేసినట్లు పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్యే కేఏ నాయుడు
- కళాకారుల నాటక ప్రదర్శన ద్వారా పథకాలపై ప్రచారం





రాచకిండాంలో జన్మభూమిలోగో నమూనాలో విద్యార్థులు, చంద్రన్న సరుకులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, రాచకిండాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఏ నాయుడు

బొండపల్లి: జనవరి 4: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే కేఏ నాయుడు అన్నారు. గురువారం మండలంలోని ఒంపల్లి, కొండకిండాం, అగ్రహారం, రాచకిండాం గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. ఒంపల్లిలో సర్పంచ్ ఇల్లాపు కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమస్యల పరిష్కారానికి గ్రామాలకు అధికారులను పంపిస్తున్నారన్నారు. వారిసేవలను సద్వినియోగంచేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో చంద్రన్న బాట ద్వారా ప్రతీ గ్రామానికి సీసీ రోడ్లు వేసినట్లు చెప్పారు. సాగు, తాగునీటి కల్పిస్తున్నట్లు తెలిపారు. రాచకిండాం జడ్పీ హైస్కూల్ విద్యార్థుల జన్మభూమి మా ఊరు చిహ్నం ప్రత్యేక ఆదర్శంగా నిలిచింది. పశువైద్య శిబిరాన్ని తహశీల్దార్ డి బాపిరాజు, ఈవోపీఆర్డీ రవికుమార్ పరిశీలించారు. ఎంపీడీవో ఎం. ప్రకాశరావు, ఏఎంసీ చైర్మన్ బి నర్శింగవర్మ, జడ్పీటీసీ బాలాజీ, హెచ్‌డీటీ శ్రీనివాసనావు, ఏవో కె. ర వీంద్ర, ఎంఈవో సింహాచలం, ఏపీఎం పెంటంనాయుడు, ఏపీవో రవిబాబు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు మేరీవనిత, గాయత్రీదేవి, మాజీ ఎపీపీ బండారు కృష్ణమూర్తి, సర్పంచ్‌లు నక్కాన బంగారయ్య , ముంజేటి పార్వతి, గంద్రేటి రమణమ్మ, ఎంపీటీసీ ఆదినారాయణ, ఏఈలు అప్పలనాయుడు, జగన్నాథం, గ్రామ కార్యదర్శులు రామకృష్ణ, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి జన్మభూమి

కొనిస (గజపతినగరం రూరల్) జనవరి 4: ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి అన్నారు. గురువారం మండలంలోని కొనిస, సాలిపేట, కొత్తబగ్గాం, మద్రివలసల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించార. కొనిసలో ఆమె మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి ఈసభలనుపయోగించుకోవాలన్నారు. గ్రామంలో లక్ష్మి గణపతి డ్వాక్రా సభ్యులకు పసుపు, కుంకుమ డబ్బులు జమకాలేదని సంఘఅధ్యక్షురాలు మాదిరెడ్డి కృష్ణమ్మ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై జడ్పీటీసీ మక్కువశ్రీధర్ వెలుగు ఏపీఎంకు వెంటనే ఆందించాలని ఆదేశాలు జారీ చేశారు. సాలిపేటలో వైసీపీకి చెందిన గంట్యాడ పైడిపినాయుడుతో సహా పలువురు అధికారులను నిలదీశారు. పథకాలను జన్మభూమి కమిటీలు తమకు నచ్చిన వారికి అందజేసి, అర్హులను పక్కన బెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాజరగకుండా చూస్తామని అధికారుల హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో బి. ఈశ్వరరావు, తహసీల్దార్ బి. శేషగిరిరావు, ఎంఈవో ఎస్. విమలమ్మ, ఏపీవో కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

విజయనగరానికి చెందిన సహృదయనాటక సమాజం కళాకారులు విద్య , ఆరోగ్యం, మరుగుదొడ్ల నిర్మాణాలు , 108, 102,104 తదితర పథకాలు తీరును సభల్లో వివరించారు. ఈకార్యక్రమంలో కురుమెల్ల శంకరరావు, కొంద్రు కృష్ణారావు, కెల్ల పైడిరాజు, బి. సత్యవతి తదితర కళాకారులు పాల్గొన్నారు.

దత్తిరాజేరు, జనవరి 4: ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి అన్నారు. గురువారం తాడేందరవలస, కె.కృష్ణాపురం,చౌదంతివలస, కోమటిపల్లి గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు అనంతరం చంద్రన్న కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఈ పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రత్యేకాధికారి ఎం.వెంకటరావుతో కలిసి మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఎంపీడీవో కృష్ణవేణమ్మ, తహసీల్దార్ కల్పవల్లి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జన్మభూమి కమిటీ సభ్యులు, పలు శాఖాధికారులు పాల్గొన్నారు.




తాడేందరవలన లో సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు, పథకాలపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

బుడతనాపల్లిలో సర్పంచ్ వర్గం దూరం



బుడతనాపల్లిలో గ్రామ సభలో అధికారులు

బుడతనాపల్లి, గంట్యాడ: జనవరి 4:బుడతనాపల్లి గ్రామంలోని జరిగిన జన్మభూమి గ్రామ సభకు సర్పంచ్ బి.రాంబాబు, వైసీపీ నాయకులు దూరంగా ఉన్నారు. రేషన్‌కార్డులు, ఇళ్లు, పింఛన్లు అన్నీ జన్మభూమి కమిటీసభ్యులు చెప్పిన వారికే ఇచ్చి, తమకు ఎటువంటి ప్రాధాన్యం కల్పించలేదని ఆరోపించారు. అందుకే దూరంగా ఉన్నట్లు చెప్పారు. గత జన్మభూమి సభల్లో వినతులు ఇచ్చినా ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. గురువారం బుడతనాపల్లి, చినమానాపురం గ్రామాల్లో తహసీల్దార్ నీలకంఠరావు బృందం, ఆర్‌బి పురం, మోకాలుపాడుల్లో ఎంపీడీవో రమణమూర్తి బృందం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుడతనాపల్లిలో జడ్పీటీసీ కె.రమేష్‌కుమార్ మాట్లాడుతూ, తెలుగు దేశం హయాంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్రంలోని ఆర్థిక లోటు ఉన్నా అభివృద్ధి పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తు న్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామాలు ముగ్గులు , క్రీడా పోటీలు నిర్వహించారు. రేషన్‌కార్డులు, ఉపాధి హామీ జాబ్ కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు, విద్యారులకు ఉపకార వేతనాలకు జడ్పీటీసీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ జేఈలు సునీల్ రాజకుమార్, కృష్ణమూర్తి, ఎంఈవో విజయలక్ష్మి, వెలుగు ఏపీఎం శైలేష్, ఉపాధి ఏపీవో ఆదిలక్ష్మి, జగ్గాపురం సర్పంచ్ కొండపల్లి భాస్కర్ నాయుడు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతల ఆప్పారావు, అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఘనంగా పూలే జయంతి



సావిత్రిభాయి పూలేకు నివాళర్పిస్తున్న ఉపాధ్యాయులు

దత్తిరాజేరు: జనవరి 4: మండలంలో పెదమానాపురం జడ్పీ హైస్కూల్లో యూటీఎఫ్ జిల్లా మహిళా విభాగ కన్వీనర్ పి.రాధాభవాని ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయం త్యుత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం ఉమా మహేశ్వరశర్మతో కలిసి పూలే చిత్ర పటానికి పూలమాలలు అర్పించారు. ఆమె సేవలు కొనియాడారు. పూలేను పిల్లలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వలక్ష్మి, జి లక్ష్మి, ఇంద్రావతి, యూటీఎఫ్ నేతలు పాల్గొన్నారు.

చురుగ్గా పారిశుధ్య పనులు



గొట్లాంలో చెత్తను తొలగిస్తున్న దృశ్యం

బొండపల్లి: జనవరి 4: మండలంలోని కనిమెరక, గొట్లాం పంచాయతీల్లో గురువారం ఆయా సర్పంచ్‌లు అల్లు అరుణ, మీసాల సరోజిని ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. గ్రామ కార్యదర్శులు వెంకటేశ్వరరావు, నారాయణ పర్యవేక్షణలో కార్మికులు కాలువల్లో పూడికలు, రోడ్లపై చెత్త తొలగించారు.

పొంచిఉన్న ప్రమాదం



ఎం.కొత్తవలసలో ఇళ్లపై విద్యుత్ తీగలు

ఎం.కొత్తవలస (గజపతినగరం రూరల్): జనవరి 4: మండలంలోని ఎం. కొత్తవలస గ్రామంలో తమ ఇళ్లపై విద్యుత్ వైర్లు వేలాడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామానికి చెందిన పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విద్యుత్ తీగలతో ఎప్పుడు ఎటువంటి ప్రమాదాలకు గురికావల్సి వస్తుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తీగలు తగలకుండా కర్రలతో ఎత్తుపెట్టుకుంటున్నామని వాపోతున్నారు.ఇకనైనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నేటి జన్మభూమి సభలు

గజపతినగరం రూరల్ జనవరి 4: మండలంలోని శుక్రవారం పాతబగ్గాం, గంగచోళ్లపెంట, సీతారామపురం, పిడిశీల గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపీడీవో బి. ఈశ్వరరావు తెలిపారు. మండల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన కోరారు.

పాడిరైతులకు బోనస్ పంపిణీ



బోనస్ అందిస్తున్న దృశ్యం

సిరిపురం (గంట్యాడ) జనవరి 4: సిరిపురంలో వి శాఖ డెయిరీ రైతుల కు గురువారం సంస్థ సూపర్‌వైజర్ గం గునాయుడు సంక్రాంతి బోనస్ పం పిణీ చేశారు. సంఘం అధ్యక్షుడు ఆరికి సత్యనారాయణ పాల్గొన్నారు.

పెరిగిన అపరాలసాగు

గజపతినగరం రూరల్ జనవరి 4: మండలంలోని ఈ ఏడాది అపరాల సాగు గణనీయంగా పెరిగందని వ్యవశాయాధికారి టి. సంగీత గురువారం తెలిపారు. పెసలు 900హెక్టార్లలో, మినుములు700హెక్టార్లలో పండించినట్లు తెలిపారు. అపరాల విత్తనాలను 30శాతం రాయితీపై రైతులకు అందిస్తునట్లు చెప్పారు.

మామిడిపల్లి సభలో గందరగోళం

సమస్యలపై అధికార టీడీపీ నేతల మధ్య వాగ్వాదం




సభలో గందరగోళం, ఎంపీపీ ఈశ్వరమ్మపై ధ్వజమెత్తుతున్న పీహెచ్‌సీ చైర్మన్

సాలూరు రూరల్ జనవరి 4: మండలంలోని అధికార పార్టీ ఎంపీపీ బోను ఈశ్వరమ్మ స్వగ్రామమైన మామిడిపల్లిలో గురువారంజరిగిన జన్మభూమి గ్రామ సభలో టీడీపీ నేతలే సమస్యలపై ధ్వజమెత్తారు. టీడీపీ మద్దతుదారు సర్పంచ్ కోడికాళ్ల శాంతమ్మపై ఆరోపణలు చేశారు. ర్యాలీ అనంతరం సభ ప్రారంభమైన వెంటనే గందరగోళం చోటు చేసుకున్నది. టీడీపీ వర్గానికి చెందిన వారు ప్రధానంగా గ్రామంలో తాగునీటిని ఫిల్టర్ చేయకుండా సరఫరా చేస్తున్నారని, కాలువ సమస్య, రేషన్‌కార్డులు, ఇళ్లు తదితర వాటిని లేవనెత్తారు. ఈ సమయంలో గ్రామంలో మరో ట్యాంక్‌కు రూ. 3.50 లక్షలు నిధులు విడుదలైనట్లు స్థానిక పీహెచ్‌సీ చైర్మన్ డొంక అన్నపూర్ణ అన్నారు. ఎంపీపీ జోక్యం చేసుకుంటూ ఈ నిధులతో బూర్జివీధిలో ట్యాంక్‌కు ప్రతిపాదనలు చేశామన్నారు. ఈ నేపథ్యంలో ఎంపీపీ లక్ష్యంగా ఆ వీధికే కేటాయించడమేమిటంటూ అన్నపూర్ణ ధ్వజమెత్తారు. ఇళ్లు, రేషన్‌కార్డులు,పింఛన్లు ఇష్టానుసారం ఇస్తున్నారంటూ ఆరోపించారు. దీంతో ఇద్దరి మధ్యా వాగ్వాదం చోటు చేసుకున్నది. తహసీల్దార్ జనార్దనరావు చొరవతో వివాదం సద్దుమనిగింది. అనంతరం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సువ్వాడ రమణ సమస్యలను ప్రస్తావించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాసరావు, ఎంపీహెచ్‌ఈవో జరజాపు సత్తిరాజు, ఈవోపీఆర్డీ సాల్మన్‌రాజు, బూస తవుడు,డొంక ఈశ్వరరావు,సువ్వాడ తవుడు పాల్గొన్నారు.

బొబ్బిలి

ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

రామభద్రపురం, జనవరి 4: సావిత్రిభాయి పూలే జయంతి గురువారం రామభద్రపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శంకరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు కె.విజయగౌరి మాట్లాడుతూ, దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయినిగా పనిచేసిన ఘనత పూలేకు దక్కుతుందన్నారు. విజేతలకు వ్యాసరచన పోటీ నిర్వహించారు.



సభలో మాట్లాడుతున్న విజయగౌరి

సంక్షిప్తం



విలేఖరులతో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

బ్యానర్‌ల తొలగింపు సరికాదు

బొబ్బిలి, జనవరి 4: జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వస్తున్నారని పట్టణంలో ఉన్న వైసీపీ బ్యానర్‌లను అధికారులు తొలగించడం సరికాదని వైసీపీ పట్టణ అధ్యక్షుడు సావు కృష్ణమూర్తి నాయుడు అన్నారు. గురువారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. అధికారులు వివక్ష లేకుండా ఇరుపార్టీలకు సమప్రాధాన్యం ఇవ్వాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ ఇంటి గోవిందరావు, చోడిగంజి రాజగోపాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మెలకువలతో ప్రమాదాల నివారణ

చీపురుపల్లి రూరల్ జనవరి 4: మెలకువలతో ప్రమాదాల బారి నుంచి తప్పించుకోవచ్చని జిల్లా యువజన సర్వీసుల శాఖ అదనపు మేనేజరు వీవీ అప్పలనాయుడు అన్నారు. చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో యువజన సర్వీసులు, అగ్నిమాపక, రెడ్‌క్రాస్ సంస్థలు సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న అవగాహన సదస్సును గురువారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ధైర్యాన్ని కోల్పోకూడదని, ప్రమాద నివారణపై అవగాహన ఉండాలన్నారు.

ఉపవాస దీక్షలు విజయవంతం చేయండి

ఆరికతోట (రామభద్రపురం), జనవరి 4: రెండు రాష్ట్రాలు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేయాలని నిర్వహిస్తున్న ఉపవాస దీక్షలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాదిగ కోరారు. ఈ మేరకు గురువారం ఆరికతోట దళితవాడలో ఆ సంఘం నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయాలన్నారు. రాష్ట్రంలో మాలలకు పదవులు కట్టబెట్టి మాదిగలను చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయచంద్ర, సుధాకర్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న నాయకులు

సమస్యలు తెలియజేయండి.. పరిష్కరిస్తాం

▸▸ ఏజేసీ నాగేశ్వరరావు

మెట్టవలస (బొబ్బిలి రూరల్), జనవరి 4: ఉపాధి బిల్లులు సుమారు రూ.4 లక్షల వరకు చెల్లించాల్సి ఉందని, కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని మెట్టవలస సర్పంచ్ పువ్వల మాధవరావు ఏజేసీ నాగేశ్వరరావు దృష్టికి తెచ్చారు. గురువారం మెట్టవలసలో ప్రత్యేకాధికారి ఉదయభాస్కర్ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఏజేసీ దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశపెడుతుందని, సమస్యలు తెలియజేస్తే పరిష్కరిస్తామన్నారు. ఎంపీపీ చింతల నీరజ మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం మూడేళ్లలో ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. అలాగే కోమటిపల్లిలో గురువారం ఈవోపీఆర్‌డీ రాజు ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దశాబ్ద కాలం నుంచి గ్రామానికి తాగునీరు సమస్య వెంటాడుతుందని, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినా.. పరిష్కారం కాలేదని గ్రామస్థులు ఆవేదన చెందారు. సమస్యలు పరిష్కారం కాని సమావేశాలు ఎందుకని నిలదీశారు. రూ.80 లక్షలతో నిర్మించిన రక్షిత నీటి పథకం ఎందుకు పనికిరాని విధంగా ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు వృత్సాసం చూపుతున్నారని, ఆన్‌లైన్ జాప్యం వల్ల బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమకావడం లేదని రైతు సీహెచ్ పైడపునాయుడు వాపోయారు. అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెంకి కల్పన, గొట్టాపు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే కలవరాయిలో జన్మభూమి నిర్వహించారు. అర్హులైన వారికి పింఛన్‌లు, గృహాలు మంజూరు చేయాలని అధికారులను కోరారు. జీఎస్ పురంలో మండల ప్రత్యేకాధికారి ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజేసీ నాగే శ్వరరావు, ఎంపీపీ చింతల నీరజ, సెక్టార్ సూపరువైజర్ ఆర్.లక్ష్మి, ఎంపీటీసీ గొర్లి ఈశ్వరప్రసాద్ పాల్గొన్నారు.



మెట్టపల్లిలో మాట్లాడుతున్న ఏజేసీ నాగేశ్వరరావు



గొల్లపల్లిలో చంద్రన్న బీమా చెక్కు అందిస్తున్న అచ్యుతవల్లి

బొబ్బిలి, జనవరి 4: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ చైర్మన్ తూముల అచ్యుతవల్లి అన్నారు. గురువారం పట్టణ పరిధి గొల్లపల్లిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు మీ ముందుకు వచ్చారని, సమస్యలు తెలియజేయాలని కోరారు. పేదలందరికీ పింఛన్‌లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. ఇళ్లు లేని పేదలకు ప్రభుత్వం ఇళ్లు నిర్మించి, ఇస్తుందని తెలిపారు. అనంతరం చంద్రన్న బీమా చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి గణపతిరావు, వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రాంబార్కి శరత్, వార్డు కౌన్సిలర్లు బొబ్బాది సరస్వతి, కాకల గోవిందమ్మ, వజ్జి చిన్నారావు, బొబ్బాది తవిటినాయుడు, కాకల వెంకటరావు, మున్సిపల్ కమిషనర్ శంకరరావు, డీఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులపై నిలదీత

ఆరికతోట (రామభద్రపురం), జనవరి 4: ఆరికతోట, జన్నివలస గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి సభల్లో వినతులు వెల్లువెత్తాయి. అయితే ఆరికతోటలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఉపాధి బిల్లులు ఆరు నెలలుగా చెల్లించకపోవడంపై అధికారులను నిలదీశారు. గ్రామంలో ఎస్సీ కాలనీలో అపరిశుభ్రత నెలకొందని, ఏడాదిగా కాలువలు శుభ్రం చేయడం లేదని, వీధిలైట్లు వేయలేదని, చీకట్లోనే మగ్గిపోవాల్సి వస్తుందని ఎస్సీ కాలనీ యువకులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీనికి ఈవోపీఆర్‌డీ స్పందిస్తూ, విడతల వారీగా వీధుల్లో కాలువలు శుభ్రపరుస్తున్నామని అన్నారు. మార్చిలో సోలార్ వీధి లైట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. తహసీల్దార్ రత్నకుమార్ మాట్లాడుతూ, సంపూర్ణ పారిశుధ్యానికి ప్రజలు సహకరించి, జనవరి 14లోగా మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జన్నివలసలో ఎంపీడీవో బృందం ఆధ్వర్యంలో రేషన్‌కార్డులు, చంద్రన్న ఉపకార వేతనాలు, కానుకలు అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పికొండ శ్రీరాములనాయుడు, ప్రత్యేకాధికారిణి కుస్భూ కొఠారి, సర్పంచ్‌లు మీసాల కమల, యోగినాయుడు, ఎంపీటీసీ మీసాల ప్రసాదరావు, మాజీ సర్పంచ్ పెంకి భీమయ్య, మాజీ ఎంపీటీసీ పైడపునాయుడు, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు పాల్గొన్నారు.



ఆరికతోటలో అధికారులతో వాగ్వాదం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

'చెంబు'కు శవయాత్ర

చీపురుపల్లి, జనవరి 4: ఓడీఎఫ్‌లో భాగంగా చీపురుపల్లిలోని సత్యరామ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం చెంబుకు శవయాత్ర నిర్వహించారు. పట్టణంలోని కళాశాల నుంచి పాలకొండ ప్రధాన రహదారి మీదుగా లావేరు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓడీఎఫ్ కోసం నినాదాలు చేశారు. అలాగే గాయత్రీ, శ్రీనివాస జూనియర్ కళాశాలల విద్యార్థులు కూడా ర్యాలీ చేపట్టారు. అనంతరం మూడు రోడ్ల కూడలిలో మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ ముక్తేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి ఇంటి వద్ద వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు.

బ్రెయిల్ జయంతి

రామభద్రపురం, జనవరి 4: బ్రెయిలీ లిపి కనిపెట్టిన లూయి బ్రెయిల్ జయంతి గురువారం రామభద్రపురం భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిల్ చిత్రపటానికి ఎంపీడీవో కేఆర్‌కే రాజు, ఎంఈవో తిరుమలప్రసాద్‌లు పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి, దివ్యాంగ విద్యార్థులకు తినిపించారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం నిర్వాహకుడు ఈశ్వరరావు మాట్లాడుతూ, బ్రెయిల్ అంధుల కోసం నిర్వహించిన పోరాట పటిమ గొప్పదని కొనియాడారు. అంధుల లిపి ప్రస్తుతం ఎంతగానో ఉపయోగపడుతుందని, ఆయన కనిపెట్టిన లిపి లేకపోతే అంధులు చదువుకోలేక పోయేవారని, అటువంటి మహా మనిషిని స్మరించుకోవడం హర్షనీయమన్నారు. ఎంఈవో మాట్లాడుతూ, బ్రెయిల్ చిన్నతనంలోనే చూపు కోల్పోవడంతో చదువుపై గల ఆసక్తి, పట్టుదలతో అంధుల లిపిని కనిపెట్టి, ప్రపంచంలో ఉన్న అంధులకు మార్గదర్శకులు అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్టీ అచ్యుతరావు, వెంకటేష్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.



చిన్నారులకు కేకు తినిపిస్తున్న అధికారి



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 83280 46369కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

గ్యాస్ సమాచారం

ఈనెల 1న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 2న బుక్ చేసుకున్న బొబ్బిలి పట్టణ వినియోగదారులకు శుక్రవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- 2 కంట్రీస్
శ్రీవాసవి	- ప్రాజెక్టు-2
వెంకటకృష్ణ	- ఎంసీఏ
వెంకటేష్	- మరో దృశ్యం
శ్రీలక్ష్మి	- ఒక్క క్షణం
టీబీఆర్	- హలో

నెల్లిమర్ల

చెత్త నుంచి సంపద కేంద్రానికి శంకుస్థాపన

డెంకాడ, జనవరి 4: మండలంలోని గంట్లాం, చింతలవలస , రఘుమండ, అమాకం పంచాయతీల్లో గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ కంది చంద్రశేఖర్‌రావు, జడ్పీటీసీ సభ్యుడు అప్పలనారాయణ గంట్లాంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఎస్‌డబ్ల్యూపీసీ పథకం ద్వారా రూ.3 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు.



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ

సంక్షిప్తం

పథకాలపై అవగాహన ఉండాలి

నెల్లిమర్ల, జనవరి 4: ప్రభుత్వ పథకాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన ఉండాలని రామతీర్థం సర్పంచ్ కోటపాటి పద్మలత అన్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థినులకు గురువారం జన్మభూమి సదర్భంగా రంగోలి పోటీలు నిర్వహించారు. సర్పంచ్ పద్మలత ప్రారంభించారు. జానకి, శైలజ, దీక్షిత బహుమతులు సాధించారు.

నేడు 2 గ్రామాల్లో జన్మభూమి

భోగాపురం: రెడ్డికంచేరు, బైరెడ్డిపాలెం గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మాఊరు నిర్వహించనున్నామని ఎంపీడీవో పద్మజ, తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు.

72 మందికి నేత్ర పరీక్షలు

నెల్లిమర్ల, జనవరి 4: కొత్తపేటలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. నెల్లిమర్ల సీకేఎం జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో సామాజిక ఆసుపత్రి నేత్ర వైద్యాధికారి ఎస్‌వీఆర్ కృష్ణారావు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కేజీబీవీ నిర్వహణపై సంతృప్తి

నెల్లిమర్ల,జనవరి 4: నెల్లిమర్ల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ నిర్వహణపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణతో పాటు రికార్డులు , క్రీడలు, పరిసరాల నిర్వహణపై గురువారం అధికారుల బృందం తనిఖీ చేసింది.



తైక్వాండో శిక్షణను పరిశీలిస్తున్న అధికారులు

సేవా గుణం ఉండాలి

రామతీర్థం(నెల్లిమర్ల), జనవరి 4: విద్యార్థులు సామాజిక సేవ అలవర్చుకోవాలని దేవాదాయ శాఖ ఏసీ ఎస్‌ఎస్‌వీఎస్ ఎస్‌ప్రసాద్ అన్నారు. విజయనగరం ఎంఆర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం విద్యార్థులు రామతీర్థంలో గురువారం సామాజిక సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఇతర కార్యక్రమాల్లోనూ ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీవో ఎస్.వి.రమణ , సంస్కృత లెక్చరర్ సుదర్శనం చక్రవర్తి, దేవస్థానం ఉద్యోగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

7న మండలంలో 5కే రన్

పూసపాటిరేగ, జనవరి 4: మండలంలోని కుమిలి గ్రామం నుంచి జాతీయ రహదారి పక్కనున్న చోడమ్మ అగ్రహారం వరకు 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో ప్రకాశరావుతెలిపారు.ఈనెల 7న ఉదయం 6గంటలకు రన్ ప్రారంభమవుతుందని, ఇందులో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొంటారన్నారు. ఉత్సాహవంతులైనవారంతాపాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రైవేటు కళాశాలలు, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

నెల్లిమర్ల, జనవరి 4: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం రూ.కోట్ల నిధులు ఖర్చు చేస్తోందని ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు అన్నారు. నెల్లిమర్ల అభివృద్ధిని ప్రత్యేక దృష్టితో చూసి నిధులందిస్తున్నామన్నారు. కొండపేటలో గురువారం జరిగిన జన్మభూమి మావూరులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నెల్లిమర్లలో 350 సామాజిక పింఛన్లు ఇచ్చామని, తాజాగా రేషన్ కార్డులను కూడా మంజూరుచేస్తున్నామన్నారు. అన్ని వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు పతివాడ అప్పలనాయుడు,తదితరులు పాల్గొన్నారు.

మత్స్యశాఖపై అసంతృప్తి

పూసపాటిరేగ, జనవరి 4: మత్స్యశాఖ పనితీరుపై చింతపల్లి మత్స్యకారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం చింతపల్లి, చౌడువాడ, గోవిందపురం, లంకలపల్లిపాలెంలో జన్మభూమి-మాఊరు నిర్వహించారు. చింతపల్లిలో మత్యశాఖ అభివృద్ధి అధికారి మాట్లాడుతుండగా తమకు రెండేళ్లుగా డీజిల్‌కు సబ్సిడీ అందలేదని,బోట్లకు రిజిస్ట్రేషన్లు చేయలేదన్నారు. జడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు మాట్లాడుతూ మత్స్యశాఖ పనితీరు సక్రమంగా లేదని, పనితీరు మెరుగుపరచుకోవాలని సూచించారు. ఎంపీడీవో నారాయణరావు, వైస్‌ఎంపీపీ మైలపల్లితాత అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సహకారం అవసరం

భోగాపురం: గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని ఎంపీపీ కర్రోతు బంగారాజు అన్నారు. చాకివలస, పోలిపల్లిలో గురువారం నిర్వహించిన జన్మభూమి మాఊరులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అనేక పథకాను అమలు చేస్తోందని వాటిని తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దల్లిపేటలో నిర్వహించిన జన్మభూమి లో స్థానికులు గృహాలు, పింఛన్లు అర్హులకు మంజూరు చేయడంలేదని అధికారులను ప్రశ్నించారు. విమానాశ్రయానికి గతంలో సుమారు 5311 ఎకరాలకు నోటిఫికేషన్ ఇచ్చారని 2800 ఎకరాలు మాత్రమే తీసుకుంటున్నారని మిగతా భూమికి రీనోటిపికేషన్ ఇవ్వాలన్నారు. భూములు అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. కుటుంబసంక్షేమశాఖ కమిషనర్ డాక్టర్ జి.శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ కర్రోతుసత్యనారాయణ,అధికారులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా బాండ్లను అందజేస్తున్న ఎమ్మెల్యే పతివాడ





ప్రభుత్వ పథకాలను అందజేస్తున్న ఎంపీపీ బంగార్రాజు , చింతపల్లిలో మత్సశాఖ తీరును ప్రశ్నిస్తున్న యువకుడు

రాష్ట్రంలో సంక్షేమ పాలన

జోగిరాజుపేట(నెల్లిమర్ల), జనవరి 4: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో సంక్షేమ పాలన సాగుతోందని ఎంపీపీ సువ్వాడ వనజాక్షి అన్నారు. జోగిరాజుపేట, గుషిణి గ్రామాల్లో గురువారం జరిగిన జన్మభూమి సభలకు హాజరయ్యారు. పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొంతు మాలతి, బొంతు వెంకటరమణ, సర్పంచ్‌లు మత్స శ్రీదేవి, చనమల్లు మంగమ్మ, తదితరులున్నారు.

పేదలకు చీరలు పంపిణీ చేసిన ఆనంద్

నెల్లిమర్ల, జనవరి 4: పేదలు, బడుగు బలహీన వర్గాల వారికి ఆనంద్ ఫౌండేషన్ అండగా నిలుస్తుందని ఫౌండేషన్ చైర్మన్ కడగల ఆనంద్‌కుమార్ అన్నారు.మండలంలోని సతివాడ చర్చిలో పలువురు పేదలకు ఆయన ఫౌండేషన్ నిధులతో ఉచితంగా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ పేదలు, బడుగులకు ఆర్థిక ఆసరా కల్పించేందుకు పౌండేషన్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ ప్రణాళికలో భాగంగా పేదలకు, ప్రధానంగా మహిళలకు చిరు వ్యాపారాలు చేసేందుకు, ఆర్థిక ఆసరా కల్పించేందుకు నిర్ణయించామని వెల్లడించారు. ప్రతి గ్రామంలో పేద మహిళల జాబితా తయారు చేస్తున్నామన్నారు. మహిళలను గ్రూపులుగా విభజించి భాగస్వా మ్య వ్యాపారాలు చేసేందుకు ఆర్థిక సాయం చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియో గం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్తి బలరామ్మూర్తినాయుడు, చందక రమణ, ఆల్తి నల్లిబా బు, కెల్ల సత్యంనాయుడు, కోరాడ శ్రీనవాసరావు,దన్నాన గోవింద తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కడగల ఆనంద్‌కుమార్

గుషిణిలో చెంబుకు శవయాత్ర

గుషిణి (నెల్లిమర్ల), జనవరి 4: జన్మభూమి మావూరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుషిణి గ్రామంలో గురువారం లెప్రా సొసైటీ వాష్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ, చెంబుకు శవయాత్ర తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన నిషేధంతో 'చెంబు చచ్చింది - ఆత్మ గౌరవం బతికింది' అనే నినాదంతో చెంబుకు శవయాత్ర నిర్వహించామన్నారు. అనంతరం మలవిసర్జన చేసిన ప్రాంతంలోనే చెంబును పాతిపెట్టారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షేక్ ఇబ్రహీం, ఏపీఎం రాజ్యలక్ష్మి, వాష్ ప్రాజెక్టు అధికారి లెంక రమణ, సర్పంచ్ చనమల్లు మంగమ్మ ,వైసీపీ నేత చనమల్లు సూర్యనారాయణ, చనమల్లు తులసి తదితరులు పాల్గొన్నారు.



చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

ముక్కాం అధికారుల దృష్టిలో లేదా?

ముక్కాం(భోగాపురం), జనవరి 4: ముక్కాం గ్రామం అధికారుల దృష్టిలో లేదా అని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మూడు రోజులుగా సముద్రం ఉధృతమై రాతితో నిర్మించిన పునాదులను పెకిలించిందని, ఎప్పుడు ఎలా ఉంటుందో భయాందోళనకు గురవుతున్నామన్నారు. రహదారి నష్టం జరిగి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నా ఏ అధికారీ గ్రామానికి వచ్చి పరిశీలించకపోవడం దారుణమన్నారు. సముద్రం వెంబడి ప్రహరీ నిర్మించాలన్నారు.



కోతకు గురైన రహదారి

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర :	ఎంసీఏ
శ్రీనివాస :	సారథి

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ :	ఒక్కక్షణం

భోగాపురం

గోపాలకృష్ణ :	ఎంసీఏ



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 97016 48345 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

విజయనగరం

నగరంలో స్వచ్ఛ ర్యాలీ

దాసన్నపేట, జనవరి4:పట్టణంలోని 22వ వార్డులో కౌన్సిలర్ కరణం విజయకుమారి ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గురువారం స్వచ్ఛ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డును స్వచ్ఛంగా ఉంచేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో టీమ్‌లీడర్ రవికుమార్, ఎస్సీసెల్ అధ్యక్షుడు కండువా ప్రకాశ్, రేవళ్ల సాయి పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

సంక్షిప్తం



వేడుకల్లో పాల్గొన్న అంధ విద్యార్థులు

ఘనంగా బ్రెయిలీ జయంతి వేడుకలు

రింగురోడ్డు, జనవరి4:అంధులకు ప్రత్యేకమైన లిపిని రూపొందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ మహనీయుడని ద్వారకామయి అంధుల పాఠశాల వ్యవస్థాపకురాలు మాచేపల్లి ఆశాజ్యోతి అన్నారు. బ్రెయిలీ జయంతి వేడుకలు గురువారం ద్వారకామయి అంధుల పాఠశాలలో నిర్వహించారు. తొలుత బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకుడు మాచేపల్లి రవికుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

7న భగవద్గీత పఠన పోటీలు

రింగురోడ్డు, జనవరి4:పట్టణంలోని మహారాజ సంస్కృత కళాశాలలో ఈనెల 7న భగవద్గీత పఠన పోటీలను నిర్వహించనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వప్నహైందవి తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. కళాజగతి సంస్థ ఆధ్వర్యంలో ఈ పోటీలు ఆరోజు ఉదయం 9 నుంచి 12 గంటల నిర్వహిస్తామని తెలిపారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందని చెప్పారు. కళాజగతి సంస్థ నిర్వాహకురాలు భోగరాజు సూర్యలక్ష్మి మాట్లాడుతూ ఒకటి నుంచి 10వ తరగతి వరకు మూడు విభాగాలుగా ఈపోటీ నిర్వహించి, ప్రతీ విభాగానికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఇస్తా మన్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి సంస్థ ద్వారా ప్రశంసా పత్రం అందిస్తామని చెప్పారు. మరిన్నివివరాలకు 8790607303, 9440114346, 9440117116 నెంబర్లను సంప్రదించాలన్నారు. సమా వేశంలో సంస్థ ప్రతినిధులు పేర్ల రవికుమార్, ఎస్. అచ్చిరెడ్డి, ఇమ్మంది నరసింగరావు, బసవమూర్తి, సి.హెచ్.త్రినాధరావు, కందుల సంతోష్, దీప్తి, మంజుల, రామకృష్ణ, సునీత పట్నాయక్ పాల్గొన్నారు.

నిత్యం మూసివేత!

- తెరుచుకోని పంచాయతీ కార్యాలయాలు
- గ్రామాల్లో అందుబాటులో ఉండని కార్యదర్శులు
- పెన్షన్ల కోసం పింఛనుదారుల పడిగాపులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



బియ్యాలపేటలో మూసివున్న పంచాయతీ కార్యాలయం

విజయనగరం రూరల్, జనవరి 4: గ్రామీణ ప్రాంతాల్లో స్థానికులకు సేవలు అందించేందుకు ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులను నియమించింది. కార్యాలయాల్లో వారి కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చేసింది. వారానికి ఆరు రోజుల పాటు గ్రామస్థులకు అందుబాటులో ఉండాల్సి వుంది. విజయనగరం మండలంలో మాత్రం ఇవేవి అమలు కావడం లేదు. కొన్ని పంచాయతీ కార్యాలయాలు ఎప్పుడూ మూసేవుంటాయి. కార్యదర్శులు కేవలం పింఛన్ల పంపిణీకి మాత్రమే గ్రామాలకు వస్తారు. ఆ తర్వాత కనిపించిన దాఖలాలు లేవు. మండలంలో 15 పంచాయతీలకు ఎనిమిది మంది కార్యదర్శులు ఉన్నారు. మిగిలిన వాటికి వీరు ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరిస్తున్నారు. అన్నింటికీ సొంత భవనాలు ఉన్నాయి. గ్రామస్థులు ఏదైనా పని ఉంటే మండల కార్యాలయానికి వెళ్లి అక్కడ కార్యదర్శిని కలిసి పనిచేయించుకోవాల్సిన పరిస్థితి ఉంది.

వేధిస్తున్న సిబ్బంది కొరత

మండలంలోని 15 పంచాయతీలకు గాను కేవలం ఎనిమిది మంది మాత్రమే ఉన్నారు. మిగిలిన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే రెవెన్యూ కార్యాలయానికి సంబంధించి 21 క్లస్టర్లు ఉండగా 19 మంది వీఆర్వోలు ఉన్నారు. మిగిలిన పంచాయతీలకు ఉన్న కార్యదర్శులనే ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. దీంతో వారు పనిభారంతో సతమతమవుతున్నారు.



కార్యదర్శి కోసం ఎదురుచూస్తున్న దృశ్యం

తెరుచుకోని పంచాయతీ కార్యాలయాలు

మండలంలోని బియ్యాలపేట, కోరాడపేట, సారిక, గుంకలాం, నారాయణపురం, మలిచెర్ల, జొన్నవలస, కోరుకొండపాలెం, రాకోడు గ్రామాలలోని ఉన్న పంచాయితీ కార్యాలయాలకు ఎప్పుడూ తాళాలు వేసివుంటాయి. బియ్యాలపేట గ్రామంలో ఉన్న పంచాయతీ కార్యాలయం తెరిచి మూడేళ్లవుతుందని గ్రామస్థులు చెబుతున్నారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి ఉండి సేవలు అందించాల్సి ఉన్నా ఇక్కడ అటువంటిది కానరావడం లేదు. పలు పంచాయతీల్లో సర్పంచ్‌ల ఇళ్ల వద్దనే సమావేశాలు నిర్వహిస్తున్నారు. కార్యదర్శులు, వీఆర్వోలు సైతం సర్పంచ్‌ల ఇళ్ల వద్దకు వెళుతున్నారే తప్ప కార్యాలయం వైపు చూసిన దాఖలాలు లేవు.

కొరవడిన పర్యవేక్షణ

పంచాయతీ కార్యాలయాలు మూసివుంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఏ గ్రామం చూసినా చెత్త చెదారంతో దర్శనమిస్తున్నాయి. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి పంచాయతీ కార్యాలయాలు తెరిచేలా చూడాల్సివుంది.

పింఛను ఇచ్చేందుకే వస్తున్నారు

గ్రామంలో పింఛను ఇచ్చేందుకే పంచాయతీ కార్యదర్శులు వస్తున్నారు. తర్వాత రోజుల్లో కార్యదర్శులు అందుబాటులో ఉండడం లేదు. కార్యాలయానికి తాళం వేసి ఉంటుంది. సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు.

- రామునాయుడు, బియ్యాలపేట

ఏ సమస్య వచ్చినా విజయనగరం వెళ్లాల్సిందే

పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో గ్రామంలో అందుబాటులో లేకపోవడంతో ఏ పని ఉన్నా విజయనగరంలోని మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయానికి వెళ్లాల్సివస్తోంది. గ్రామంలో సమస్య ఉంటే కార్యదర్శికి ఫోన్‌లో సమాచారం ఇస్తున్నాం.

- ఎర్రిబాబు, చాకలిపేట

గ్రామాల్లో అందుబాటులో ఉండాలి

పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు గ్రామాల్లో అందుబాటులో ఉండాలి. కార్యదర్శుల కొరత ఉండడం వల్ల ఉన్నవారికి పనిభారం పెరిగింది. సమావేశాలకు వస్తుండడం వల్ల గ్రామాల్లో ఉండలేకపోతున్నారు.

- శ్రీరాములు, ఎంపీడీవో, విజయనగరం

జన్మభూమి వార్డు సభలకు విశేష స్పందన

- అధికారులకు వినతులు అందిస్తున్న స్థానికులు
- రేషన్ కార్డులు, పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

విజయనగరం టౌన్, జనవరి 4:విజయనగరం మున్సిపాలిటీలో జన్మభూమి వార్డు సభలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. స్థానికులు తమ సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తున్నారు. గురువారం ఉదయం 5,12,25,35,37 వార్డుల్లో, మధ్యాహ్నం 6,16,26,36 వార్డుల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ వార్డు సభలో మాట్లాడుతూ ఇప్పటికే 20 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రజలు అధికంగా పాల్గొని సమస్యలు తెలియజేస్తున్నారన్నారు. అర్హులందరికీ పథకాలు అందేలా చూస్తామని చెప్పారు. అమృత్ పథకం కింద రానున్న రెండేళ్ల కాలంలో 15వేల కుళాయి కనెక్షన్లు ఇస్తామన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, సామాజిక పెన్షన్ల మంజూరు ఉత్తర్వులను అందించారు. అనంతరం ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. 25వ వార్డులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, ఐసీడీఎస్ స్టాల్‌ను పరిశీలించారు. ఆయన వెంట మనోజ్, రాజు, రాము, మల్లేష్, అప్పలరాజులు ఉన్నారు.



రేషన్‌కార్డు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ, తదితరులు

రేపటి నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

విజయనగరం టౌన్, జనవరి 4:ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో శంకర మఠంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నట్టు సంస్థ ప్రధాన కార్యదర్శి మండపాక రవికుమార్ తెలిపారు. తొలిరోజు తిరువీధి ప్రదర్శన, అనంతరం సంగీత కార్యక్రమాలు ఉంటాయన్నారు. సంగీతాభిమానులు, కళాకారులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని గురువారం ఆయన ప్రకటనలో కోరారు.

'జన్మభూమి'పై జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలు

దాసన్నపేట:జనవరి 4:ఎలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమంపై ఉడా కాలనీలోని గురజాడ పాఠశాలలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు సుభద్రాదేవి పాల్గొన్నారు.



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కరస్పాండెంట్

'నారాయణ'లో అవగాహన సదస్సు

విజయనగరం టౌన్, జనవరి 4:గాజులరేగ సమీపంలోని నారాయణ పబ్లిక్ స్కూల్‌లో పారిశుధ్య సమస్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. కరస్పాండెంట్ ఎం.నారాయణరావు మాట్లాడుతూ బహిరంగ ప్రాంతాల్లో మలవిసర్జన చేయకూడదన్నారు. ఇదే విషయమై విద్యార్థులు తల్లిదండ్రులు, ఇతరులకు వివరించాలని సూచించారు. బహిరంగ మలవిసర్జన లేని పట్టణంగా విజయనగరాన్ని తిర్చిదిద్దేందుకు విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చీపురుపల్లి

చీపురుపల్లి - మెరకముడిదాం - గుర్ల - గరివిడి

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రామలింగపురం (చీపురుపల్లి రూరల్), జనవరి 4: రామలింగపురంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్ఈసీఎస్ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు సంక్రాంతి చంద్రన్న కానులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, ఏఎంసీ డైరెక్టర్ ఇప్పిలి సురేష్, రెస్కో డైరెక్టర్ గవిడి నాగరాజు, ఏపీఎం వై.ఎర్రినాయుడు పాల్గొన్నారు.



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దన్నాన

ప్రభుత్వంపై బురద జల్లడమే కొందరి పని

›› జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి

గుర్ల, జనవరి 4: ప్రభుత్వం పనితీరు సక్రమంగా ఉన్న ప్పటికీ, కొంతమంది బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని, ఇది రాష్ట్ర ప్రజలకే సిగ్గుచేటు అని జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కెల్ల గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే కిమిడి మృణాళినితో కలిసి ఆమె హాజరయ్యారు. ముందుగా దాదాపు రూ.40 లక్షలతో నిర్మించిన రక్షిత నీటి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వాతీ రాణి మాట్లాడుతూ, కెల్ల గ్రామంలో ఎన్నడూ జరగని అభివృద్ధి పనులు చేశామని, ప్రజల శ్రేయస్సు కోసం టీడీపీ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని, ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఎమ్మెల్యే కిమిడి మృణాళిని మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేస్తున్నట్టు తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, చంద్రన్న కానుకలు, చంద్రన్న బీమా, పాఠశాలలకు నూతన భవనాలు తదితర అభివృద్ధి పనులు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని ఎమ్మెల్యే మృణాళిని సూచించారు. పేదలకు చంద్రన్న సరుకులు, పాడి పశువులకు గడ్డి, విద్యార్థులకు స్కాలర్‌షిప్ తదితర వాటిని అందజేశారు. అలాగే కెల్ల జడ్పీ పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. భోజనం సక్రమంగా లేకపోవడంతో హెచ్ఎం ప్రకాశరావుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత లేకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

అనంతరం గరికివలసలో రూ.20 లక్షలతో నిర్మించిన రక్షిత నీటి పథకాన్ని ఎమ్మెల్యేతో పాటు చైర్‌పర్సన్ స్వాతీరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళా సాధికార మిత్రలు గ్రామాల్లోకి వెళ్లి, ప్రభుత్వ పథకాలు వివరించాలని సూచించారు. జడ్పీటీసీ పద్మిని మాట్లాడుతూ, జడ్పీ నిధులు, మండల నిధులతో గ్రామాలకు సౌకర్యాలు సమకూర్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జమ్ము సత్యం, ఎంపీడీవో రవిచంద్ర, డీటీ సత్యం, టీడీపీ మండల అధ్యక్షుడు వెన్నె సన్యాసినాయుడు, టీడీపీ నాయకులు కె.త్రిమూర్తులరాజు, కిరణ్‌కుమార్, కర్రోతు రమణమ్మ, సాంబ రాజు, కె.విమలారాణి, కెల్ల సూర్యనారాయణ, కిల్లారి సూర్యనారాయణ, కర్రోతు గోవింద్, ఆత్మ ఛైర్మన్ కృష్ణ పాల్గొన్నారు.

మెరకముడిదాం, జనవరి 4: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు, జడ్పీటీసీ సింహాచలం తెలిపారు. గురువారం బిల్లలవలస, గర్భాంలో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. అర్హులకు ఫలాలు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. అనంతరం గ్రామస్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రినాథరావు, తసీల్దార్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.





కెల్ల గ్రామంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ స్వాతీరాణి, గర్భాంలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

● అన్ని రంగాల్లో అభివృద్ధి

గరివిడి, జనవరి 4: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని జడ్పీ వైస్ ఛైర్మన్ బలగం కృష్ణమూర్తి అన్నారు. తహసీల్దార్ సుభాష్ బాబు ఆధ్వర్యంలో గురువారం తాటిగూడలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ, పార్టీలకతీతంగా అర్హులందరికీ ప్రభుత్వం పథకాలు మంజూరు చేస్తుందన్నారు. అలాగే కేఎల్ పురంలో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతల బిల్లులు అందలేదని గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్య క్రమంలో గ్రామ నాయకులు యడ్ల అప్పారావు, శనపతి సన్యాసి పాల్గొన్నారు.

● ఓడీఎఫ్ సాధనకు సహకరించండి

పేరిపి (చీపురుపల్లి రూరల్), జనవరి 4: బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తయారు చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రత్యేకాధికారి శ్రీనివాస్ కోరారు. గురువారం పేరిపిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా వ్యవహరించడానికి సాధికార మిత్రలను నియమించిందని, వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు. ముందుగా 4.3 లక్షల వ్యయంతో నిర్మించనున్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనులకు సర్పంచ్ ఎలకల శాంతమ్మ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మీసాల వరహాల నాయుడు, తహసీల్దార్ ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



సమస్యను వివరిస్తున్న కాలనీవాసులు

నివసించలేకపోతున్నాం

చీపురుపల్లి, జనవరి 4: రైస్ మిల్లు నుంచి వచ్చే దుమ్ము, ధూళితో ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, ఎంపీపీ రౌతు కాంతమ్మ ఎదుట గొల్లవీధి వాసులు వాపోయారు. గురువారం గొల్లవీధిలో జరిగిన కార్యక్రమంలో వారు సమస్య తెలియజేశారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ, లావేరు రోడ్డు గొల్లవీధి నుంచి పాత కూరాకుల వీధికి వెళ్లే దారిలో ఉన్న మిల్లు నుంచి దుమ్ము, ధూళీ వస్తుందని వాపోయారు. ఇదేమిటని అడిగితే, మేము ముందు మిల్లు ఏర్పాటు చేశాం, తరువాత మీరు ఇళ్లు నిర్మించుకున్నారు, ఇబ్బంది ఉంటే వేరే ప్రాంతానికి వెళ్లిపోవచ్చని సమాధానమిస్తున్నారని కాలనీవాసులు తెలిపారు.

అసలు ఏం జరుగుతుంది

చీపురుపల్లి, జనవరి 4: చీపురుపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంఘంలో అసలు ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని, సంస్థలో అవినీతికి నియంత్రణ లేకుండా పోతుందని సామాజిక న్యాయ ఉద్యమ వేదిక జిల్లా కన్వీనర్ గంటాన అప్పారావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో చేపట్టిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకంపై జిల్లా అధికారి విచారణ చేశారని, బాధ్యులపై చర్యలు తీసుకోలేదన్నారు. సంస్థలో ఆరు కారులు ఉండగా, ఒక కారు ఉందని అధికారులు చెబుతున్నారని, కానీ ఆరు కారులకు అయ్యే వ్యయాన్ని సంస్థ ఖర్చుల్లో చూపిస్తున్నారని తెలిపారు. వినియోగదారులకు ఇవ్వవలసిన డివిడెండ్లపై వడ్డీ కూడా ఇంతవరకు ఇవ్వలేదని చెప్పారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం

మెరకముడిదాం, జనవరి 4: ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి పక్కా భవనం మంజూరు చేసినట్టు ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు తెలిపారు. గురువారం గర్భాంలో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సావిత్రిమ్మ, అంగన్‌వాడీ సూపరువైజర్ కృష్ణవేణి, టాస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు టి.శ్రీధరరావు పాల్గొన్నారు.



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

అభివృద్ధికి ప్రజా సహకారం అవసరం

చీపురుపల్లి, జనవరి 4: గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు అన్నారు. గురువారం పట్టణంలోని గొల్లవీధిలో చెత్తను నిల్వ ఉంచేందుకు బుట్టలు పంపిణీతో పాటు రిక్షాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాతల సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఇళ్లలో ఉండే చెత్త ద్వారా కూడా పంచాయతీలకు ఆదాయం పెంచుకోవచ్చని చెప్పారు. ప్రతీ ఇంట్లో తడి పొడి చెత్తను వేరు చేసి, పంచాయతీకి అందించాలని సూచించారు. సేకరించిన చెత్తను ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రంలో శుద్ధి చేసి, సేంద్రియ ఎరువులు తయారు చేయవచ్చని తెలిపారు. ఎంపీపీ రౌతు కాంతమ్మ మాట్లాడుతూ, పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరి ఉందన్నారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల సరోజిని, ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ ముక్తేశ్వరరావు, ఈవోపీఆర్డీ సురేష్, ఈవో శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, ఎంపీటీసీలు ఆరతి సాహూ, శ్రీదేవి, వార్డు సభ్యులు రఘుపాత్రుని స్వాతి, దామోదర్, గవిడి సురేష్, కర్రోతు వెంకటరమణ, నాయకుడు దన్నాన శ్రీరాములు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాలరావు పాల్గొన్నారు.



చెత్త సేకరణ రిక్షాలు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

'చెంబు'కు శవయాత్ర

చీపురుపల్లి, జనవరి 4: ఓడీఎఫ్‌లో భాగంగా చీపురుపల్లిలోని సత్యరామ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం చెంబుకు శవయాత్ర నిర్వహించారు. పట్టణంలోని కళాశాల నుంచి పాలకొండ ప్రధాన రహదారి మీదుగా లావేరు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓడీఎఫ్ కోసం నినాదాలు చేశారు. అలాగే గాయత్రీ, శ్రీనివాస జూనియర్ కళాశాలల విద్యార్థులు కూడా ర్యాలీ చేపట్టారు. అనంతరం మూడు రోడ్ల కూడలిలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ ముక్తేశ్వరరావు మాట్లాడుతూ, ప్రతి ఇంటి వద్ద వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు.

మెలకువలతో ప్రమాదాల నివారణ

చీపురుపల్లి రూరల్ జనవరి 4: మెలకువలతో ప్రమాదాల బారి నుంచి తప్పించుకోవచ్చని జిల్లా యువజన సర్వీసుల శాఖ అదనపు మేనేజరు వీవీ అప్పలనాయుడు అన్నారు. చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో యువజన సర్వీసులు, అగ్నిమాపక, రెడ్‌క్రాస్ సంస్థలు సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న అవగాహన సదస్సును గురువారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యాల సంభవించిన సమయంలో ధైర్యాన్ని కోల్పోకూడదని, ప్రమాద నివారణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.తాతారావు, రెడ్‌క్రాస్ టీవీ జగన్నాథ్, జిల్లా శిక్షణాధికారి డి.గౌరీ శంకర్, ఇన్‌చార్జి అగ్నిమాపక అధికారి బీఎన్ నాయుడు, ఎన్ఎస్ఎస్ పీవో ఉమామహేశ్వరరావు, ఆశయ అధ్యక్షుడు రెడ్డి రమణ, రామ కృష్ణ, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అప్పలనాయుడు

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- ఎంసీఏ
అమోగ్	- ఇ ఈ
వంశీ	- ఒక్క క్షణం
విష్ణు	- 2 కంట్రీస్



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 94949 76097కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

ఎస్‌బీఐలో ఇబ్బందులు

మక్కువ, జనవరి 4: స్థానిక భారతీయ స్టేట్‌బ్యాంకులో పాసుపుస్తకంలో నగదు వివరాలు తెలిపే ప్రింటింగ్‌యంత్రం పనిచేయక ఖాతాదారులు అవస్థలు పడుతున్నారు. సిబ్బంది వద్దకు వెళితే యంత్రం పని చేస్తోందని కొంచెం ఆగి వివరాలు చూసుకోవాలటూ నిర్లక్ష్యపు సమాధానాలు చెపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా బ్యాంకు అధికారులు స్పందించి లోపం సవరించాలని కోరుతున్నారు.



అందరికీ సంక్షేమ పథకాలు

- నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి భంజ్‌దేవ్
- పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ

సాలూరు, జనవరి 4: ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే ధ్యేయంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్‌పి భంజ్‌దేవ్ అన్నారు. గురువారం పట్టణంలోని 7,8,11 వార్డులలో మున్సిపల్ అధికారులు జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలను అందించేలా కృషి చేస్తున్నానన్నారు. కమిషనర్ ఎంఎం నాయుడు, స్టేట్ నోడల్ ఆఫీసరు బీపీవీ కృష్ణమూర్తి, జన్మభూమి కమిటీ సభ్యులు గొర్లె మాధవరావు, నిమ్మాది చిట్టి, కౌన్సిలర్ కొంకి రమణమ్మ పాల్గొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు..

సంక్షేమపథకాలు అమలుకే జన్మభూమి

మక్కువ, జనవరి 4: జన్మభూమి కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాలను సక్రమంగా అందించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ అన్నారు. గురువారం మండలంలోని తోటవలస గ్రామ సభలో ఆమె మాట్లాడారు. తహసీల్దార్ కేవీ రామారావు, సర్పంచ్ గాడి సత్యనారాయణ పాల్గొన్నారు. కొయ్యన్నపేటలో సర్పంచ్ గుమ్మడి జోగమ్మ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో జి.రామారావు , ఈవోపీఆర్‌డీ సూర్యనారాయణ, ఐసీడీఎస్ పీవో ఉమాభారతి పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలు అందిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ

మక్కువ, జనవరి 4: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగంపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ చేపట్టారు.ప్రిన్సిపాల్ ముఖలింగేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖరావలస,బోరబందల్లో ప్రశాంతం

సాలూరు రూరల్ జనవరి 4: ఖరాసవలస, పెద బోరబంద గ్రామాల్లో గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయి. బోరబందలో తొలుత సర్పంచ్ రాములమ్మ, ఎంపీటీసీ సీతమ్మ, ఎంపీడీవో శివరామప్ప, వైసీపీ నేత కళ్లేపల్లి త్రినాథరావు తదితరులు గ్రామంలో ర్యాలీ చేశారు. ఏఎంసీ వైస్ ఛైర్మన్ చొ క్కాపు త్రినాథరావు, టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడు చోడవరపు గోవిందరావు, ఆర్‌ఐ గణేష్‌రెడ్డి, ఎంసీవో సువ్వాడ భరత్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఖరాసవలసలో సర్పంచ్ చోడిపల్లి సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. తహసీల్దార్ జనర్దరావు, చోడవరపు గోవిందరావు తదితరులు పథకాలను వివరించారు. వ్యవసాయ ఏడీ వెంకటయ్య, ఎంపీటీసీ తులసమ్మ, యుగంధర్, అప్పికొండ రమాదేవి తదితరులు పాల్గొన్నారు. మామిడిపల్లి, ఖరాసవలస, పెదబోరబంద గ్రామసభల్లో 28 మందికి, మా మిడిపల్లిలో ఎనిమిది మందికి, ఖరాసవలసలో ఇద్దరికి, పెదబోరబందలో 18 మందికి సీమంతాలు నిర్వహించారు.




మామిడిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు , మాట్లాడుతున్న భంజ్‌దేవ్

సమస్యల పరిష్కారంలో విఫలం: ఎమ్మెల్యే

పాచిపెంట, జనవరి 4: సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే పి.రాజన్నదొర అన్నారు. గు రువారం కేసలి, పద్మాపురం, పెద్దవలసల్లో గ్రామసభలు ఆయన మాట్లాడుతూ, జన్మభూమి సభల్లో రేషన్‌కార్డులు, పింఛన్‌లు అర్హులకు మంజూరు చేయాలన్నారు. బినామీ భూముల సమస్యలు గాలికి వదిలేశారని ఆరోపించారు. ఈ- పాసు విధానం రద్దు చేసి గిరిజనులకు డిపోల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. 42 మందికి పెద్దగెడ్డ ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని కేసలి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేయడం లేదని సర్పంచ్ ఆకుల సింహాచలం అన్నారు. సాలూరు ఏఎంసీ ఛైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు, ఐటీడీఏ ఏపీడీ కె.సావిత్రి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎంవీకేఎస్ రవి, టీడీపీ నాయకులు ముఖి సూర్యనారాయణ, ఈదుబిల్లి తిరుపతిరాఎవు, అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజన్నదొర

సంక్షిప్తం

ఫిబ్రవరి 18న వేంకన్న వైభవోత్సవం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

సాలూరు, జనవరి 4: పట్టణంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో ఫిబ్రవరి 18న వెంకటేశ్వర వైభవోత్సవం నిర్వ హిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షురాలు వాడాడ శోభారాణి తెలిపారు. గురువారం ఆలయం ఆవరణలో సంబంధిత ప్రచార కరపత్రాలు, గోడపత్రికలను మున్సిపల్ ఛైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి, కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం శోభారాణి మాట్లాడుతూ తిరుపతిలో స్వామికి నిత్య పూజలు ఏవిధంగా నిర్వహిస్తారో అదేవిధంగా ఆరోజు ఇక్కడా నిర్వహిస్తామన్నారు. ఇందుకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. కమిటీ స భ్యులు, నిమ్మాది చిట్టి, వి. రమేష్ ప ట్నాయక్, గొర్లె మాధవరావు, వి. అప్పల నాయుడు, అల్లు అప్పయ్యమ్మ, అర్చకులు పార్థసారధి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతే ధ్యేయం కావాలి



శృంగవరపుకోట రూరల్, జనవరి 4: విద్యార్థి దశ నుంచే స్వచ్ఛతే ధ్యేయంగా పాటుపడాలని తాటిపూడి గురుకుల కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కూటంరాజు సూచించారు. గురువారం కళాశాల ఆవరణలో సామాజిక రుగ్మతలపై చర్చాగోష్ఠి నిర్వహించారు. బహిరంగ మల విసర్జన తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పుల్లయ్య, కృష్ణారావు, చిరంజీవిరావు, పీడీ మల్లిక పాల్గొన్నారు.

ప్రధాని మెచ్చిన గ్రామం ద్వారపూడి

- జన్మభూమి సభలో ఎమ్మెల్యే గీత
- ఘనంగా సామూహిక సీమంతాలు

విజయనగరం రూరల్, జనవరి4: దేశప్రధాని నరేంద్రమోదీ ద్వారపూడి గ్రామంలో అభివృద్ధిని చూసి మెచ్చుకున్నారని ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. దేశంలోని ఎన్నో గ్రామాలకు ఆదర్శంగా నిలిచేలా కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు తీర్చిదిద్దారని చెప్పారు. గురువారం ద్వారపూడిలో నిర్వహించిన జన్మ భూమి గ్రామసభలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు వేసిన రంగవల్లులను పరిశీలించారు. స్థానికులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సభలో మాట్లాడుతూ గతేడాది జన్మభూమి షెడ్యూల్‌లో జనవరి 6న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారపూడి వచ్చి రామాలయ నిర్మాణానికి రూ.15లక్షలు, ద్వారపూడి నుంచి జేఎన్‌టీయూకు వెళ్లే రోడ్డు నిర్మాణానికి, రాష్ట్రంలోనే ప్రధమంగా ఇంటింటికీ ఇంటర్‌నెట్ కనెక్షన్‌ను ఇక్కడి నుంచే ప్రారంభించారని తెలిపారు. సర్పంచ్ కోరిన మేరకు జేఎన్‌టీయూ కళాశాల దగ్గరలో ఉన్న ప్రభుత్వ భూమి మూడు ఎకరాల్లో 200 మందికి పట్టాలు ఇవ్వడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. మండలంలో కొత్తగా 500 ఫించన్లు ఇవ్వనున్నామని తెలిపారు. మండల ప్రత్యేకాధికారి, ఆర్డీవో వెంకటమురళి మాట్లాడుతూ ద్వారపూడి గ్రామం స్వచ్ఛతకు మారుపేరని చెప్పారు. సర్పంచ్ ఎన్ను శ్రీను మాట్లాడుతూ ద్వారపూడి గ్రామానికి జాతీయ స్థాయిలో అవార్డు రావడం వెనుక కేంద్రమంత్రి కృషి ఎంతో ఉందన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, ఎంపీపీ కెంగువ ధనలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు బొద్దల నరసింగరావు, జడ్పీటీసీ సభ్యుడు రమణ, టీడీపీ మండల యువత అధ్యక్షుడు శ్రీను, ఎంపీడీవో శ్రీరామ్మూర్తి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఆల్తి బంగారునాయుడు, సూపర్ వైజర్ అనురాధ, వివిధ శాఖల అదికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



రుణమాఫీ మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గీత, తదితరులు

సంక్షిప్తం



ఉపకరణాలు అమర్చుతున్న దృశ్యం

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

కొత్తవలస రూరల్, జనవరి 4: దివ్యాంగుల సేవ భగవంతుని సేవతో సమానమని శాంత బయోటెక్ సీఈవో కేఎల్ వరప్రసాద్‌రెడ్డి, పాండిచ్చేరి యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ విజయలక్ష్మి అన్నారు. గురువారం మంగళపాలెంలోని శ్రీగురుదేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వ ర్యంలో 15మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు, చేతులను అందజేశారు. అంధులకు చేతికర్రలు, ఉపకరణాలను పంపిణీ చేశారు. 100మంది పేదలకు బియ్యం అందించారు. ట్రస్టుకు రూ.లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు, సభ్యులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఘనంగా బ్రెయిలీ జయంతి

విజయనగరం స్పోర్ట్సు, జనవరి 4: పూల్‌బాగ్ కాలనీలో ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ట్రాన్స్‌పోర్టు కమిషనర్ కృష్ణవేణి పాల్గొని మాట్లాడారు. అంధులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు సంక్షేమ శాఖ సంచాలకుడు కె.జీవన్‌బాబు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శన

విజయనగరం టౌన్, జనవరి 4: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా భాషా, సాంస్కృతిక శాఖ మహారాజా కోట ఎదురుగా ప్రత్యేక వేదికపై ఏర్పాటు చేసిన ధ్వని అనుకరణ, ఇంద్రజాల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. పలువురు నటీనటులు, రాజకీయ నేతలు గొంతులను అనుసరిస్తూ ఎంఎస్‌ఆర్ నాయుడు సంక్షేమ పథకాలపై చేసిన మిమిక్రీ ప్రేక్షకులను ఆనందపరిచాయి. అలాగే శ్యామ్ మేజిక్ షో చూపరులకు కనువిందు చేశాయి. రెప్పవాల్చేలోగా అనేకనేక ట్రిక్స్ చేసి చూపించిన తీరు అందరినీ ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తాము రాష్ట్రంలోని ఈ తరహా అనేక ప్రదర్శనలు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమలో ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, కల్చరల్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, సంగీత కళాశాల మృదంగం అధ్యాపకులు నాగలక్ష్మి, గాత్ర అధ్యాపకురాలు రాజ్యలక్ష్మి, కళాకారులను అభినందించారు.

సమాజసేవలో యువత ముందుండాలి

దాసన్నపేట, జనవరి4: సమాజ సేవలు యువత ముందుండాలని ఎంఎస్ఎన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.డి. ప్రసాద్ అన్నారు. కళాశాలలో పని చేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దాసరింకి మధుకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు రూ.30వేలు విరాళం సేకరించి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుంచే ప్రతి ఒక్కరూ సేవా తత్పరతను అలవర్చుకోవాలన్నారు. కళాశాలలో పని చేస్తున్న మధు ప్రమాదానికి గురవ్వడం బాధించిందని, యాజమాన్యంతో మాట్లాడి సాయం చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధినేత ఎస్.అప్పలనాయుడు, అధ్యాపకులు సంతోష్, గౌరీనాయుడు, ప్రవీణ్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



నగదు అందిస్తున్న కళాశాల యాజమాన్యం

రాహుల్ నేతృత్వంలో కాంగ్రెస్ బలోపేతం

విజయనగరం రూరల్, జనవరి 4: ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నేతత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతోందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి వి.వరప్రసాద్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. యువత పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ కల్పనపై పోరాటం చేయాలన్నారు. 18నుంచి 35 ఏళ్ల వారు పార్టీలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు యడ్ల ఆదిరాజు మాట్లాడుతూ యువత ఆశలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తోందన్నారు. అనంతరం యువతకు సంబంధించిన కర పత్రాన్ని విడుదల చేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు రామారావు, విజయచంద్రన్, బొంగ భానుమూర్తి, డోల శ్రీనువాసరావు, లంక సూరప్పారావు, దాశిరెడ్డి విమాన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్లలో పటిష్ట నిఘా

విజయనగరం క్రైం, జనవరి4: రైల్వేస్టేషన్లలో అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఏర్పాటు చేయనున్నట్లు జీఆర్‌పీ సీఐ దాశరథి అన్నారు. గురువారం విజయనగరం రైల్వేస్టేషన్‌లో, రైల్వేసిబ్బంది, ఆర్‌పీఎఫ్ సిబ్బందితో కార్బన్‌సెర్చ్ చేపట్టారు. అన్ని విభాగాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేస్టేషన్లలో అణువణువుగా సిబ్బంది తనిఖీ చేపట్టాలన్నారు. రైల్వే బోగీలు, పార్శిల్, గూడ్స్ తదితర చోట్ల విస్త్రతంగా పరిశీలిస్తామన్నారు. అపరిచిత వ్యక్తులు స్టేషన్ ప్రాంతాల్లో సంచరిస్తే సమాచారం అందించాలన్నారు. అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టామని చెప్పారు. రైళ్లలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బోగీల్లో ఇతర వ్యక్తులు తినుబండారాలు ఇస్తే తీసుకోరాదన్నారు. విశాఖ నుంచి ఒడిశా సరిహద్దుల వరకు రైల్వే ఆర్‌పిఎఫ్ సిబ్బంది గస్తీ చేపడతారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐ చెల్లూరు శ్రీనివాసరావు, ఏస్ఐ ఎన్.ఎం.రావు, హెచ్‌సీలు, పీసీలు పాల్గొన్నారు.

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911

ఎమర్జెన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

అగ్నిమాపక కేంద్రాలు

విజయనగరం	- 08922 276101
గజపతినగరం	- 08945 285277
చీపురుపల్లి	- 08952 283017
ఎస్.కోట	- 08966 265319

జీసీసీ కళాసీలకు ఉపాధి చూపించండి

దాసన్నపేట, జనవరి4: తోటపాలెంలో ఉన్న జీసీసీ గొడౌన్‌లో పని చేస్తున్న కళాసీలకు ఉపాధి చూపించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. గొడౌన్ తరలింపు ఆపాలని కోరుతూ జీసీసీ ఎండీ కార్యాలయం వద్ద కళాసీలతో కలిసి ధర్నా చేశారు. అనంతరం ఎండీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి శంకరరావు మాట్లాడుతూ జీసీసీ సెంట్రల్ గడౌన్ తోటపాలెంలో ఉందని, 40 సంవత్సరాల నుంచి ఇక్కడ పలువురు కళాసీలుగా పనిచేస్తున్నారని తెలిపారు. సరుకులు దించేందుకు, లోడింగ్ చేసేందుకు క్వింటాకు 50పైసలు చొప్పున పనిచేస్తూ వచ్చామన్నారు. ప్రస్తుతం ఆనందపురం స్టేట్ ఎంఎఫ్‌టి సెంట్రల్ గడౌన్‌కు మారుస్తున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయం చూపించి గొడౌన్‌ను తరించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ ఉపాధ్యక్షుడు బి.రమణ, కళాసీలు అప్పన్న, సత్యనారాయణ, ఆదినారాయణ, కృష్ణ, అచ్చెన్న పాల్గొన్నారు.



ఎండీకి వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: జవాన్
శ్రీకృష్ణ	: జుమాంజి
న్యూపూర్ణ	: హలో
హిమగిరి	: ఒక్క క్షణం
సప్తగిరి	: 2 కంట్రీస్
లీలామహల్	: ఎంసీఏ
ఎన్‌సీఎస్	: మెంటల్ మదిలో

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3
2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, ఎంసీఏ, టైగర్ జిందాహై (హిందీ)

విజయనగరం

నగరంలో స్వచ్ఛ ర్యాలీ

దాసన్నపేట, జనవరి4:పట్టణంలోని 22వ వార్డులో కౌన్సిలర్ కరణం విజయకుమారి ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గురువారం స్వచ్ఛ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డును స్వచ్ఛంగా ఉంచేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో టీమ్‌లీడర్ రవికుమార్, ఎస్సీసెల్ అధ్యక్షుడు కండువా ప్రకాశ్, రేవళ్ల సాయి పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

సంక్షిప్తం



వేడుకల్లో పాల్గొన్న అంధ విద్యార్థులు

ఘనంగా బ్రెయిల్ జయంతి వేడుకలు

రింగురోడ్డు, జనవరి4:అంధులకు ప్రత్యేకమైన లిపిని రూపొందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిల్ మహనీయుడని ద్వారకామయి అంధుల పాఠశాల వ్యవస్థాపకురాలు మాచేపల్లి ఆశాజ్యోతి అన్నారు. బ్రెయిల్ జయంతి వేడుకలు గురువారం ద్వారకామయి అంధుల పాఠశాలలో నిర్వహించారు. తొలుత బ్రెయిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు మాచేపల్లి రవికుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

7న భగవద్గీత పఠన పోటీలు

రింగురోడ్డు, జనవరి4:పట్టణంలోని మహారాజ సంస్కృత కళాశాలలో ఈనెల 7న భగవద్గీత పఠన పోటీలను నిర్వహించనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వప్నహైందవి తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. కళాజగతి సంస్థ ఆధ్వర్యంలో ఈ పోటీలు ఆరోజు ఉదయం 9 నుంచి 12 గంటల నిర్వహిస్తామని తెలిపారు. కళాజగతి సంస్థ నిర్వాహకురాలు భోగరాజు సూర్యలక్ష్మి మాట్లాడుతూ, ఒకటి నుంచి 10వ తరగతి వరకు మూడు విభాగాలుగా ఈ పోటీ నిర్వహించి, ప్రతీ విభాగానికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు 8790607303, 9440114346, 9440117116 నెంబర్లను సంప్రదించాలన్నారు.

విద్యార్థుల ర్యాలీ

గుర్ల, జనవరి 4: మరుగుదొడ్లు నిర్మించి, బహిరంగ మలవిసర్జనను విడనాలని గుర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. పచ్చదనం పరిశుభ్రతతో పాటు గ్రామాల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉంటే రోగాలు దరిచేరవని పిలుపునిచ్చారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నిత్యం మూసివేత!

- తెరుచుకోని పంచాయతీ కార్యాలయాలు
- గ్రామాల్లో అందుబాటులో ఉండని కార్యదర్శులు
- పెన్షన్ల కోసం పింఛనుదారుల పడిగాపులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



బియ్యాలపేటలో మూసివున్న పంచాయతీ కార్యాలయం

విజయనగరం రూరల్, జనవరి 4: గ్రామీణ ప్రాంతాల్లో స్థానికులకు సేవలు అందించేందుకు ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులను నియమించింది. కార్యాలయాల్లో వారి కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చేసింది. వారానికి ఆరు రోజుల పాటు గ్రామస్తులకు అందుబాటులో ఉండాల్సి వుంది. విజయనగరం మండలంలో మాత్రం ఇవేవి అమలు కావడం లేదు. కొన్ని పంచాయతీ కార్యాలయాలు ఎప్పుడూ మూసేవుంటాయి. కార్యదర్శులు కేవలం పించన్ల పంపిణీకి మాత్రమే గ్రామాలకు వస్తారు. ఆ తర్వాత కనిపించిన దాఖలాలు లేవు. మండలంలో 15 పంచాయతీలకు ఎనిమిది మంది కార్యదర్శులు ఉన్నారు. మిగిలిన వాటికి వీరు ఇన్‌చార్జీలుగా వ్యవహరిస్తున్నారు. అన్నింటికీ సొంత భవనాలు ఉన్నాయి. గ్రామస్తులు ఏదైనా పని ఉంటే మండల కార్యాలయానికి వెళ్లి అక్కడ కార్యదర్శిని కలిసి పనిచేయించుకోవాల్సిన పరిస్థితి ఉంది.

తెరుచుకోని పంచాయతీ కార్యాలయాలు

మండలంలోని బియ్యాలపేట, కోరాడపేట, సారిక, గుంకలాం, నారాయణపురం, మలిచెర్ల, జొన్నవలస, కోరుకొండపాలెం, రాకోడు గ్రామాలలోని ఉన్న పంచాయితీ కార్యాలయాలకు ఎప్పుడూ తాళాలు వేసివుంటాయి. బియ్యాలపేట గ్రామంలో ఉన్న పంచాయతీ కార్యాలయం తెరిచి మూడేళ్లవుతుందని గ్రామస్థులు చెబుతున్నారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, వార్డు సభ్యులు, కార్యదర్శి ఉండి సేవలు అందించాల్సి ఉన్నా ఇక్కడ అటువంటిది కానరావడం లేదు. పలు పంచాయతీల్లో సర్పంచ్‌ల ఇళ్ల వద్దనే సమావేశాలు నిర్వహిస్తున్నారు. కార్యదర్శులు, వీఆర్వోలు సైతం సర్పంచ్‌ల ఇళ్ల వద్దకు వెళుతున్నారే తప్ప కార్యాలయం వైపు చూసిన దాఖలాలు లేవు.

కొరవడిన పర్యవేక్షణ

పంచాయతీ కార్యాలయాలు మూసివుంటున్నా సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఏ గ్రామం చూసినా చెత్త చెదారంతో దర్శనమిస్తున్నాయి. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి పంచాయతీ కార్యాలయాలు తెరిచేలా చూడాల్సివుంది.

వేధిస్తున్న సిబ్బంది కొరత

మండలంలోని 15 పంచాయతీలకు గాను కేవలం ఎనిమిది మంది మాత్రమే ఉన్నారు. మిగిలిన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే రెవెన్యూ కార్యాలయానికి సంబంధించి 21 క్లస్టర్లు ఉండగా 19 మంది వీఆర్వోలు ఉన్నారు. మిగిలిన పంచాయతీలకు ఉన్న కార్యదర్శులనే ఇన్‌చార్జీలుగా నియమించారు. దీంతో వారు పనిభారంతో సతమతమవుతున్నారు.



కార్యదర్శి కోసం ఎదురుచూస్తున్న దృశ్యం

పింఛను ఇచ్చేందుకే వస్తున్నారు

గ్రామంలో పింఛను ఇచ్చేందుకే పంచాయతీ కార్యదర్శులు వస్తున్నారు. తర్వాత రోజుల్లో కార్యదర్శులు అందుబాటులో ఉండడం లేదు. కార్యాలయానికి తాళం వేసి ఉంటుంది. సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు.

- రామునాయుడు, బియ్యాలపేట

ఏ సమస్య వచ్చినా విజయనగరం వెళ్లాల్సిందే

పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో గ్రామంలో అందుబాటులో లేకపోవడంతో ఏ పని ఉన్నా విజయనగరంలోని మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయానికి వెళ్లాల్సివస్తోంది. గ్రామంలో సమస్య ఉంటే కార్యదర్శికి ఫోన్‌లో సమాచారం ఇస్తున్నాం.

- ఎర్రిబాబు, చాకలిపేట

గ్రామాల్లో అందుబాటులో ఉండాలి

పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు గ్రామాల్లో అందుబాటులో ఉండాలి. కార్యదర్శుల కొరత ఉండడం వల్ల ఉన్నవారికి పనిభారం పెరిగింది. సమావేశాలకు వస్తుండడం వల్ల గ్రామాల్లో ఉండలేకపోతున్నారు.

- శ్రీరాములు, ఎంపీడీవో, విజయనగరం

జన్మభూమి వార్డు సభలకు విశేష స్పందన

- అధికారులకు వినతులు అందిస్తున్న స్థానికులు
- రేషన్ కార్డులు, పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

విజయనగరం టౌన్, జనవరి 4:విజయనగరం మున్సిపాలిటీలో జన్మభూమి వార్డు సభలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. స్థానికులు తమ సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువస్తున్నారు. గురువారం ఉదయం 5,12,25,35,37 వార్డుల్లో, మధ్యాహ్నం 6,16,26,36 వార్డుల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ వార్డు సభలో మాట్లాడుతూ ఇప్పటికే 20 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రజలు అధికంగా పాల్గొని సమస్యలు తెలియజేస్తున్నారన్నారు. అర్హులందరికీ పథకాలు అందేలా చూస్తామని చెప్పారు. అమృత్ పథకం కింద రానున్న రెండేళ్ల కాలంలో 15వేల కుళాయి కనెక్షన్లు ఇస్తామన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, సామాజిక పెన్షన్ల మంజూరు ఉత్తర్వులను అందించారు. అనంతరం ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. 25వ వార్డులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, ఐసీడీఎస్ స్టాల్‌ను పరిశీలించారు. ఆయన వెంట మనోజ్, రాజు, రాము, మల్లేష్, అప్పలరాజులు ఉన్నారు.



రేషన్‌కార్డు అందజేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ రామకృష్ణ, తదితరులు

పనితీరు భేష్

గుర్ల, జనవరి 4: గుర్ల కస్తూర్బా గాంధీ విద్యాలయం పనితీరు బాగుందని రాష్ట్ర బృందం కితాబు ఇచ్చింది. గురువారం బృంద సభ్యులు విద్యాలయంలో సందర్శించారు. ఈ సందర్భంగా గంట పాటు బాలికలతో మమేకమై, ప్రశ్నల వర్షం కురిపించారు. అనంతరం రికార్డులు, పరిసరాలు పరిశీలించారు. ఆటస్థలం ప్రాంగణం మొక్కలతో ఉండడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో హైమావతి, బృంద సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



బాలికలతో మాట్లాడుతున్న అధికారి

ఆలయాల్లో తాంత్రిక పూజలకు అవకాశం లేదు



మాట్లాడుతున్న సమతానంద స్వామి

నెల్లిమర్ల, జనవరి 4: పవిత్ర క్షేత్రాల్లో తాంత్రిక పూజలకు ఎలాంటి అవకాశాలు లేవని ఇక్కడి తామస్‌పేట దుర్గా మహాపీఠం అధిపతి సమతానంద స్వామి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ కనకదుర్గ ఆలయంలో క్షుద్ర పూజలు జరిగాయని జరుగుతున్న ప్రచారం ఎవరూ నమ్మాల్సిన పనిలేదన్నారు. బ్రహ్మాయమలా తంత్రం, రుద్ర యమలం, మేరుతంత్రం తదితర శాస్త్రాల ఆధారంగా రుద్రభూమి, పాడుబడ్డ ఇళ్లు, రహస్య ప్రదేశాల్లో చేస్తే మాత్రమే అవి ఫలిస్తాయన్నారు. విజయవాడ ఆలయంలో క్షుద్ర పూజలు జరిగాయనడం అవాస్తవమన్నారు. విగ్రహ ప్రతిష్ఠ చేసినపుడు శ్రీయంత్రాలను ఇలాంటి దుష్ట శక్తులను దూరం చేసేందుకే ఉంచుతారన్నారు. శంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీచక్రం లోపల ఉండగా ఎలాంటి తంత్రవేత్తలు లోనికి ప్రవేశించలేరని సమతానంద అభిప్రాయపడ్డారు. భక్తులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ఈ సమావేశంలో శ్రవణ్ చైతన్య చిన్న స్వామి పాల్గొన్నారు.

ఎస్.కోట

బహిరంగ మల విసర్జనతో అనర్థాలు

కొత్తవలస, జనవరి 4: బహిరంగ మల విసర్జనతో ఎన్నో అనర్థాలు ఉన్నాయని కొత్తవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరరావు అన్నారు. గురువారం సాయంత్రం కొత్తవలసలో జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జన్మభూమి కో ఆర్డినేటర్ కోరాడ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

పథకాలు అర్హులకు అందించేందుకే 'జన్మభూమి'

లక్కవరపుకోట, జనవరి 4 : స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌తో ఆరోగ్యం సాధ్యమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. గురువారం ఆమె దాసుళ్ల పాలెంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు సహకరించాలని కోరారు. అనంతరం పంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త కేబీఏ రామ్‌ప్రసాద్, ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, సర్పంచ్ గోవిందమ్మ పాల్గొన్నారు. గనివాడ, మల్లివీడులో మండల ప్రత్యేకాధికారి బి.సత్యనారాయణ, తహసీల్దార్ రాములమ్మ, ఎంపీడీవో జీవీ రమణమ్మ ఆధ్వర్యంలో జన్మభూమి సభలు జరిగాయి.

శృంగవరపుకోట రూరల్ : తమ గ్రామంలో చేస్తున్న నిర్మాణాల్లో నాణ్యత లోపించి పాడైపోతున్నాయని సంతగెరమ్మపేటకు చెందిన సింగంపల్లి సత్యం జన్మభూమి సభలో ఫిర్యాదు చేశారు. గురువారం ఎంపీడీవో జె.మన్మధరావు ఆధ్వర్యంలో ఆ గ్రామంలో సభ నిర్వహించారు. ఈ నిర్మాణాలు, నీరు-చెట్టు పనుల్లో అక్రమాలపై విచారణ నిర్వహించాలని సత్యం కోరారు. అనంతరం ఎంపీపీ రెడ్డి వెంకన్న మాట్లాడుతూ పేదరికం లేని సమాజం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. కృష్ణాపురంలో నిర్వహించిన సభను జన్మభూమి పర్యవేక్షణాధికారి వీవీఎస్ భార్గవ పరిశీలించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు గోగాడ సత్యవతి, కాకి విశ్వనాథం, తొత్తడి అమ్మనమ్మ, గేదెల కోటమ్మ పాల్గొన్నారు. ఈ సభల వద్ద ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామీణులను అలరించాయి.



జగ్గయ్యపేటలో మాట్లాడుతున్న నోడల్ అధికారి భార్గవ్

జగ్గయ్యపేట(వేపాడ): ప్రభుత్వ పథకాలు అర్హులకందించేందుకే జన్మభూమిని ప్రభుత్వం నిర్వహిస్తోందని మండల నోడల్ అధికారి ఎస్‌వీ భార్గవ్ అన్నారు. గురువారం ఆయన జగ్గయ్యపేట, సింగరాయిలో నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగపర్చుకుని లబ్ధిదారులు అభివృద్ధి సాధించాలని సూచించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో పట్నాయక్, తహసీల్దార్ డి.పెంటయ్య, సర్పంచ్‌లు వంటాకు సూరమ్మ, నాగరాజు పాల్గొన్నారు. గుడివాడలో సర్పంచ్ శిరికి సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఎంపీపీ దాసరి లక్ష్మి, ఎంపీడీవో పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస రూరల్ : ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించడంతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు సూచించారు. గనిశెట్టిపాలెం, గులివిందాడ, గొల్లలపాలెంలో గురువారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా బాం డ్లు, రైతు రుణ ఉపశమన పత్రాలను అందజేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు జామి వరలక్ష్మి, గవర కళ్యాణి, నీలాద్రి బాలామణి, ఈవో పీఆర్‌డీ నీలం అప్పలనాయుడు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: ఎస్.కోట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం సాయంత్రం జన్మభూమి-మావూరు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి దేవీబొమ్మ కూడలి, విజయనగరం రోడ్డు, విశాఖ-అరకు రోడ్డు తదితర ప్రాంతాల మీదుగా ర్యాలీ సాగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డను నిర్మించుకోవాలని నినాదాలు చేశారు. హెచ్ఎం ఆర్.సత్యంనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీడివలస గ్రామసభ రసాభాస

కొత్తవలస రూరల్ : సంక్షేమ పథకాల అమల్లో జాప్యమెందుకు జరుగుతోందో సమాధానం చెప్పాలని చీడివలస జన్మభూమి గ్రామ సభలో రైతులు ఆగ్రహించారు. గురువారం ఆ గ్రామంలో ఎంపీడీవో నారాయణరావు అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం రసాభాసగా మారింది. తొలుత ఎమ్మెల్యే లలితకుమారి ప్రసంగించారు. అనంతరం దాదాపు గంటన్నరపాటు సభలో వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. ఏఎస్ఐ వైకుంఠం, ఫారెస్టు సిబ్బంది చొరవతో వాగ్వాదానికి బ్రేక్‌పడింది. సర్పంచ్ మేడపురెడ్డి రామలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ అప్పలనాయుడు, ఏపీవో రత్నమాల, ఏపీఎం ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కన్నీరుపెట్టిన దివ్యాంగురాలు

చీడివలసలో నిర్వహించిన జన్మభూమి సభలో అధికారుల సాక్షిగా దివ్యాంగురాలు బొనుగు వెంకయ్యమ్మ(50) తనకు వికలాంగ పింఛను మంజూరు చేయడం లేదంటూ కన్నీరు పెట్టుకుంది. వికలాంగ శాతం సరిపడదంటూ తిప్పిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై స్పందించిన ఎంపీడీవో నారాయణరావు త్వరలో పింఛను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.



చీడివలస సభలో చెవిలో పూలతో నిరసన తెలియజేస్తున్న వైసీపీ నాయకులు

సంక్షిప్తం

రమాదేవికి జాతీయ అవార్డు రావాలి

కొత్తవలస, జనవరి 4: ఎర్రవానిపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు డి.రమాదేవికి జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు రావాలని తహసీల్దార్ కె.శ్రీనివాసరావు ఆకాంక్షించారు. గురువారం ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రమాదేవి సేవలను ఆయన కొనియాడారు. గ్రామాన్నే అభ్యుదయంగా మార్చిన ఘనత ఆమెకు దక్కుతుందన్నారు.

వియ్యంపేట పీహెచ్‌సీలో అరకొర వైద్యసేవలే

కొత్తవలస, జనవరి 4: వియ్యంపేట పీహెచ్‌సీలో వైద్య సేవలు రోగులకు అరకొరగానే అందుతున్నాయని జడ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రమణమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు కోళ్ల వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వారు రామలింగపురంలో విలేఖరులతో మాట్లాడారు. ఇప్పటికైనా ఈ పీహెచ్‌సీకి ఇద్దరి వైద్యాధికారులు, సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించాలని కోరారు.

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	11-00
వంకాయలు(తెల్లవి)	25-00
వంకాయలు(నల్లవి)	20-00
రవి వంకాయలు	30-00
బెండకాయలు	37-00
బీరకాయలు	38-00
కాకరకాయలు	26-00
దొండకాయలు	26-00
క్యాబేజీ	20-00
పొడుగుచిక్కుడు	26-00
బరబటీ	30-00
ఫ్రెంచ్‌బీన్స్	30-00
క్యారెట్	28/35-00
బీట్‌రూట్	30-00
ఉల్లిపాయలు	41-00
బంగాళదుంపలు	8-00
పచ్చిమిర్చి	30/38-00
అల్లం	35-00
వెల్లుల్లి	36-00
క్యాప్సికమ్	40-00
కీర దోశ	23-00
క్యాబేజీ పువ్వు	20-00
బీన్స్ పిక్కలు	60-00
ఆగాకర	65-00
పందిరి చిక్కుడు	24-00

ఆదుకోండి

కొత్తవలస, జనవరి 4: అన్న, వస్త్రదానం చేసి తమ పిల్లలను ఆదుకోవాలని కొత్తవలసలోని చెవిటి, మూగ, మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకుడు బోజంకి సన్యాసిరావు కోరారు. తమ పాఠశాలలో సుమారు 100 మంది వరకు చెవిటి, మూగ, మానసిక వికలాంగులు ఆశ్రయం పొందుతున్నారన్నారు. వీరిని ఆదుకుని చేయూతనివ్వాలని కోరారు. ఎల్.కోట మండలంలోని మల్లివీడు పశు వైద్యాధికారి సింగంపల్లి సత్యనారాయణ తన కుమారుడు పృథ్వీనాయుడు జన్మదినం సందర్భంగా ఈ పాఠశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకుఅన్నదానం ఆనందం కలిగించిందన్నారు.

తారుప్లాంట్‌తో కాలుష్యం కమ్మేస్తోంది

చుక్కవానిపాలెం, పాతఅలుగుబిల్లి వాసుల ఆందోళన

శృంగవరపుకోట రూరల్, జనవరి 4: తారుప్లాంట్‌తో కాలుష్యం కమ్మేస్తోందని, ఇప్పటికే అనధికారిక క్వారీలు, క్రషర్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చుక్కవానిపాలెం, పాత అలుగుబిల్లి గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా వీటిని నిర్వహించి తమ ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారన్నారు. తారు ప్లాంట్ నుంచి వెలువడుతున్న పొగ, కాలుష్యంతో ఇళ్లలో వృద్ధులు, చిన్నారులు అనేక రోగాలకు గురవుతున్నారన్నారు. వీటిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు కూడా భయపడాల్సిన పరిస్థితులు ఉన్నాయని, తమపై వేధింపులకు దిగుతారన్నారు. తారుప్లాంట్‌కు అనుమతులపై అలుగుబిల్లి పంచాయతీ కార్యదర్శి అప్పారావును వివరణ కోరగా పంచాయతీకి దరఖాస్తు అందిందని, పాలకమండలి ఇంకా ఆమోదించలేదన్నారు.



అలుగుబిల్లి వద్ద అనధికారికంగా నిర్వహిస్తున్న తారుప్లాంట్

సాగునీరందించేందుకు కృషి

ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస రూరల్, జనవరి 4: ఎస్.కోట నియోజకవర్గంలోని పొలాలకు పూర్తిస్థాయిలో సాగు నీటిని అందించేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. చీడివలసలోని రామసాగరం చెరువు పింద్రంగివాగు లో చెక్‌డ్యామ్ నిర్మాణానికి ఎమ్మెల్యే గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడారు. చీడివలసతో పాటు సుమారు 10 గ్రామాల రైతులకు ఈ చెరువుద్వారా సుమారు 300 ఎకరాలకు సాగునీరందుతోందన్నారు. సుమారు 48 ఎకరాల చెరువు గర్భం కలిగిన రామసాగరాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధికి రూ.3 కోట్లను మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రికి నివేదించినట్టు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.రామలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, సీఐ లలిత, ఇరిగేషన్ ఏఈ ఉమాశ్రీ, టీడీపీ నేతలు ఉమేష్, నక్కరాజు చినరాము, పీవీ రత్నాజీ, జీఎస్ నాయుడు, గ్రామ పెద్దలు శంకర్, అప్పలనాయుడు, రైతు లు తదితరులు పాల్గొన్నారు.



చెక్‌డ్యామ్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస	2 కంట్రీస్
శ్రీవెంకటేశ్వర	ఎంసీఏ

కొత్తవలస

శ్రీజయ	ఒక్క క్షణం
శ్రీరాజా	ఎంసీఏ
శ్రీలక్ష్మీనరసింహా	హలో

జామి

లక్ష్మీనరసింహ	జవాన్